మాటల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

20-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 79 పేజీలు : 10+4 వెల : 6.50



'గాలి'కి సుప్రీంలో చుక్కెదురు! 2లో

టాలీవుడ్‌లో ఐటి దాడుల కలకలం 3లో




## చైనాను మించిన భారత్

### ప్రపంచంలోనే అగ్రస్థానం
### భారత్ జనాభా 142.86 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగినదేశంగా ఇన్నాళ్లుగా చైనా కాపాడుకుంటూ వస్తున్న రికార్డు ఇప్పుడు బద్దలైంది. 142.86 కోట్ల జనాభాకు చేరుకున్న భారత్, చైనా రికార్డును బద్దలు కొట్టింది. తద్వారా ఈ భూమి మీద అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఆవిర్భవించింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. దీన్ని భారత్ అధిగ మించినట్లు ఐక్యరాజ్యసమితి అధికారికంగా ≫2



## సంపన్నుల మహానగరం హైదరాబాద్

### ప్రపంచంలో 65వ స్థానం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ఐటి, ఫార్మా, నిర్మాణ రంగంలో దూసుకెళుతున్న హైదరాబాద్ ప్రపంచ నగరంగా మారుతోంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్న నగరాల జాబితాలో తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు చోటు దక్కింది. ఈ జాబితాలో భాగ్యనగరం 65వ స్థానంలో నిలిచింది. ≫2

## చేవెళ్ల సభకు అమిత్‌షా



### 23న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
### మిషన్ భగీరథ పెద్ద స్కాం!
### 25న పాలమూరులో నిరుద్యోగ మార్చ్: సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ గోబెల్స్‌ను మించిన ఘనుడని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. తాగడానికి మంచి నీళ్లు కూడా అందించలేని కెసిఆర్ అభివృద్ధి గురించి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పేరుతో రూ.40వేల కోటన రూపాయలు ఖర్చుచేసిన నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఒక్కో ఇంటికి రూ.16వేలు ఖర్చు చేసినా ఇంటింటికి తాగునీళ్లు అందిస్తుంటే తెలంగాణలో మిషన్ భగీరథ కింద ఒక్కో ఇంటికి రూ.60వేలు ఖర్చు చేసినా నీళ్లు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఈ పరిస్థితి చూస్తుంటే మిషన్ భగీరథ ఎంత పెద్ద స్కామో ఆలోచించాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన బిఆర్‌ఎస్, కాంగ్రెస్, సిపిఎంతో సహా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ వారికి పార్టీ ≫7

## బిఆర్‌ఎస్‌కు షాక్

### భారీ బహిరంగ సభకు మహారాష్ట్ర పోలీసులు 'నో పర్మిషన్'
### జంబిడా మైదానానికి సభాస్థలి మార్పు

2లో

## నిజాలు ఎందుకు దాచారు?

### అవినాష్‌రెడ్డిని గుచ్చిగుచ్చి ప్రశ్నించిన సిబిఐ




సిబిఐ ఆఫీసులోకి వెళ్తున్న అవినాష్‌రెడ్డి



సిబిఐ కార్యాలయం వద్ద భాస్కర్‌రెడ్డి

### సునీల్‌యాదవ్‌కు కోటి రూపాయలు ఎవరిచ్చారు?
### వివేకా హత్యకు రూ. 40 కోట్ల డీల్ నిజమేనా?
### ఐదు గంటల పాటు ప్రశ్నల వర్షం..
### భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిని కూడా ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ మరింత వేగం పుంజుకుంది. సిబిఐ విచారణలో భాగంగా బుధవారం నాడు ఓవైపు కడప ఎంపి అవినా ష్ రెడ్డిని ఐదు గంటల పాటు విచారించిన అధికారులు ఇదే సమయంలో చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సుధీర్ఘంగా ప్రశ్నించారు. మొదట అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వేరు వేరుగా విచారించిన సిబిఐ అధికారులు ఆ త రువాత ముగ్గురిని కలిపి విచారించినట్లు సమాచారం. విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు రాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వైద్య పరీక్షల తరువాత సాయంత్రం ఐదు గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సంచలనం రేపిన వైఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ వేగంగా సాగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ కేంద్రంగా సా గుతున్న ఈ విచారణలో భాగంగా ≫7



## తాజా కేసులు పదివేలు పైనే..

### మరో 27 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశంలో కరోనా కొత్తకేసులు మళ్లీ పదివేలు దాటి నమోదయ్యాయి. గడచిన రెండురోజులుగా పదివేల లోపే నమోదయిన కొత్త కరోనాకేసులు గడచిన 24గంటల్లో చూస్తే పదివేలకుపైబడి నమోదయినట్లు కేంద్రఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది. గత 24గంటల్లో 10,542 కొత్తకేసులునమోదయ్యాయి. అలాగే 27 మంది చనిపోయారు. ముందురోజు 7633 మందికి నిర్ధారణ అయిన కేసులు ఇపుడు క్రమేపీ పెరుగుతున్నాయి. దీనితో క్రియాశీల కేసులు 63,562కి పెరిగాయి. క్రియాశీల కేసులు మొత్తం బాధితుల్లో 0.14 శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.

# నేడు అరుదైన 'హైబ్రిడ్' సూర్యగ్రహణం

## భారత్‌లో కన్పించదని శాస్త్రవేత్తలు వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రపంచంలో ఈఏడాది రెండు సూర్యగ్రహణాలు, రెండు చంద్రగ్రహణాలు ఉన్నాయి. ఏప్రిల్ 20న మొదటి సూర్యగ్రహణం ఏర్పడుతుంటే అక్టోబరు 14న రెండో సూర్యగ్రహణం ఉంది. మే ఐదు ఆరు తేదీలమధ్య మొదటి చంద్రగ్రహణం, అక్టోబరు 28, 29 తేదీలమధ్య రెండో చంద్రగ్రహణం ఉన్నాయి. అయితే మొదటి సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, సౌత్; ఈస్ట్ ఆసియా దేశాల్లో మాత్రమే కనిపిస్తుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. భారత్‌లో ఈగ్రహణం కనిపించదని వెల్లడించారు.
నాసా శాస్త్రవేత్తలు ఈ గ్రహణాన్ని హైబ్రిడ్ సూర్యగ్రహణంగా చెపుతున్నారు. కొన్ని దేశాల్లో మాత్రమే పాక్షికంగా కనిపిస్తుందని, మరికొన్ని దేశాల్లోపూర్తిగా కనిపిస్తుందని అంచనావేసారు. 20వ తేదీ ఆస్ట్రేలియా లోని కొన్ని ప్రాంతాలు, ఆగ్నేయాసియా దేశాల్లో ఈ సూర్యగ్రహనం కనిపిస్తుంది. హిందూ, పసిఫిక్ మహాసముద్రాలమీదుగా వెళుతుందని అంచనా. సూర్యుడు, చంద్రుడు, భూమి పూర్తిగా కానీ, పాక్షికంగాకానీ సమన్వయం చెందుతున్న దశను ఒక క్రీడగా కనిపిస్తుంది. సమీపంలో ఉన్న నక్షత్రం అత్యంత ప్రకాశవంతంగా మారుతుంది. ఈ సూర్యగ్రహణాన్ని నేరుగా చూడటం అంత మంచిదికాదు. ఎలాటి కంటిజాగ్రత్తలు లేకుండా చూడకూడదని నాసా వెల్లడించింది.సంపూర్ణ సూర్యగ్రహనం 20వ తేదీ గురువారం ఏర్పడుతోంది. తొలి సూర్యగ్రహనం గురువారం ఉదయం 7.04 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం 12.29 గంటలవరకూ కొనసాగుతుంది. అయితే ఈగ్రహణం భారత్‌లో కనిపించదనిశాస్త్రవేత్తలు తెలిపారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, పపువాన్యూగునియా వంటి దేశాల్లో మాత్రమే కనిపిస్తుంది. 20వ తేదీ ఏర్పడేది అత్యంత అరుదైన హైబ్రిడ్ సూర్యగ్రహనం. గ్రహణం ఇరుకయిన మార్గాన్ని బట్టి హైబ్రిడ్‌గ్రహణం అని పిలుస్తున్నారు. అందుకే అరుదైన గ్రహణంగా పరిగణిస్తున్నారు. హైబ్రిడ్‌గ్రహణం సమయంలో సూర్యడిని చంద్రుడు అడ్డుకుంటాడు. చంద్రుని నీడ భూమి ఉపరితలంపై కదులుతున్నపుడు ఈరకమైన గ్రహణం సంపూర్ణ సూర్యగ్రహణంనుంచి కంకణాకారంగా మారుతుంది. చివరిసారిగా 2013లో ఈ హైబ్రిడ్‌గ్రహనం సంభవించింది. మళ్లీ ఇటువంటి సూర్యగ్రహణం 140 ఏళ్లతర్వాతే కనువిందుచేస్తుంది. 2164 సంవత్సరం మార్చి 23వ తేదీ మళ్లీ వస్తుంది. సంపూర్ణ గ్రహణం పశ్చిమ ఆసియాలోని నార్త్‌వెస్ట్‌కేప్‌లో దర్శనమిస్తుంది. గ్రహణాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, ఆస్ట్రేలియాలోని గ్రావిటీ డిస్కవరీ సెంటర్ అండ్ అబ్జర్వేటరీలు ప్రత్యక్ష ప్రసారంచేస్తాయి. సూర్యగ్రహణాన్ని నేరుగాచూస్తే అంధత్వానికి సైతం దారితీస్తుంది. గ్రహణంలో భూమికిచేరే కిరణాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయి. ఆసమయంలో చూస్తే కళ్లకు హాని కలుగుతుంది. కాబట్టి బైనాక్యులర్లు లేదా టెలిస్కోప్, పిల్టర్ గ్లాసులు సాయంతో వీక్షించాలి. భూమి సూర్యడికిమధ్య చంద్రుడు వచ్చినపుడు ఆనీడ సూర్యుడిని పూర్తిగా లేదా పాక్షికంగా కప్పేయడం సూర్యగ్రహణం. చంద్రుడు, సూర్యడికి మధ్య భూమి వచ్చినపుడు ఆ నీడ చంద్రుడిపై పడితే చంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఇది అమావాస్య పౌర్ణమి రోజుల్లోనే జరుగుతుంది. అయితేప్రతి అమావాస్య పౌర్ణమికి గ్రహణాలు రావు. కాగా సూర్యగ్రహణం తర్వాత సరిగ్గా 15 రోజులకు అంటే మే ఐదవ తేదీ తొలిచంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఇక రెండో సూర్యగ్రహణం ఈ ఏడాది అక్టోబరు 14వతేదీ ఏర్పడుతుంది. ఈ గ్రహణం కూడా భారత్‌లోకనిపించదు.

# బిఆర్ఎస్‌కు షాక్

## భారీ బహిరంగ సభకు మహారాష్ట్ర పోలీసులు 'నో పర్మిషన్'

### జంబిడా మైదానానికి సభాస్థలి మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్19:** మహారాష్ట్రలోని చత్రపతి శంభాజీ నగర్(ఔరంగాబాద్)లో ఈనెల 24వ తేదీన భారీ బహిరంగ సభను నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఔరంగాబాద్‌లోని అంఖాస్ మైదానంలో బహిరంగ సభ జరపడం వీలు కాదని పోలీసులు స్పష్టం చేశారు. సభకు అనుమతి నిరాకరిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని మిలింద్ కాలేజీకి దగ్గరలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోమని సూచించగా... అందుకు సిఎం కెసిఆర్ నిరాకరించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని బిఆర్ఎస్ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో గులాబీ నేతలు తర్జనభర్జన పడుతున్నారు. మహారాష్ట్రలో తమ పార్టీ బలంగా ఉందని... ఎక్కువ మంది రాజకీయ నేతలు బిఆర్ఎస్‌లో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని సిఎం కెసిఆర్ అన్నారు. తమ ప్రభుత్వ విధివిధనాలు,పథకాలు నచ్చి చాలా మంది పార్టీలోకి రావడానికి ఇష్టపడుతున్నారని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. అంతే కాకుండా నెల రోజుల క్రితమే ఈనెల 18 లేదా 24వ తేదీల్లో అక్కడ బహిరంగ సభ పెట్టడానికి పక్కా ప్రణాళికలు రచించారు.
ఈ నేపథ్యంలోనే ఈనెల 24న ఔరంగాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ సభకు సంబంధించిన పోస్టర్లను కూడా విడుదల చేశారు. అందుకు తగినట్లుగా భారీ జన సమీకరణపై ఫోకస్ చేశారు. ఈ సమావేశంలోనే స్థానిక నాయకుల చేరికలు కూడా జరపాలని అనుకున్నారు. అంతా అనుకున్నట్లే జరుగుతుండగా... ఆకస్మాత్తుగా బుధవారం మహారాష్ట్ర పోలీసులు బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు. సభకు అనుమతి నిరాకరిస్తున్నట్లు చెప్పడంతో బిఆర్ఎస్ శ్రేణులు గందరగోళానికి గురయ్యారు. మరట్వాడా నుంచి వేల మంది కార్మికులు ఈ సమావేశానికి తరలిరానున్న నేపథ్యంలో పోలీసులు అనుమతివ్వకపోయినా సభను అదే రోజు నిర్వహించాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. అందుకోసం వేరే ప్రాంతాన్ని ఎంపిక చేసే పనిలో పడింది. పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు ఈ సభకు తరలిరానున్నందున... ఔరంగాబాద్‌లోనే బిడ్ బైపాస్ రోడ్డు దగ్గరలో ఉన్న జంబిడా మైదానంలో సభను నిర్వహించేందుకు రంగం సిద్దం చేస్తోంది.భారీ సంఖ్యలో ప్రజలు తరలిరాన్నుందున... దానికి అంఖాస్ మైదానం సరిపోదని,పార్కింగ్ స్థలం కూడా తగినంత లేదని అందువల్ల సభా స్థలిని జంబిడా మైదానానికి మార్చినట్లు బిఆర్ఎస్ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. కార్యకర్తలు,కెసిఆర్ అభిమానులు సభకు భారీ సంఖ్యలో ఈ బహిరంగ సభకు తరలి రావాలని కోరాయి.

# అవినాష్ నుంచి నాకు ప్రాణహాని ఉంది

## భద్రత పెంచాలని ఎస్పీని కోరిన అప్రూవర్ దస్తగిరి

**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉండి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి తనకు సీఎం జగన్, ఆయన సోదరుడు ఎంపీ అవినాష్ నుంచి ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి తనకు సెక్యూరిటీ పెంచాలని ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపీ అవినాష్‌రెడ్డి పదే పదే తనను డబ్బులకు అమ్ముడుపోయాడని ఆరోపించడం సరికాదన్నారు. డబ్బు తీసుకున్నట్లు వారు నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని నిరూపించలేని పక్షంలో తన పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్తారా అని ప్రశ్నించారు. వివేకా హత్య అవినాష్‌రెడ్డి డైరెక్షన్‌లో జరిగిందని సూత్ర, పాత్రదారుడు అవినాష్ అని తన వరకు వచ్చే సరికి ఆరోపణలు చేస్తున్నారని విచారణ ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థిఇ ఉందంటున్నారన్నారు. తన ప్రాణానికి ముప్పు వాటిల్లితే సీఎం జగన్, అవినాష్‌రెడ్డి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. తనకు బందోబస్తు పెంచాలని సీబీఐ, కడపఎస్పీ రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రంపంపిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 389895
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
00568 13404 24420 46929 48037
72320 79104 84798 86776 93347
4th Prize Rs.200/-
1120 2860 2986 5134 5281 5543 6056
6741 7320 9860
5th Prize Rs.100/-
1290 3478 5137 5780 5979 8204 8723
8761 9265 9367
6th Prize Rs.50/-
0007 1673 2772 4225 5934 7043 9244
0010 1683 2830 4270 6065 7063 9255
0309 1716 2894 4661 6113 7462 9263
0408 1812 2956 4827 6403 7825 9325
0564 1892 3113 4987 6620 8184 9338
0745 1916 3195 4989 6704 8186 9433
0793 1925 3243 5074 6740 8201 9542
1081 2239 3618 5188 6766 8399 9639
1095 2244 3853 5198 6774 8470 9765
1158 2473 3887 5311 6784 8482 9944
1160 2548 3924 5335 6860 8527
1440 2574 3971 5435 6938 8726
1578 2733 3987 5465 6978 9009
1600 2750 4005 5742 6986 9186
1630 2763 4167 5891 7003 9234

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 154738
2nd Prize Rs.7000/- 15083
3rd Prize Rs.3500/-
08064 17490 32221 55668 55893
74873 86058 88970 89556 97830
4th Prize Rs.200/-
0636 0904 0927 1889 2432 4077 6003
7166 7603 7689
5th Prize Rs.100/-
0563 1360 1402 1730 4383 5421 5936
6532 7205 9243
6th Prize Rs.50/-
0127 1472 2923 5125 6590 7834 8891
0218 1566 2990 5129 6736 7845 8979
0229 1932 3155 5162 6824 8091 9058
0440 2014 3299 5178 6836 8248 9063
0477 2101 3493 5397 7032 8298 9513
0540 2127 3648 5430 7043 8324 9587
0626 2129 3657 5531 7122 8411 9716
0756 2216 3662 5607 7196 8441 9727
0769 2309 4009 5621 7221 8547 9811
0939 2338 4163 5894 7275 8552 9832
1001 2359 4280 6025 7436 8565
1062 2656 4688 6041 7471 8671
1233 2667 4702 6160 7504 8718
1259 2784 4953 6438 7567 8804
1292 2855 4987 6500 7768 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 551356
2nd Prize Rs.7000/- 34024
3rd Prize Rs.3500/-
05077 07913 11787 20568 23578
32966 44599 47278 84620 86254
4th Prize Rs.200/-
0536 0751 1559 2228 2683 3004 4576
7049 8819 9577
5th Prize Rs.100/-
0228 0235 0678 2350 3435 3925 4450
5326 7249 7687
6th Prize Rs.50/-
0289 1846 3151 4980 6598 7905 9196
0379 1864 3442 5039 6723 8060 9406
0382 1869 3532 5190 6818 8124 9460
0399 1906 3736 5219 6854 8235 9478
0458 2263 4096 5323 6868 8365 9542
0651 2302 4277 5334 7156 8497 9724
0982 2547 4389 5467 7218 8606 9799
1205 2727 4458 5621 7349 8608 9807
1329 2793 4459 5778 7532 8637 9854
1365 2848 4532 5833 7605 8670 9970
1421 2895 4698 6035 7644 8804
1564 2961 4891 6448 7723 8852
1668 3046 4893 6483 7757 8960
1727 3122 4898 6527 7861 8992
1845 3128 4950 6559 7867 9030

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 876249
2nd Prize Rs.7000/- 59265
3rd Prize Rs.3500/-
12236 12626 17325 35646 35946
61468 88262 91649 97373 98600
4th Prize Rs.200/-
0881 1655 2012 3419 4111 6157 6729
7738 8544 9273
5th Prize Rs.100/-
0194 1180 2472 2704 3915 4004 5274
5304 7382 8708
6th Prize Rs.50/-
0104 1540 2839 4377 5558 7389 9176
0157 1613 2894 4428 5585 7473 9197
0251 1736 2901 4479 5901 7577 9378
0319 1831 3162 4681 6207 7618 9396
0372 1924 3194 4734 6222 7693 9407
0491 1969 3243 4853 6335 7809 9488
0693 1992 3280 4863 6656 7815 9618
0982 2029 3453 4942 6743 8052 9688
1016 2088 3644 4986 6790 8235 9771
1018 2104 3739 5050 6866 8360 9950
1163 2418 3875 5132 6930 8523
1270 2612 3938 5156 7044 8665
1339 2618 3984 5333 7126 8682
1465 2679 4252 5359 7342 8815
1537 2700 4283 5465 7347 8836

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 484122
2nd Prize Rs.7000/- 55517
3rd Prize Rs.3500/-
01667 02102 16623 40237 42540
47630 52635 55265 63416 98933
4th Prize Rs.200/-
1208 1612 1656 2482 3862 3941 5994
6256 6836 7557
5th Prize Rs.100/-
1790 3079 3359 4524 4856 5752 5990
7523 8013 8568
6th Prize Rs.50/-
0043 1133 3535 4864 7007 7795 8936
0142 1317 3679 4964 7022 8003 8976
0275 1350 3788 5042 7242 8070 9137
0316 1370 3962 5296 7243 8139 9217
0354 1398 3979 5722 7274 8141 9365
0359 1399 4065 5819 7378 8184 9568
0444 2525 4128 5941 7379 8229 9635
0560 2644 4233 6216 7395 8370 9684
0591 3034 4263 6234 7438 8494 9687
0641 3207 4503 6300 7533 8543 9903
0696 3273 4514 6304 7578 8606
0791 3358 4543 6479 7605 8609
0882 3408 4609 6612 7636 8764
0900 3482 4652 6946 7656 8780
0903 3516 4828 6985 7768 8824

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 29924
3rd Prize Rs.3500/-
00593 04287 06846 07747 10336
27567 49534 76853 92381 96762
4th Prize Rs.200/-
0542 1578 2799 3598 4734 5629 7085
7373 8289 9245
5th Prize Rs.100/-
1094 2699 2757 3000 3122 5487 6116
8447 8774 9167
6th Prize Rs.50/-
0026 0965 2228 3303 5413 7080 8492
0028 1039 2357 3425 5641 7084 8620
0081 1099 2580 3501 5724 7327 8657
0142 1297 2584 4018 5772 7351 8671
0342 1316 2644 4041 5869 7360 9081
0441 1342 2715 4213 5901 7393 9112
0522 1383 2741 4263 5976 7468 9370
0658 1417 2774 4342 6186 7607 9653
0694 1427 2856 4344 6272 7641 9886
0719 1704 2859 4425 6320 7703 9899
0725 1720 2888 4543 6627 7898
0728 1901 2912 4591 6694 8011
0785 1925 2950 4770 6755 8167
0855 2047 2994 4829 6911 8179
0916 2088 3295 5145 6930 8341

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 554707
2nd Prize Rs.7000/- 76024
3rd Prize Rs.3500/-
00835 02869 40042 40112 59976
61506 72537 74516 94363 96384
4th Prize Rs.200/-
1657 2462 2969 3757 3986 4386 4506
6026 7228 9137
5th Prize Rs.100/-
0809 1090 1222 1955 3143 3818 5240
5965 6122 9275
6th Prize Rs.50/-
0203 1150 2177 3458 5320 6615 8774
0265 1227 2204 3547 5342 7186 8825
0287 1236 2321 3566 5367 7319 8869
0529 1325 2353 3769 5372 7346 9061
0594 1336 2417 3831 5542 7388 9189
0679 1484 2493 3958 5557 7413 9298
0719 1489 2541 3989 5718 7546 9347
0832 1666 2563 4153 5730 7607 9402
0840 1881 2591 4303 5763 7782 9632
0879 1921 2683 4318 5865 7833 9714
0943 1964 2820 4828 5875 8418
1024 2013 2843 4874 5900 8465
1030 2078 3166 4895 6259 8741
1050 2112 3258 4909 6294 8752
1102 2172 3447 5164 6451 8758

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 791999
2nd Prize Rs.7000/- 74378
3rd Prize Rs.3500/-
34648 37064 41680 43502 43550
53144 54847 61273 73898 88886
4th Prize Rs.200/-
1562 2063 3042 3815 5135 5190 7938
8092 8889 9987
5th Prize Rs.100/-
1773 2058 4243 4289 4986 5388 6991
7728 7800 8638
6th Prize Rs.50/-
0047 1502 2970 4347 6613 7953 9358
0119 1524 3049 4354 6687 8241 9377
0139 1557 3065 4406 6688 8246 9580
0186 1612 3157 4462 6940 8342 9609
0187 1664 3365 4549 7206 8450 9619
0412 1703 3376 4657 7268 8480 9742
0446 1836 3395 4799 7342 8594 9758
0497 2068 3719 4881 7384 8864 9864
0588 2108 3721 4982 7419 8887 9877
0592 2126 3730 5154 7590 9005 9941
0772 2351 3927 5907 7713 9102
0818 2590 4095 6040 7876 9109
0954 2596 4101 6064 7888 9233
1171 2656 4177 6257 7898 9235
1253 2751 4329 6425 7940 9266

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 332707
2nd Prize Rs.7000/- 57104
3rd Prize Rs.3500/-
01824 03340 17696 23365 24170
26891 36209 54400 57352 82880
4th Prize Rs.200/-
0733 1697 2661 4036 5426 6919 7554
7597 7970 8535
5th Prize Rs.100/-
0390 1890 3143 3762 4409 5724 5833
7188 7899 9935
6th Prize Rs.50/-
0052 1731 2795 4480 6153 7225 9149
0073 1776 3049 4610 6194 7523 9150
0275 1779 3119 4966 6236 7529 9203
0315 1820 3146 5223 6251 7543 9241
0418 1969 3163 5318 6302 7611 9300
0585 2010 3220 5328 6305 7655 9461
0658 2034 3238 5373 6513 7807 9701
0743 2238 3500 5433 6579 8115 9760
0767 2259 3761 5540 6707 8303 9864
0804 2312 3913 5698 6789 8449 9994
1120 2427 4126 5799 6807 8457
1122 2468 4168 5992 7022 8678
1220 2472 4365 5998 7024 8917
1265 2616 4391 6007 7086 9094
1565 2751 4441 6138 7146 9125

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 736205
2nd Prize Rs.7000/- 46343
3rd Prize Rs.3500/-
19155 28120 32163 52709 55227
61947 71273 71863 87211 95657
4th Prize Rs.200/-
1392 4043 4702 4866 5120 5918 6761
8606 8659 9562
5th Prize Rs.100/-
2045 4738 5467 5544 5586 5827 6080
6320 7912 8836
6th Prize Rs.50/-
0155 1311 3263 4472 5727 6905 8759
0401 1321 3282 4489 5955 6909 8764
0406 1679 3300 4589 5978 7274 8771
0503 1728 3326 4745 5995 7297 8862
0556 1946 3583 4880 6062 7310 9025
0566 2009 3673 5028 6209 7479 9135
0802 2527 3795 5075 6262 7530 9223
0827 2541 3818 5241 6282 7779 9563
0941 2721 3892 5378 6296 7870 9685
0945 2798 4056 5441 6415 7911 9804
0989 2933 4180 5459 6440 8232
1010 2982 4223 5557 6539 8262
1049 3106 4307 5570 6696 8331
1147 3132 4403 5695 6699 8621
1257 3232 4430 5726 6715 8653

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 843631
2nd Prize Rs.7000/- 65964
3rd Prize Rs.3500/-
19917 21785 32519 43101 43867
54601 65333 76743 87218 98378
4th Prize Rs.200/-
1633 3926 4109 4185 4366 6647 7140
8248 8418 9332
5th Prize Rs.100/-
2059 3302 4172 4399 5117 5850 6007
7739 8461 9235
6th Prize Rs.50/-
0180 1773 3256 5656 6592 7686 8982
0396 1954 3516 5679 6690 7724 9111
0551 2152 3647 5740 6779 7862 9311
0584 2217 3666 5745 6844 7890 9490
0640 2429 3673 5779 6876 7895 9504
0757 2482 3925 5810 6887 7971 9614
0853 2526 4144 5921 6923 7980 9638
0948 2640 4150 6092 6933 8068 9676
0995 2732 4198 6141 7102 8289 9785
1048 2758 4625 6213 7120 8442 9875
1257 2771 4906 6223 7241 8517
1367 2782 5291 6247 7266 8776
1500 2823 5355 6442 7339 8824
1654 3122 5523 6516 7402 8867
1684 3244 5654 6540 7588 8890

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 29430
3rd Prize Rs.3500/-
18345 29202 31452 31771 42312
53921 64217 75412 86515 97270
4th Prize Rs.200/-
0514 0959 1153 1836 3186 3280 7111
7804 8303 9465
5th Prize Rs.100/-
3253 3377 4423 5030 5108 6240 7893
7937 8926 9320
6th Prize Rs.50/-
0026 1256 2605 4265 5544 6882 9173
0084 1329 2637 4281 5589 6946 9176
0132 1542 2898 4291 5798 7216 9197
0247 1597 2913 4456 5835 7328 9259
0258 1934 3101 4672 5857 7616 9274
0306 2018 3115 4708 5917 7628 9593
0324 2029 3151 5038 5950 8075 9614
0369 2031 3196 5070 5984 8086 9839
0650 2060 3222 5127 6094 8088 9864
0696 2090 3226 5189 6097 8210 9996
0722 2244 3265 5210 6130 8369
0733 2262 3681 5434 6227 8563
0874 2409 3726 5490 6284 8650
0888 2481 4159 5495 6558 9045
0910 2510 4177 5535 6602 9110

# చైనాను మించిన భారత్

>> కీలక ప్రకటన చేసింది. 1950 ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభాను గణించడం మొదలుపెట్టింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ భారత్ అగ్రస్థానంలో నిలవలేదు. కానీ తాజాగా 142.86 కోట్ల జనాభాను చేరుకోవడం ద్వారా భారత్ ఈ లిస్టులో అగ్రస్థానం సాధించింది. అదే సమయంలో 1960 తర్వాత చైనా జనాభాలో భారీగా పతనం చోటు చేసుకోవడం కూడా భారత్‌కు కలిసి వచ్చింది. చైనా మాజీ అధినేత మావో జెడాంగ్ వినాశకర వ్యవసాయ విధానాల కారణంగా ఆ దేశ జనాభాలో తొలిసారిగా భారీగా తగ్గుదల నమోదైంది. మరోవైపు చైనాలో జననాల రేటు పడిపోవడం, దాని శ్రామిక శక్తి వయస్సు తగ్గిపోవడం కూడా జనాభా క్షీణతకు కారణమైందని చెబుతున్నారు. దీంతో చైనాలో అనేక ప్రాంతాలు జననాల రేటును పెంచే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. కానీ ఈ ప్రయత్నాలతో జనాభా పెరుగుదల మాత్రం చేయలేకపోయారు. మరోవైపు భారత్‌లో 2011 నుంచి జనాభా లెక్కలు గణించకపోవడంతో మన జనాభా ఎంత అనేది అధికారికంగా లెక్కించలేదు. వాస్తవానికి పదేళ్ల కోసారి చేసే జనగణనకు ఈసారి కరోనా కారణంగా అవాంతరాలు ఎదురయ్యాయి. కరోనా తగ్గినా ఇంకా జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ యేడాది మధ్యలో దాదాపు 3 మిలియన్ల మందితో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన డేటా వెల్లడించింది. దీంతో భారత్ ఇకపై ప్రపంచంలో బలమైన శక్తితో పాటు జనాభాలోనూ టాప్‌లో నిలిచినట్లయింది. ఈ ఏడాదిమధ్యలోనే చైనాకంటే భారత్‌లో 2.9 మిలియన్ల జనాభా పెరుగుతారని అంచనావేసింది. చైనాలో ప్రస్తుతం 1.4257 బిలియన్ల జనాభా ఉంది. అదేసమయంలో భారత్ 1.4286 బిలియన్లకు ఈ ఏడాదిమధ్యస్తంలో చేరడంతద్వారా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా మారుతుందని ఐక్యరాజ్యసమితి క్రటించింది. ఆసియా దేశాలు ప్రపంచ జనాభాలో మూడోవంతు జనాభాతో ఉన్నాయి. గడచిన 70 ఏళ్లుగా ఇదే స్థాయి కొనసాగుతోంది. చైనా జననాల రేటు ఇటీవలికాలంలో భారీగా తగ్గింది. గత1961తర్వాత మొట్టమొదటిసారి గత ఏడాది భారీగా తగ్గినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. భారత్‌లో పదేళ్లకోసారి నిర్వహించాల్సిన జనాభా సర్వే కొవిడ్ కారణంగా రద్దుచేసారు. ఆ తర్వాత 2022కి వాయిదాపడింది. ఇపుడు 2024లో జనాభా గణన నిర్వహించాలనినిర్ణయించారు. సమితి జనాభా అంచనాలవిభాగం చీఫ్ పాట్రిక్ గెర్లాడ్ మాట్లాడుతూ భారత్ ఈమధ్యస్తంలోనేచైనాను అధిగమిస్తుందని చెప్పారు. ఈ ఏడాది నవంబరునాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకెఉ దాటుతుంది. అయితే ఈ వృద్ధి శరవేగంగా మాత్రం లేదని నిపుణులు అంచనావేస్తున్నారు. 1950నుంచి మందగమనంతోనే జనాభా వృద్ధి ఉందని వెల్లడి అయింది. భారత్, చైనాలు రెండూ కూడా వాటి జననాల రేటు పరంగా ఎంతో తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదికూడా జననాల రేటు క్షీణత వల్ల జనాభాపరంగా తక్కువ ఉంటుందని అంచనా. 2016లో అమలుచేసిన ఒకే కుటుంబం ఒకే సంతానం అన్న విధానానిన రద్దుచేసి ఇపుడు ఇద్దరుముగ్గురు పిల్లలున్నవారికి ప్రోత్సాహకాలు కూడాప్రకటిస్తోంది. జీవన వ్యయాలు పెరుగుతుండటంతో ఉద్యోగాల్లో మహిళలు అత్యధికశాతం పాల్గొంటున్నందున వారు పిన్నవయసులోనే సంతానానికి విముఖత చూపిస్తున్నారు. భారత్‌లోకూడా ఇటీవలి దశాబ్దాల్లో జననాలు క్షీణించాయి. ప్రతి మహిళకు 5.7 జననాలున్న రేటు ఇపుడు 2.2జననాలకు క్షీణించింది. జనాభా పెరుగుదలకు, గర్భందాల్చేందుకు, సంతానోత్పత్తిని పెంచుకునేందుకు విముఖత చూపించడానికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. జనాభాలో చైనాను అధిగమించడం పెద్ద ఆందోళన చెందాల్సిన అంశంఏమీ కాదని సమితి ప్రతినిధులే చెపుతున్నారు. ఇదొక ప్రగతికి నిదర్శనమని, అభివృద్ధి,ప్రజల వ్యక్తిగత ఆకాంక్షలు, హక్కులు, వంటివాటికి నిదర్శనమని సమితి నివేదిక స్పష్టంచేస్తోంది.

# సంపన్నుల మహానగరం హైదరాబాద్

>> హైదరాబాద్‌లో 11,100 మంది మిలియనీర్లు ఉన్నట్లు హెన్లీ అండ్ పార్ట్నర్స్ అనే సంస్థ తన నివేదికలో పేర్కొంది. అంతేకాదు 2012 నుంచి 2022 మధ్య పదేళ్లకాలంలో అత్యధిక నిరక సంపదగల వ్యక్తుల సంఖ్య 78 శాతం పెరిగినట్లు తెలిపింది. హెన్లీ అండ్ పార్ట్నర్స్ రూపొందించిన ప్రపంచంలోనే అత్యంత సంపన్న నగరాల నివేదిక 2023లో మొత్తం 97పట్టణాలు చోటుదక్కించుకున్నాయి. భారత్ నుంచి హైదరాబాద్ సహా అయిదు నగరాలు ఇందులో ఉన్నాయి. దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబై 21వ స్థానం దక్కించుకుంది. 59,400 మంది మిలియనీర్లతో ముంబయి భారత్ నుంచి అగ్రస్థానంలో నిలిచింది. ఢిల్లీ30,200మిలియనీర్లతో మొత్తంగా 36వస్థానంలో ఉండగా బెంగళూరు 12,600 మంది మిలియనీర్లతో 60వ స్థానంలో నిలిచింది. కోల్‌కతా 12,100 మందితో 63వ స్థానంలో, హైదరాబాద్ 11,100 మందితో 65వ స్థానంలో ఉన్నాయి. ప్రపంచ నగరాల జాబితాలోఅమెరికాలోని న్యూయార్క్ సిటీ అగ్రస్థానంలో నిలిచింది. న్యూయార్క్‌లో 3,40,000 మంది మిలియనీర్లు ఉన్నట్లు హెన్లీ అండ్ పార్ట్నర్స్‌వెల్లడించింది.




బుధవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్

# ఎపి సిఎం జగన్ యూరప్ పర్యటనకు సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి జగన్ యూరప్ వెళ్ళేందుకు హైదారాబాద్ సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.కుటుంబసభ్యులతో కలిసి యూరప్ పర్యటనకు వెళ్ళేందుకు అనుమతినివ్వాలని కోరుతూ ఈ నెల 10న జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ళరాదన్న బెయిల్ షరతులు సడలించి అనుమతించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ పిటిషన్‌పై ఈ నెల 17న సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది.దీనిపై మంగళవారం వాదనలు ముగిసాయి. దీంతో ఈ నెల 21 నుంచి 29 వరకు యూరప్ పర్యటనకు వెళ్ళేందుకు సీఎం జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.వెళ్ళే ముందు మెబైల్ ఫోన్,ఈ మెయిల్ టీ,పర్యటన వివరాలు కోర్టుకు,సీబీఐకి ఇవ్వాలని జగన్‌ను ఆదేశించింది.

# సెప్టెంబర్ నుంచి విశాఖలోనే జగన్ మకాం

**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అభివృద్ధికి మూలస్తంభంగా మూలపేట నిలుస్తుందని ఏపీ సీఎం జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద గ్రీన్‌పీల్డ్ పోర్టు నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం నౌపడలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ నుంచి విశాఖలోనే ఉంటానని, అక్కడే కాపురం పెట్టబోతున్నానని వ్యాఖ్యనించారు. పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగానే అక్కడికి వస్తున్నట్టు జగన్ చెప్పారు. 24 నెలల్లో మూలపేట పోర్టు నిర్మాణం పూర్తయితే 35 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పోర్టు సామర్థ్యం వంద మిలియన్ టన్నులకు చేరే అవకాశం ఉంది. పోర్టు అధారిత, అనుబంధ పరిశ్రమల వల్ల మరిన్ని ఉద్యోగాలు వస్తాయి. మూలపేట పోర్టుతో పాటు జిల్లాకు మరో రెండు ఫిషింగ్ హార్బర్లు వస్తాయి. ఈ నాలుగేళ్ల కాలంలో 10 ఫిషింగ్ హార్బర్లకు శ్రీకారం చుట్టాం. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. ఆగస్టులో వంశధార, నాగావళి నదుల అనుసంధానం పూర్తి చేస్తాం. ఉద్దానం కిడ్నీ రోగులకు సేవలందించేందుకు పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ పనులు కూడా దాదాపు పూర్తయ్యాయి రూ.700 కోట్లతో ఇచ్ఛాపురం, పలాస నియోజక వర్గాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నాం. మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రమానికి శంకుస్థాపన చేస్తున్నాం. విమానాశ్రయానికి వెళ్లేందుకు ఆరు లైన్ల రోడ్లును నిర్మించబోతున్నాం అని జగన్ చెప్పారు.



# 'గాలి'కి సుప్రీంలో చుక్కెదురు!

**బెంగళూరు, ఏప్రిల్ 19:** కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి సొంతంగా కల్యాణ రాజ్యప్రగతిపక్ష పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆయన పార్టీ పోటీచేస్తోంది. రోవైపు అక్రమ మైనింగ్‌కేసులో నిందితుడిగా ఉన్న ఆయన బెయిల్‌పై ఇపుడు బయటకు వచ్చారు. అయితే బళ్లారికి వెళ్లకూడదనే బెయిల్‌షరతు ఆయనకు ఉంది. ఈనేపథ్యంలో బెయిల్ షరతులను సడలించాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను బళ్లారికి వెళ్లేందుకు అనుమతించాలని సుప్రీంను ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెయిల్ నిబంధనలను సడలించడం కుదరదని స్పష్టంచేసింది. అక్రమ మైనింగ్‌కేసులో జనార్ధన్‌రెడ్డితోపాటు మరో తొమ్మిదిమందిపై సిబిఐ కేసులు నమోదు చేసింది. 2011 సెప్టెంబరులో ఆయన్ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత జైలుజీవితం గడిపిని జనార్ధన్‌రెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు.

# పదివేలు పైనే..

>> వెల్లడించింది. ఇక 27 కొత్తమరణాలతో భారత్‌లో కరోనా మృతులు 5,31,190కి పెరిగాయి. ఇక జాతీయ స్థాయిలో మొత్తం 4.42,50,649 మంది కోలుకున్నట్లు తేలింది. కరోనా రికవరీ రేటు 98.67శాతం ఉంటే మరణాలుకూడా 1.18శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 4.39శాతంగా ఉంది.వారంప్రాతిపదికన చూస్తే 5.14 శాతం గానిలిచింది. ఇప్పటివరకూ 220.66 కోట్ల డోసుల కరోనాటీకాలు వేసామని కేంద్రంప్రకటించింది. అలాగే 92.46 కోట్లమందికి పరీక్షలునిర్వహించామని, గత 24గంటల్లోనే 2,40,014 మందికి పరీక్షలునిర్వహిస్తే 10,542 మందికి వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని వెల్లడించింది. కాగా కరోనా దేశంలోని పది రాష్ట్రాల్లోనే ఎక్కువగా సోకుతున్నది. మహారాష్ట్ర, ఢిల్లీ, కేరళ, హార్యానా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కొత్తకేసులు కొంత ఎక్కువగా ఉన్నట్లు తేలింది. కరోనా ఘంటికలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలను అప్రమత్తం చేస్తూ కేంద్రం మార్గదర్శకాలుజారీచేసింది.ఇప్పటికేఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మాస్కులను తప్పనిసరిచేసారు. అదేవిధంగా జనసమూహాల్లో ఎక్కువ మంది తిరగవద్దంటూ కేంద్ర మార్గదర్శకాలు జారీచేసింది.

## వారం - వర్జ్యం

20-4-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
అమావాస్య ఉ.09-37; అశ్వని రా.11-21
వర్జ్యం రా.07-25 ల 08-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి వుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీర్చి మానసిక ప్రశాంతత పొందుతారు. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తెలంగాణలో పెద్ద ఎత్తున బదలీ అయిన జిల్లా జడ్జీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** పెద్ద ఎత్తున జిల్లా జడ్జీలను తెలంగాణ హైకోర్టు బదిలీ చేసింది. వార్షిక బదిలీల్లో భాగంగా పెద్ద సంఖ్యలో జిల్లా సెషన్స్ జడ్జీలను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 41 మంది డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీలను బదిలీ చేసింది. వీరంతా ఈనెల 26న బదిలీ స్థానాల్లో బాధ్యతలను స్వీకరించాలని సూచించింది. ఈలోగా విచారణ పూర్తి చేసి తీర్పులను రిజర్వు చేసిన కేసుల్లో తీర్పులు వెలువరించాలని ఆదేశించింది. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. బిదిలీ అయిన వారిలో జిల్లా సెషన్ జడ్జీలు ఎంవి రమేశ్, డి.రవీంద్ర శర్మ, సాయి రమాదేవి, బిఆర్ మురళీధర్ రావు, బి.సురేశ్, డి.హేమంత్‌కుమార్, ఎం.నాగరాజు, బిఎస్ జగజ్జీవన్‌కుమార్, డాక్టర్ టి.శ్రీనివాస్‌రావు, జి.రాజగోపాల్, ఆర్.తిరుపతి, డాక్టర్ కె.పట్టాభిరామ రావు, ఎస్.శివకుమార్, జె.మైత్రేయి, సిహెచ్.వి. ఆర్.ఆర్. వరప్రసాద్, ఎం.ఆర్. సునిత, హుజైబ్ అహ్మద్ ఖాన్, కె.కుషా, జి.ప్రేమలత, సి.పావని, ఎం.కనకత దుర్గా, బాకరాజు శ్రీనివాస్‌రావు, జి.సునీత రవీంద్రారెడ్డి, పి.శివరామ్ ప్రసాద్, ఎం. సతీశ్‌కుమార్, సుగాలి నారాయణ, ఎ.వీరయ్య, బి.పాపిరెడ్డి, ఎస్.ప్రేమావతి, ఆర్.డెయినే రూత్, కె.ఉమాదేవీ, బి.అపర్ణాదేవి, ఎం.పద్మజ, ఎస్‌విపి చంద్రకల, పి.నీరజ, పి.వసంత్, పి.చంద్రశేఖర ప్రసాద్, డి.రామ కాంత్, డి.మాధవి కృష్ణ, కుమార్ వివేక్, పి.లక్ష్మికుమారి ఉన్నారు.

## టాలీవుడ్‌లో ఐటి దాడుల కలకలం

హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: తెలుగు సినీ పరిశ్రమలో మరోసారి ఐటి దాడుల కలకలం రేగింది. తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర దర్శకుడు సుకుమార కార్యాలయం, ఇంటితో పాటు ఆయన సినిమాలకు నిర్మాతలుగాద వున్న ఓ బడా సంస్థ కార్యాలయంపై ఢిల్లీ నుంచి వచ్చిన ఐటి అధికారుల బృందం బుధవారం హైదరాబాద్‌లో ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసింది.ఈ సందర్భంగా కీలక పత్రాలను జప్తు చేసినట్లు తెలిసింది. ఇటీవల సుకుమార దర్శకత్వం వహించిన పలు చిత్రాలు విజయవంతం అవడం తెలిసిందే. అయితే వీటికి సంబంధించి 500 కోట్ల రూపాయల ఆదాయపు పన్నును నిర్మాతలు ఎగ్గొట్టారని అభియోగాలు రావడంతో ఐటి అధికారులు పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిసింది. కాగా ఈ దాడులు టాలీవుడ్‌లో కలకలం రేపాయి. పలుచోట్ల షూటింగ్‌లు నిలిచిపోయినట్లు సమాచారం.

## ఉష్ణోగ్రతల నేపధ్యంలో భారీగా పెరిగిన బీర్ల వినియోగం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు పెరిగి, మంట పెడుతుండటంతో తెలంగాణలో బీర్లు వినియోగం భారీగా పెరిగింది. భానుడి భగభగలకు రాష్ట్రంలో బీర్లు అమ్మకాలు రోజు రోజు కూ పెరుగుతున్నాయి. ఈ నెలలో ఇప్పటి వరకూ ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 1.01 కోట్ల బీరు విక్రయాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖ వివరాల ప్రకా రం ఒక్కో కేసుకు 12 బీర్లు ఉండగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల్లో కలిపి మొత్తం 8,46,175 కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. ఈ ఏడాది జనవరి నెల నుండి హైద రాబాద్, మేడ్చల్ జిల్లాల్లో సగటున 10శాతం చొప్పున విక్రయాల్లో పెరుగుదల చోటుచేసుకుంది.అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో నెలకు సగటున లక్ష కేసుల చొప్పున రికార్డు స్థాయిలో విక్రయాలు నమోదవుతున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

**ప్రాథమిక ప్రకటన**

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) గద్వాల
భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము.

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.జి/271/2023 తేది: 12.04.2023.
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి.లేఖ నెం. ఎ2/06/2015 తేది: . 04.2023.
జిల్లా రాజ పత్రం నెం. 49/2023 తేది: 12.04.2023

జోగులాంబ గద్వాల జిల్లా కె.టి.దొడ్డి మండలము ఇర్కిచేడు గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.65 సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా Package No.104 Minor 2R on D13 Canal నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ జోగులాంబగద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. తెలంగాణ భూసేకరణ సవరణ చట్టము 2016 (యాక్ట్ నెం. 21/2017) సెక్షన్ 10ఎ క్రింద మినహాయింపు ఇచ్చియున్నారు. కావున నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావము అధ్యయన వేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

**షెడ్యూలు**

గ్రామము : ఇర్కిచేడు మండలము : కె.టి.దొడ్డి జిల్లా: జోగులాంబ గద్వాల

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అచ్చకట్టు /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 256 | పట్టా | మెట్ట | 0.31 | 1) సునీతమ్మ భర్త:వెంకటరెడ్డి<br>2) తిమ్మారెడ్డి తండ్రి:లక్ష్మారెడ్డి<br>3)బి.రాజశేఖర్‌రెడ్డి తండ్రి:గోవిందరెడ్డి<br>4) రవిప్రకాష్‌రెడ్డి తండ్రి:వెంకటరెడ్డి<br>5) నరసింహరెడ్డి తండ్రి:నర్సరెడ్డి<br>6) గోవిందరెడ్డి తండ్రి:నర్సరెడ్డి<br>7) విశ్వనాథ్‌రెడ్డి తండ్రి:నర్సరెడ్డి<br>అనుభవదారులు :-<br>1) రంగారెడ్డి తండ్రి: బసిరెడ్డి<br>2.వెంకటరెడ్డి తండ్రి:తిమ్మారెడ్డి | - | - | - | - | - | - | - | - |
| 2 | 257 | పట్టా | మెట్ట | 1.34 | 1) క్రిష్ణయ్య తండ్రి:భీమయ్య<br>2) అనంతమ్మ భర్త:పెద్దహన్మయ్య<br>3)జంగిలమ్మ భర్త:పెద్దఆంజనేయులు<br>4) కృష్ణ తండ్రి: ఆంజనేయులు<br>5.లక్ష్మి భర్త: గోపాల్<br>6.సంతోష్ తండ్రి: భీమయ్య<br>7.పెద్దఆంజనేయులు తండ్రి:భీమయ్య<br>8.భగవంతు తండ్రి: భీమయ్య<br>9.కావలి రామాంజనేయులు తండ్రి:ఆంజనేయులు<br>10.కావలి సీతకంం తండ్రి: కావలి ఆంజనేయులు<br>11.కె.జగదీష్ తండ్రి: కావలి ఆంజనేయులు<br>అనుభవదారులు :-<br>1) కావలి ఆంజనేయులు తండ్రి: హనుమయ్య<br>2) కావలి హనుమయ్య తండ్రి: హనుమయ్య<br>3) చిన్న హనుమయ్య తండ్రి : బుడ్డహనుమయ్య<br>4) గోపాలు తండ్రి:భీమయ్య<br>5) సర్వంపు భగవంతు తండ్రి: భీమయ్య<br>6) సంతోష్ తండ్రి: భీమయ్య<br>7) ఆంజనేయులు తండ్రి:భీమయ్య<br>8) క్రిష్ణయ్య తండ్రి: భీమయ్య | - | - | - | - | - | - | - | - |
| మొత్తం విస్తీర్ణము | | | | 1.65 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11 (1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టరు, జోగులాంబ గద్వాల జిల్లా గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల — సం/- అదనపు కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా — సం/-కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

DIPR.NO: 74/LA/PP/Advt/Pub/2023-24


## ఢిల్లీ మద్యం కుంభకోణం...వ్యాపారవేత్త అమన్‌దీప్ దల్ అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో అరెస్టు జరిగింది. ఢిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపారి అమన్‌దీప్ దల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికామరులు బుధవారం నాడు అరెస్టు చేశారు. ఆప్ నేతలతో దల్‌కు సంబం ధాలున్నాయనే ఆరోపణలతో ఈ అరెస్టు జరిగిందని తెలిసింది. కాగా దల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన ఈడీ అధికారులు అనంతరం మూడు రోజుల కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది.

# ఇక కొండపై రాగి, స్టీల్ మంచినీళ్ల సీసాలు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను పూర్తిగా మూడేళ్లుగా నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పుడు వాటిస్థానంలో రాగి,స్టీల్ మంచి నీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సుల భంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనల మేరకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో లోతుగా సమీక్షించి తిరుమలకు చేరుకున్న వారికి తాగునీటికి ఇబ్బంది లేకుండా సౌలభ్యంగా నీటిసీసాలను విక్రయిస్తే,పలుచోట్ల ఉన్న శుద్దిచేయబడిన స్వచ్ఛమైన జలప్రసాదిని నీటిని భక్తులు పట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది. ప్లాస్టిక్‌నీటి సీసాలను పూర్తిగా నిషేధించిన టిటిడి వాటి స్థానంలో భక్తులకు గాజుసీసా నీటిని అందుబాటు లోకి తీసుకువచ్చారు. ఈ నీటిసీసాల ధర అమాంతంగా 60రూపాయల వరకు విక్రయిస్తుం డటం, నీటిని సేవించిన తరువాత ఖాళీబాటిల్‌ను ఏ దుకాణంలో అయినా వెనక్కు ఇస్తే 30 రూపా యలు తిరిగి భక్తులకు ఇస్తున్నారు. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తులచేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే.

ఇన్ని సమస్యలతో కొండకు చేరుకున్న పెద్ద సంఖ్యలో సామాన్యభక్తులు గాజుసీసా నీటిని కొనుగోలుచేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకా ణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీదుకా ణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. లక్షవరకు మం చినీటి గాజుసీసాలు తిరుమలకు సరఫరా అవుతోంది. అయితే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో భోజనం చేయడానికి వస్తున్న భక్తులు,యాత్రికులు మాత్రమే గాజునీటి సీసాలపై ఆధారపడుతున్నారు. మిగిలిన సామాన్యభక్తులు తమ వెంట తెచ్చుకుంటున్న స్టీల్, ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాల్లో జలప్రసాదిని నీటిని పట్టుకుని సేవిస్తున్నారు. ఈ నేపధ్యంలో భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు టిటిడినే విక్రయించేందుకు ముందుకు వచ్చింది. వీటి ధరలు కూడా సామాన్యులకు అందుబాటు లోనే ఉన్నాయి. రాగినీటిసీసాలు ధర 450 రూపా యలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. తొలిదశలో తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ సీసాలు అందుబాటులో ఉన్నాయి. భక్తుల నుంచి వచ్చే స్పందనబట్టి మిగిలిన అన్ని గదుల విచారణ కార్యా లయాలు, విశ్రాంతి గృహాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆలోచన. ఈ నేపధ్యంలో తిరుమలలో భక్తులకు సౌకర్యంగా స్వచ్ఛమైన పరిశుభ్ర తాగునీటిని జలప్రసాదిని పై అధికశాతం భక్తులు ఆధారపడుతున్న వారి సంఖ్య పెరిగిందని టిటిడి వర్గాల సమాచారం.

# శ్రీవారి దర్శనం, సేవా టిక్కెట్ల క్యాలెండర్ విడుదల

**తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆపదమొక్కులవాడు... అనాధ రక్షకుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్ర దక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఈసారి అందుకు భిన్నంగా టిటిడి విడు దల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు తేదీలు భక్త లకు అర్ధమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి రానున్న జులైనెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగు తుంది అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు లక్కీ డిప్‌లో టిక్కెట్లు విడుదలవుతాయి. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారుచేసు కోవాలి. అలాగే రోజువారీగా జులైనెలకు సంబం ధించి కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మో త్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. **శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:** శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి జులైనెల కోటాను 20వతేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. **21న అంగప్రదక్షణ టోకెన్లు:** ఏడుకొండల వెంకన్నను భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా వేకువజామున 2.30గంటలకు తడిబట్టలతో పవి త్రంగా భక్తితో అంగప్రదక్షణ చేస్తారు. జులైనెలకు సంబంధించి ఈ ఉచిత టోకెన్లను ఏప్రిల్ 21న శుక్రవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్ లైన్‌లో విడుదల చేయనుంది. **వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా:** ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని దర్శనాల క్యూలైన్లను ఆపివేసి ప్రత్యేకంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా టిటిడి అమలుచేస్తున్న ప్రత్యేక దర్శనాల కోటాలో వృద్ధులు, దివ్యాంగుల దర్శన టోకెన్లను మేనెలకు సంబంధించి 21న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. **24న వర్చువల్ సేవా టిక్కెట్లు:** వర్చువల్ సేవలు, వాటి దర్శనస్లాట్లకు సంబం ధించి మేనెల కోటాను ఈనెల 24వతేదీ ఉదయం 10గంటలకు, జూన్‌నెల కోటాను 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. **25న రూ.300 ఎస్ఇడి టిక్కెట్లు:** దేశంలోని అనేక ప్రాంతాలనుంచి అధికశాతంమంది భక్తులు బుక్‌చేసుకునే ప్రత్యేక ప్రవేశ దర్శనాలు (ఎస్ఇడి)కోటాను 25వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఈ కోటాను వేసవిసెలవుల దృష్ట్యా టిక్కెట్లు కుదించే అవకాశం ఉంది. ప్రస్తుతం రోజుకు 25వేల వరకు టిక్కెట్లు జారీచేస్తారు. **గదులకోసం 26,27న బుకింగ్:** తిరుమలకు వచ్చేభక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. మే నెలకు సంబంధించి తిరుమలలో గదుల కోటాను 26వతేదీ బుధవారం ఉదయం 10గంట లకు, తిరుపతిలో గదుల కోటకు 27వతేదీ గురు వారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోవిడుదల చేస్తారు. గోవిందుని భక్తులు ఈ సమాచారం తెలుసుకుని తమ దర్శనాలు, వసతి సౌకర్యం ముందుగానే బుక్‌చేసుకుని రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# బిజెపి 3 అసెంబ్లీ స్థానాలపై బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

## కైవసం కోసం పాచికలు మారుస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బిజెపిపై గట్టి చక్రాన్ని విసిరే పనిలో పడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవడమే లక్ష్యంగా పెట్టుకుని ఎన్నికల వ్యూహం సిద్దం చేయాలని కెసిఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు తెలంగాణలో హ్యాట్రిక్ సాధించేందుకు సిద్ధమవుతున్నారు. బిజెపి చేతిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను బిజెపి నుంచి కైవసం చేసుకునేందుకు పథకాలు రచిస్తున్నారు. పాచికలు మారుస్తున్నారు.బిజెపి నుంచి జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని,తెలంగాణ అసెంబ్లీలో బిజెపికి ఉన్న మూడు సీట్లను కైవసం చేసుకునేందుకు కెసిఆర్ ప్రణాళికలు ప్రారంభించారు. తద్వారా రాష్ట్రం బిజెపి ప్రభావం నుంచి విముక్తి పొందుతుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా రాజాసింగ్,ఈటల రాజేందర్, రఘునందన్‌రావులు ప్రాతినిధ్యం వహిస్తున్న గోషామహల్,హుజూరాబాద్,దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గాలపై కెసిఆర్ దృష్టి సారించినట్లు సమాచారం. ఉప ఎన్నికల్లో దుబ్బాక,హుజురాబాద్ స్థానాలను బిఆర్ఎస్ నుంచి బిజెపి కైవసం చేసుకోగా, సాధారణ ఎన్నికలలో గోషామహల్ రాజాసింగ్ విజయం సాధించారు. ఎలాగైనా మూడు అసెంబ్లీ సెగ్మెంట్లపై గులాబీ జెండా ఎగురవేయాలని కెసిఆర్ భావిస్తున్నారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీకి బిజెపికి ప్రాతినిధ్యం లేకుండా చేయడమే కెసిఆర్ ప్రధాన లక్ష్యమని అంటున్నారు. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్‌ను ఓడించేందుకు పోటీకి సిద్దంగా ఉండాలని ఎమ్మెల్సీ పి.కౌశిక్‌రెడ్డికి సూచించారు. బిఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన ఈటల రాజేందర్ బిజెపిలో చేరి ఉపఎన్నికల్లో విజయం సాధించారు. ఆయనపై కౌశిక్‌రెడ్డిని రంగంలోకి దింపుతారని అంటున్నారు. ఈ మేరకు ఆయన్ను బుధవారం ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ ఇన్‌చార్జిగా సిఎం కెసిఆర్ నియామకం చేశారు. ఈ నియామకాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. దుబ్బాకలో రఘునందన్‌రావుపై మెదక్ ఎంపీ కె.ప్రభాకర్‌రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. దుబ్బాకపై దృష్టి సారించాలని ప్రభా కర్‌రెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ద్వేషపూరిత ప్రసంగాలకు పేరుగాంచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవల బిజెపి నుంచి సస్పెండ్ చేయబడ్డారు. ఇప్పటి వరకు తిరిగి చేర్చుకోలేదు. పోలీసులు రాజాసింగ్‌ను పీడీ చట్టం కింద జైలుకు పంపారు. అయితే కోర్టు అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గోషామహల్‌పై దృష్టి సారించేందుకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ టిక్కెట్‌పై పోటీ చేసే అవకాశం ఉన్న నందకిషోర్ వ్యాస్‌ను ఇన్‌చార్జిగా కెసిఆర్ నియమించారు. 2018లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్ రాథోడ్ 44,000 ఓట్లు సాధించారు. తెలంగాణలో హ్యాట్రిక్ అధికారాన్ని సొంతం చేసుకోవాలని కలలు కంటున్న కెసిఆర్ మూడు బిజెపి సీట్లను ఏం మేరకు కైవసం చేసుకుంటారో రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# బాలికపై అత్యాచారం..నిందితుడికి 20యేళ్ల కారాగార శిక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు 20 ఏళ్ల కారాగార శిక్షతో పాటు 2500 రూపాయల జరిమానా విధించింది. దీనికి సంబంధించిన వివరాలను దక్షిణ, పశ్చిమ మండల డిసిపి కిరణ్ ఖారే బుధవారం మీడియాకు వెల్లడించారు. 2021 నవంబర్ 11వ తేదీన లంగర్‌హౌజ్ పరిధిలో గల బాపునగర్‌లో చాన్ కరణ్ సింగ్ అలియాస్ ఆకాష్ (24) అనే ఆటో డ్రైవర్ తానుండే ప్రాంతంలోనే వుంటున్న 16 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో బెదిరించి అత్యాచారం చేశాడు. దీనిపై బాధిత బాలిక తన తల్లికి తెలపగా ఆమె దీనిపై వెంటనే లంగర్‌హౌజ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసిన లంగర్‌హౌజ్ పోలీసులు నిందితుడు ఆకాష్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇతనిపై అత్యాచారంతో పాటు ఫోస్కో సెక్షన్‌ను నమోదు చేశారు. దీనిపై లంగర్‌హౌజ్ పోలీసులు పగడ్బందీగా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు సాక్షులను ప్రవేశ పెట్టి వారిచే వాంగ్మూలం ఇప్పించారు. దీనిపై వాదనలు ముగిసిన తరువాత బుధవారం నాడు నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి టి. అనిత సంచలన తీర్పు ఇచ్చారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడికి 20 ఏళ్ల కారాగారా శిక్షతో పాటు 2500 రూపాయల జరిమానాను విధించారు.

కాగా రెండు రోజుల వ్యవధిలో ఫోస్కో కేసులో ఇద్దరు నేరగాళ్లకు 20 ఏళ్ల కారాగార శిక్ష పడడం గమనార్హం. మంగళవా రం నాడు బంజారాహిల్స్ పరిధిలో డివిఎపి పాఠశాలలో బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ డ్రైవర్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష పడగా తాజాగా బుధవా రం నాడు లంగర్‌హౌజ్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో మరో నిందితుడికి ఇదే రీతిన 20 ఏళ్ల కారాగార శిక్ష పడింది. కాగా లంగర్ హౌజ్‌లో జరిగిన ఈ అఘాయిత్యం కేసులో సమర్థంగా వ్యవహరించి నిందితుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష పడేలా చేసిన పోలీసులతో పాటు న్యా యాధికారులను దక్షిణ, పశ్చిమ మండల డిసిపి కిరణ్ ఖారే అభినందించారు.

# కూలీ పనిచేసే వారికి రూ.54 వేల కరెంటు బిల్లు

## కొనసాగుతున్న కరెంటు మాయా జాలం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో బిల్లుల మాయాజాలం యదేచ్ఛగా కొనసాగుతోంది. తరచూ అసాధారణ రీతిలో కరెంటు బిల్లులు వస్తున్నా అవి పునరావృతం కాకుండా చూడటంలో ఆ శాఖ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. అధికారులు, సిబ్బందిపై విమర్శలు, ఆరోపణలు వస్తున్నా తప్పులు మాత్రం యదావిధిగా జరిగిపోతున్నాయి. తాజాగా నిజామాబాద్ జిల్లా మంచిప్ప గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఎస్ సురేష్ అనే వ్యక్తి ఇంటికి ఏప్రిల్ నెలకు సంబంధించి 53,747 రూపాయ మేర కరెంటు బిల్లును అందచేశారు. దీంతో సురేష్ కుటుంబం ఒక్కసారిగా అవాక్కయారు. ఒక బల్బ్, ఒక ఫ్యాన్ ఉన్న తమ ఇంటికి 53 వేల రూపాయలకు పైగా కరెంటు బిల్లు రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా బిల్లు కట్టాల్సిందేనని స్పష్టం చేయడంతో దిక్కు లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాము కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని, అంత కరెంటు బిల్లును కట్టలేమని, తమకు న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకున్నారు. అయినా జరిగిన పొరపాటును గుర్తించని అధికారులు చివరకు ఆ ఇంటికి కరెంటు కనెక్షనును కట్ చేసి సరఫరాను నిలిపివేశారు. బిల్లు కడితేనే కరెంట్ కనెక్షన్‌ను పునరుద్ధరిస్తామని అధికారులు తేల్చిచెప్పడంతో అసలు ఒక్కబల్బు, ఫ్యాన్‌కు ఎందుకు అంత బిల్లు వచ్చిందనేదానిపై స్థానికులు సైతం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# స్ట్రాంగ్ రూం తాళాలు పగలకొట్టేందుకు హైకోర్టు అనుమతి

## మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదం. హైకోర్టు విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టు విచారణ చేపట్టింది. స్ట్రాంగ్ రూమ్ సీల్ పగులకొట్టి తెరిచేందుకు జగిత్యాల కలెక్టర్‌కు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అన్ని పార్టీల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరవాలని ఆదేశించింది. రిటర్నింగ్ అధికారి కోరితే వాహనం,భద్రత ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అవసరమైతే వడ్రండి, లాక్‌స్మిత్ సహకారం తీసుకునేందుకు అనుమతులు ఇచ్చింది. ఆర్‌వోకు డాక్యుమెంట్లు,సీసీ ఫుటేజ్ ఇవ్వాలని ఇటీవల ధర్మాసనం ఆదేశించింది. తాళం చెవి సరిపోక స్ట్రాంగ్ రూమ్ తెరవలేకపోయినట్లు కలెక్టర్ హైకోర్టుకు తెలిపారు. తాళాల గల్లంతుపై విచారణ జరిపిస్తున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ క్రమంలోనే తదుపరి విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది. జగిత్యాల జిల్లా ధర్మపురి ఓట్ల రీకౌంటింగ్ జరిపే వరకు తన పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. గత నాలుగున్నర ఏళ్లుగాఎన్నికల ప్రక్రియ సందర్భంగా జరిగిన అక్రమాలపై పోరాడుతున్నట్లు చెప్పారు. తాము కౌంటింగ్ అయిపోయిన దగ్గర నుంచి ఇప్పటి వరకు కూడా న్యాయ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. 13వరౌండ్ వరకు తనకు 3వేల మెజారిటీ ఉండగా,అకస్మాత్తుగా 414 మెజారిటీతో టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపొందినట్లు ప్రకటించినప్పుడే అభ్యంతరం చెప్పినట్లు పేర్కొన్నారు.

# భక్తుల లగేజీల అందజేతకు మరిన్ని కేంద్రాలు



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల లగేజీని స్వీకరించి ఆ లగేజీని భద్రపరిచే సామర్థ్యం పెంచేందుకు యాంత్రీకరణ చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. తిరిగి భక్తులకు లగేజీలను అప్పగించేందుకు మరిన్ని డెలివరీ కేంద్రాల సంఖ్యను పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడక మార్గం భక్తుల లగేజీ స్వీకరణ, తిరిగి అందజేయడం పారదర్శకంగా ఉండేలా చూసేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. అలిపిరి నడకమార్గం,శ్రీవారిమెట్టు మార్గం ద్వారా నడిచి వచ్చే భక్తుల లగేజీని మరింత సులభంగా తిరుమలలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇఒ ఆదేశించారు. ప్రస్తుతం కంప్యూటర్ అప్లికేషన్‌తో ప్రయోగాత్మకంగా పనిచేస్తున్న కేకెసి, సుపథం కేంద్రాల వద్ద రోజువారీ లగేజీ డెలివరీల సంఖ్య పెంచేందుకు భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. లగేజీ డెలివరీ కేంద్రాల్లో అవసరమైనన్ని ట్రాలీలు ఏర్పాటుచేయా లని, సివిల్ పనులు పూర్తిచేయాలని ఇంజనీ రింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

# సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## ఎన్నికలు వచ్చినప్పుడే బిఆర్ఎస్‌కు సింగరేణి సంగతి గుర్తుకు వస్తుంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మిగులు నిధులున్న తెలంగాణ బంగారు గని సింగరేణి అప్పుల ఊబిలోకి బిఆర్ ఎస్ ప్రభుత్వం నెట్టేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొ న్నారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో వచ్చిన మార్పులపై ముఖ్యమంత్రి కెసిఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు. రాజకీయ అవసరాలకోసం సింగరేణిని బలి చేయడం, కల్వకుంట్ల కుటుంబానికి అలావాటు అయిపోయిందన్నారు. సిం గరేణిలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వాటా 49శాతం ఉన్నప్పటికీ 51శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే పరిపాలన ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం రాజకీయ జోక్యం ఎక్కువగా ఉన్న సింగరేణిలో అంతర్గత ప్రైవేటీకరణ, ఉద్యోగాలను గణనీయం గా తగ్గించడం, ఆర్థిక పరిస్థితి పతనం, భద్రతాపరమైన లోపాలు తదితర అంశాలు మొత్తం వ్యవస్థను అస్తవ్యవస్థంగా మార్చేశాయన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రూ.3500కోట్లమిగులు నిధులు ఉన్నటువంటి సింగరేణి,2023 జనవరి వరకున్న లెక్కల ప్రకారం రూ.10వేల కోట్ల అప్పుల్లోకి కూరుకుపోవడానికి కారణాలు ఏమిటితో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వివరించాలన్నారు. సింగరేణి వ్యవస్థను పతనావస్థకు తీసుకె ళ్తున్న కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు, ఈ సంస్థను ప్రైవేటీకరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సింగరేణి వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన కల్వకుంట్ల కుటుంబం, ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడులు పెడతామని, ఏపి ప్రజలను కూడా మోసంచేస్తుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.


తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నం.5, భద్రాచలం పరిధిలో O&M పనులు చేయుటకు టెండరు నోటీసు నం.01/2023-24 నుండి 09/2023-24 తేదీ:17.04.2023లో అంచనా విలువ మొత్తం రూ.51.35 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు తేదీ: 18.04.2023 నుండి తేదీ: 21.04.2023 వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in లో చూడగలరు.
సం/-. హెచ్.వీ.రాంప్రసాద్, బి.టెక్., కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నం.5, భద్రాచలం.
DIPR.No.560-PP/CL/Advt/1/2023-24 తేదీ:19.04.2023



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

**ప్రాథమిక ప్రకటన**

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) గద్వాల
భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థావనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము.

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.జి/235/2023 తేది: 04.04.2023.
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి.లేఖ నెం. ఎ2/128/2019 తేది: . 03.2023.
జిల్లా రాజ పత్రం నెం. 31/2023 తేది: 04.04.2023

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలము గోనుపాడు గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.8.27 సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా Package No.99(B) Guddemdoddi Balancing Reservoir D-10 Right Main Canal నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. తెలంగాణ భూసేకరణ సవరణ చట్టము 2016 (యాక్ట్ నెం. 21/2017) సెక్షన్ 10ఎ క్రింద మినహాయింపు ఇచ్చియున్నారు. కావున నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావము అధ్యయన వేదిక అవసరం లేనందున పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

**షెడ్యూలు**

గ్రామము : గోనుపాడు మండలము : గద్వాల జిల్లా: జోగులాంబ గద్వాల

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అచ్చకట్టు /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 53 | పట్టా | మెట్ట | 2.20 | 1. ఫాతిమా బేగం ఉరఫ్ మేయినా బేగం భర్త:అబ్దుల్ ఖయూమ్<br>2.షెక్ష నర్సింహులు తండ్రి:శంకరన్న<br>3.యం.ఈరమ్మ భర్త:షెక్ష నాగన్న<br>అనుభవదారులు :-<br>1. షాయిద్ జీన్<br>2. ఖయూమ్<br>[illegible] | - | - | - | - | - | - | - | - |
| 2 | 54 | పట్టా | మెట్ట | 0.32 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| 3 | 82 | పట్టా | మెట్ట | 1.15 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| 4 | 83 | పట్టా | మెట్ట | 1.03 | 1. కుర్వగోపాల్ తండ్రి:కుర్వలక్ష్మన్న<br>2.బోయ రాములమ్మ భర్త:బోయ చిన్నతిమ్మప్ప<br>3.కుర్వతోకహనుమంతు తండ్రి:సాయన్న<br>4. కుర్వసత్యన్న తండ్రి:కుర్వలక్ష్మన్న<br>అనుభవదారులు :-<br>1.తోకహనుమంతు తండ్రి:చిన్నసాయన్న<br>2. గోపాల్ తండ్రి: లక్ష్మన్న<br>[illegible] | - | - | - | - | - | - | - | - |
| 5 | 84 | పట్టా | మెట్ట | 1.29 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| 6 | 85 | పట్టా | మెట్ట | 0.99 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| 7 | 86 | పట్టా | మెట్ట | 0.83 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| 8 | 87 | పట్టా | మెట్ట | 0.46 | [illegible] | - | - | - | - | - | - | - | - |
| మొత్తం విస్తీర్ణము | | | | 8.27 | | | | | | | | | |

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల — సం/- అదనపు కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా — సం/-కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

DIPR.NO: 80/LA/PP/Advt/Pub/2023-24

వార్త

ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

సూదిపోయిందని సోదికిపోతే ఉన్న సంగతంతా బయటకు వచ్చినట్లు ఉంది మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో సమాజంలో జరుగుతున్న లొసుగులు, అక్రమాలు,పాలకుల వైఫల్యాలు, వైద్యఆరోగ్యవ్యవస్థ ఎంతటి పతనావస్థలో ఉందో వీటన్నింటికంటే మించి బాలకార్మిక వ్యవస్థఎంత వేళ్లూనుకపోయిందో వెలుగుచూసింది. బాల కార్మిక వ్యవస్థను చాలావరకు నిర్మూలించామని గొప్పలు చెప్పుకునే పెద్దలు ఒకరుకాదు, ఇద్దరు కాదు ఆనాడు దేశవ్యాప్తంగా లక్షలసంఖ్యలో బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గుతున్న విషయం బయటపడింది.వారిని వారి వారి స్వగ్రామాలకు పంపడం ప్రభుత్వాలకు తలకుమించిన భారంగా తయారైంది. ఏదిఏమైనా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటనిలబెట్టుకోలేక పోతున్నారనేది కరోనా కాలంలో మరొకసారి రుజువు అయింది. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు.ఇందుకు ప్రధానకారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే అనేదివాస్తవం.చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. ఇప్పటి ప్రభుత్వాలే కాదు ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇదే తంతు జరుగుతున్నది.ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు, చట్టాలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గం ద్వారా ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది.కరోనా సమయంలో హోటళ్లు, వ్యాపారసంస్థలు, పరిశ్రమలు లాక్‌డౌన్ కారణంగా మూతపడడంతో పెద్ద ఎత్తున కార్మికులతోపాటు బాలకార్మికులు బయటకు వచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారు పడిన ఆరాటం ఆనాడు అంతా ఇంతా కాదు. తిరిగి లాక్‌డౌన్ సడలించిన తర్వాత కరోనా శాంతించిన పిదప ఆ పసిపిల్లలు పనిచేస్తున్న సంస్థలలో పనులు ప్రారంభంకావడంతో వారి స్వగ్రామాల నుంచి వారిని మళ్లీ తీసుకువచ్చారు. మళ్లీ ఈ వ్యవస్థ యధాతథంగా కొనసాగడమేకాదు పాఠశాలలు నెలలతరబడి మూతపడడంతో బడులకు వెళ్లే లక్షలాది మంది చిన్నారులు పనుల బాట పట్టారు.దీంతో వ్యవస్థ అంతకుముందు కంటే పెరిగిందనే చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా, ఎంత మంది అధికారులను నియమించినా దీన్ని నిరోధించలేక పోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలా మంది అధికారులకు ఈవాస్తవం తెలిసినా పాలకుల వద్ద మన్ననలు పొందేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అప్పటిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలామ్ తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు పెట్టి ప్రోత్సహించిన వారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధి కరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులుగా చేయాలని నడుం బిగించి చట్టానికి మరింత పదును పెట్టారు.ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, రెస్టారెంట్లు, బార్‌లు, ఇటుక బట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే చట్టానికి విరుద్ధంగా బాలలను పనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానా లతోపాటు జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు.అయినా ఇవేమీ ఈవ్యవస్థను రూపు మాపలేకపోయాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. ఈ వ్యవస్థకు మూల కారణం పేదరికమే. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్న బిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కేవలం వారి ఆర్థిక పరిస్థితులనేది నగ్న సత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని కార్మికవ్యవస్థ నిర్మూలకు పెద్ద ఎత్తున కృషిచేస్తున్నామని ప్రకటించుకుంటుంటే మనలం మనం మోసం చేసుకోవడమే.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు

### రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే!

వివేకానందరెడ్డి హత్యచేసుమరోవైపు కోడికత్తి కేసులతో ముఖ్యమంత్రి అధికార,అనధికార, వ్యక్తిగత పర్యటనలను రద్దు చేసుకొని ముఖ్యులతో సమావేశాలు నిర్వహించడం, ఎవరో విఐపి బ్రోకర్లను ప్రత్యేక విమానంలో రప్పించడం వంటి వార్తలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. నిజంగా ముఖ్యమంత్రి అంతగా ఆందోళన చెందడం ఆశ్చర్యంగా ఉంది. నిందితులకు శిక్షపడితే ముఖ్యమంత్రి వచ్చినా ఇబ్బంది ఏమిటి? నిన్నటికి నిన్న నిందితున్ని అరెస్ట్ చేసి తీసుకువెళుతుంటే ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వైకాపాశ్రేణులు అడ్డుపడటం,నిరసన వ్యక్తం చేయడం చూశాం. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తే ముఖ్యమంత్రి గారు నిందితులను కాపాడే ప్రయత్నం, కోడికత్తి డ్రామా నుంచి గౌరవంగా బయటపడడం గురించి ఆందోళన పడుతున్నట్లు స్పష్టమవుతున్నది. పాలకులే హంతకులను కాపాడటమా?ఈపరిస్థితుల్లో రాష్ట్రంలో ఏ పెట్టుబడిదారుడైనా పెట్టుబడులు పెట్టగలరా? ఇక మన రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే అని చెప్పకతప్పదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరీ కొత్త స్వామీజీ!

మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇవ్వడానికి ప్రత్యేకవిమానంలో ఓ ఖరీదైనస్వామిజీ రావడం రాష్ట్ర ప్రజలందరికీ సంతోషదాయకం. ప్రత్యేక విమానాల్లో పెట్టుబడిదారులే వస్తారు అనుకుంటున్న తరుణంలో ఇలా స్వామీజీలు రావడం రాష్ట్రప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలి. ముఖ్యమంత్రి గారు కూడా ముందుగా నిర్ణయించిన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని స్వామి వారి ఆశీస్సుల కోసం తన నివాసంలోనే ఉన్నారంటే స్వామి వారు చాలా శక్తివంతులని భావించాలి. అయితే వీరు ఏ పీఠాధిపతులో తెలియరాలేదు. ఇకపై ముఖ్యమంత్రి గారి బటన్ నొక్కుడుకి ఉద్యోగుల బకాయిలు, చెల్లింపులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆశిద్దాం.

-జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గతం మర్చిపోయారా?

ఉత్తరాంధ్రకు మీరేం చేశారు అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చంద్రబాబుని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది.గతంలో చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు వోక్స్ వాగన్ వాహన కర్మాగారాన్ని తీసుకువస్తే ఏమి జరిగిందో మంత్రిగారు గుర్తుకు తెచ్చుకోవాలి.చంద్రబాబు చేసిన అభివృద్ధి చెప్పాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది. చంద్రబాబుని ప్రశ్నించే నైతిక అర్హత బొత్సగారికి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అభివృద్ధి దిశగా కీలకమైన అడుగులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ నేడు శంకుస్థాపన చేయనున్న భావనపాడుపోర్టు రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధికికీలకం కానుంది. దశాబ్దాల ఉత్తరాంధ్ర వాసుల కలకు సాకార రూపం అందించడంద్వారా రాష్ట్రప్రగతి చిత్రాన్నే ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి అభినందనీయులు. దేశంలో రెండో పొడవైన తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ నూతన వాణిజ్య అవకాశాల కోసం దాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. ఇంతవరకూ తూర్పు తీర ప్రాంతానికి విశాఖపట్నం ఒక్కటే పోర్టు కలిగి ఉంది మూలపేట పోర్టుగా నామకరణం గావించబడ్డ భావన పాడు పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే మత్స్య సంపద, గ్రానైట్ ఇతర ముడిసరుకుల ఎగుమతులు, దిగుమతులు సులభతరమై విదేశీ మారకద్రవ్యం నిల్వలు పెరుగుతాయి. రాష్ట్రానికి, కేం ద్రానికి అదనపు ఆదాయం పెరగడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు,ఉపాధి అవకాశాలు భారీగా అందివస్తాయి. మిగతా పరిశ్రమలు, పర్యాటకం రంగాలకు ఊతం దొరుకుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మండు వేసవిలో మంచు వర్షం

ఓవైపు సూర్యుడు రోజురోజుకు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఏప్రిల్ నెలలోనే పగటి ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఎండ వేడికి వృద్ధులు, పిల్లలు,వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే జనం బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి. మూగజీవాల వేదన వర్ణనాతీతం. మరోవైపు తెల్లవారుజామున మూడుగంటల నుంచి మంచు వర్షం తెరలు తెరలుగా కురుస్తుంది. ఉదయం ఏడు గంటల వరకు శీతాకాలం తలపించేలా ఉంటుంది. ఈ మంచులో రోడ్లు సరిగా కనిపించక వాహక చోదకులు ఇబ్బందిపడుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూర్లుజిల్లా

### కోర్టుల జోక్యం ప్రశ్నార్థకం?

వివేకానంద రెడ్డి హత్యకేసు దర్యాప్తు ఇప్పటికీ పలు కారణాలతో ఆలస్యం అయితే సుప్రీంకోర్టు దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించడం జరిగింది. నిందితులు ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేస్తూ దర్యాప్తు ప్రక్రియ ముందుకు సాగకుండా అడ్డుపడుతున్న వైనంసామాన్యులకుసైతం అవగతం అవుతుంది. ఈ దశలో తెలంగాణ హైకోర్టు దర్యాప్తు ప్రక్రియలో జోక్యంచేసుకుంటూ ఆదేశాలివ్వడం దర్యాప్తులో మరింత కాలహరణం జరగడం అనివార్యం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశుద్ధ్యకార్మికుల జీవితాలు మెరుగుపడేనా?

*రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్‌వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది.కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీలవారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900,రూ.31,040 ఇవ్వాలని డిమాండ్‌ఉంది. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు కనీసంవేతనాలులేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది.*



మన్నారం నాగరాజు

పల్లెలైనా, పట్టణాలైనా వారి కష్టం లేకపోతే దుమ్ము, దుర్వాసన, దుర్గంధానికి నెలవే అన్నట్టు పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఈ నాగరిక సమాజానికి ఎంతో అవసరం,అనివార్యంకూడా. శుభ్రపరుచువానికి సమాజంలో గౌరవ స్థానంలేదు. వాళ్లకు కనీసం నీళ్లు కూడా పొయ్యరు. మన ఇండ్లలో పనిచేసినా కూడా కనీసం టీ కూడా ఇవ్వడానికి సంకోచిస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైనేజీలను, సెప్టిక్ ట్యాంకులను, మ్యాన్‌హోల్స్‌ను మనుషులతో పరిశుభ్రం చేయకూడని పని. మ్యాన్‌హోల్స్ లోపలికి ఎలాంటి రక్షణ పరికరాలు లేక చొచ్చుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోవడం మరీఘోరం.ఈ కర్మచారీ వ్యవస్థను ప్రభుత్వం నిషేధించినా నగరాల్లో ఎక్కడో ఒకచోట ఈ విధానం కొనసాగి పారిశుధ్య కార్మికుల బతుకులను కూల్చివేస్తోంది. పారిశుధ్యవృత్తిలో దాదాపురెండు కోట్ల మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పారిశుధ్య వృత్తిలో అంటే కర్మచారీ వ్యవస్థలో దాదాపు రెండు కోట్ల మంది బతుకుతున్నారు. వీరిలో చాలా మంది మహిళలే. వీరికి కర్మచారీ వ్యవస్థను నిషేధించే చట్టం అమలులో ఉందని తెలియకపోవడం గమనార్హం. అయినా వీరికి ఈ వృత్తి నుంచి విముక్తి కలిగించి వేరే పునరావాసం ఎందుకు కల్పించకపోతున్నారో పాలకులకు అర్థం కావడం లేదు. ఏదేశంలో చూసినా, మన రాష్ట్రంలో చూసినా ప్రపంచమంతా పారిశుధ్య కార్మికుల పనులను ప్రభుత్వాలు ప్రజలు విపరీతంగా పొగుడుతున్నారు. నిజంగా వీరి రెక్కల కష్టం లేకపోతే ఏఒక్కరూ శుభ్రంగా ఉండలేరు.వేలకు వేలు జీతం ఇచ్చినా మనుషులలో 90శాతం మంది ఇలాంటి పనిచేయడానికి ఏమాత్రం ఇష్టపడరు. అయినా ఏమాత్రం కష్టపడక, ఇష్టంతో మురికితీసేసి దేశాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న నిజమైన స్వచ్ఛ మనసుగల స్వచ్ఛమైన భారతీయులు పారిశుధ్యకార్మికులు. ప్రతి రోజు ఉదయం ఐదుగంటల నుండి 11వరకు వీరు పనిచేయవలసి ఉంటుంది. మధ్యాహ్నం రెండు నుండి ఐదువరకు రెండవసారి పనికి వెళ్లవలసి ఉంటుంది. ఒక్కోసారి ఆలోచిస్తే మనలో చాలా మంది చాలా ఆలస్యంగా లేస్తాం. అలా ఆలస్యంగా లేస్తే వారికి జీవనమే లేదు. సూర్యోదయానికి ముందే వీరి జీవనం ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత వీరి విధి నిర్వహణ పూర్తవుతుంది. అత్యవసరమైతే సమయం,సందర్భంలో ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సి ఉంటుంది. ఉదయం ఐదున్నరగంటలకే లేచి వెళ్లడం వలన ఏంజరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? తన కుటుంబ జీవితాన్ని పారిశుధ్య కార్మికులు పూర్తిగా మర్చిపోయినట్లే కదా. సమయానికి ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపలో ఉన్న చెత్తను సేకరించి ఎక్కడో ఊరి చివర వేస్తుంటారు. కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుపైఉన్న కసువు ఇండ్లలో ఉన్న కసువు ఎత్తకుండా అదికూడా కాలువలో నెట్టే తీవ్రమైన మనుషుల వికృతచేష్టలను కూడా సహనంతో భరిస్తూ, తమ బాధ్యతలు నిర్వర్తిస్తారు. పరిశుభ్రతే తమ పనిగా భావించి, శుభ్రం చేసే వీరిని మించిన నిష్కళంకమైన మనసుతో ఇంకెవరున్నారు? కొంచెం వాసన వస్తేనే ముక్కు మూసుకుని మాట్లాడే మనుషులం మనం.అలాంటిది ఆ దుర్వాసనతో సహజీవనం చేస్తూ అశుభ్రమైన అవతారాలుగా కనిపిస్తున్న స్వచ్ఛమైన భారతీయులు కూడా వీరు. కాదంటారా? ఇకమానవ విసర్జితాలను సాటి మనుషులే ఎత్తిపోసే అత్యంత దుర్భరమైన వ్యవస్థను నిర్మూలించేందుకు 2013లో కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది.రెండేళ్ల కిందట దానికి సవరణలూ చేపట్టింది. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంటులో బిఎస్పీసభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అరవాలే సమాధానమిచ్చారు. దేశంలో మానవ వ్యర్థాలను శుభ్రపరచే వృత్తిలో ఎవరూ లేరని ప్రకటించారు. అయితే సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలను శుభ్రం చేసే క్రమంలో గత అయిదేళ్లలో దేశవ్యాప్తంగా 330మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయనే వెల్ల



డించడం గమనార్హం. మానవ విసర్జితాలను ఎత్తివేసే దుర్భరమైన వృత్తిలో సమాజంలో అణగారిన వర్గాలు కొన్ని దశాబ్దాల పాటు మగ్గిపోయాయి.తదనంతర కాలంలో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువలు, మ్యాన్‌హోళ్లలో దిగి వాటిని శుభ్రం చేసే పనులన్నీ వీరే నెత్తికెత్తుకోవాల్సి వచ్చింది. ఈపనిలో యేటా వందల మంది ప్రాణాలు కోల్పోతూనేఉన్నారు. 2018లో 68 మంది, 2019లో 119 మంది కార్మికులు ఈ పనిలో ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వమే 2020లో రాజ్యసభలో ప్రకటించింది. ఆ రెండేళ్లలోనే దాదాపు 200మంది ఈ శుద్ధిప్రక్రియలో ప్రాణాలుకోల్పోతే 2017 నుంచి 2022వరకు అయిదేళ్లలో 330మంది మృత్యువాత పడ్డారని చెప్పడం కాకిలెక్కలేనని స్వచ్ఛంద సంస్థలు, సపాయి కర్మచారుల సంక్షేమ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇవన్నీ ఠాణాల్లో నమోదైన కేసుల సంఖ్య మాత్రమేనని, ఇలా ప్రాణాలు కోల్పోయినవారు ఇంతకు ఎన్నోరెట్లు ఉంటారని వీరి జీవన స్థితిగతులను మార్చే లక్ష్యంతో దశాబ్దాలుగా పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సఫాయి కర్మచారీ ఆందోళనఆవేదన వ్యక్తం చేస్తోంది. పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ (ఎన్సీఎస్‌కె)2017జనవరి నుంచి ఆగస్టువరకు దేశవ్యాప్తంగా సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలు,మ్యాన్‌హోళ్లను శుభ్రంచేసే పనిలో 127మంది చనిపోయినట్లు ప్రకటించింది. అదే సమయంలో ఒక్క జాతీయ రాజధాని ప్రాంతం పరిధిలోనే 429 మంది పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్కేఏ లెక్క తేల్చింది. మృతుల సగటు వయసు 37 సంవత్సరాలేనన్న గణాంకాలు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్న కఠోరసత్యాన్ని కళ్లకు కడుతున్నాయి. 2013చట్టంలోని కొన్ని క్లాజులు ఇబ్బందికరంగా ఉన్నాయి.అత్యవసర పరిస్థితుల్లో కార్మికులు మ్యాన్‌హోల్‌లోకి ప్రవేశించవచ్చని చట్టంలో వివరణ ఇచ్చారు.కానీ 44 రకాల రక్షణ పరికరాలతోనే మ్యాన్‌హోల్‌లోకి కార్మికులు ప్రవేశించవలసి ఉంటుంది.చట్టంలోని రెండవ అధ్యాయంలో నిబంధన 3లో ఏ ఒక్క కార్మికుడు డ్రైనేజీని కానీ మ్యాన్‌హోల్స్‌లో కానీ పరిశుభ్రం చేయడానికి వీలు లేదు. నిబంధనల ప్రకారం రక్షణ సాధనాలు ఉంటేనే ఆ పనిచేయాలి. నిబంధన 'ఇ' ప్రకారం మనుషులచే ఈ పనులు చేయవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారిక సిఇఒ వద్ద లిఖితపూర్వక వివరణ సమర్పించి అనుమతిని పొందక తప్పదు. అయితే సుప్రీంకోర్టు మాత్రం అత్యవసర పరిస్థితుల్లోనైనా సరే మనుషులను మ్యాన్‌హోల్‌లోకి దింపరాదని ఆదేశించింది. మునిసిపల్ కార్పొరేషన్లను ప్రమాదకరమైన ఈపనులన్నిటినీ కాంట్రాక్టు వర్కర్లకు అప్పగించడం పరిపాటిగా వస్తోంది. కాని భద్రత విషయం పట్టించుకోవడం లేదు. ముఖానికి మాస్కు, చేతులకు గ్లోవ్స్,హెల్మెట్, గమ్బూట్లు వంటివి ముందుగా అందచేసిన తరువాతనే కార్మికులచే పనిచేయించాలి. అయితే ఇవన్నీ అందించే దాఖలాలు కనపడడం లేదని పారిశుధ్య కార్మికవర్గాలు, ఆరోపిస్తున్నాయి. ఈ రోజుల్లో మనుషులకే ఈ పనులు చేయించవలసిన అవసరం లేదు.అన్నిటికీ యంత్రాలు వచ్చేశాయి.ఒక్కొక్కసారియంత్రాల వల్ల పూడికతీత పూర్తిగా తొలగించడం సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో మనుషులచే పనులు చేయించవలసి వస్తుందని మునిసిపల్ అధికారులు కొందరు పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఈ మురికి పనివల్ల కార్మికులు చర్మవ్యాధులకు గురవుతున్నారు. కొన్ని నగరాల్లో రోజు 10నుంచి 15 మంది ఇఎస్ఐ ఆస్పత్రికి వైద్యచికిత్స పొందవలసి వస్తోంది. చాలామంది శ్వాసకోశ వ్యాధి కోసం మందులు తీసుకుంటున్నారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలు 12,751 గ్రామ పంచాయతీలు అయితే దాదాపు45వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని కార్మిక సంఘాలు తెలియచేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం గారడితో 35వేల మందికార్మికులు పనిచేస్తున్నారు చెబుతుంది. కనీసం కార్మిక చట్టం ప్రకారం వారికి సమానపనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు ఆదేశించినా ఈపాలకులు విస్మరిస్తున్నారనేది నగ్నసత్యం.రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్ వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది. కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీల వారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900, రూ.31,040 ఇవ్వాలని డిమాండ్ ఉంది. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీసం వేతనాలు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది. ●

# మితిమీరిన వేగం యువత పాలిట శాపం!

బి.మధుసూదన రెడ్డి

ఈ మధ్యకాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్‌ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో, ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవినపెడుతూ యువత అత్యంత వాయువేగంతో తమ మోటార్ బైక్‌లను దౌడు తీయించడమే పనిగాపెట్టుకున్నారు. పైగా యువత ఒకే బైక్‌పై ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్‌లలో కటింగులు కొడుతూ, సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగంతో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండడం కడుశోచనీయం. పోలీసుశాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్‌పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు ఎన్ని తీసుకుంటున్నా పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడం లేదు. అదేవిధంగా యువత తల్లి దండ్రులు సైతం తమవంతుగా బైక్‌లపై వేగంగా వెళ్లడం వల్ల



ఎన్నో అనర్థాలు ఉన్నాయి అని పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇవి చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఇలాంటి మాటలను సైతం బేఖాతర్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరితో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భశోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఈమితిమీరిన వేగంఅనే విషనాగుకుఅత్యంత అనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమేగాక వేగంగా వెళ్లడం అనేది ఒక వెలవెర్రిగా భావి స్తున్న యువత కోరికోరి పులి బోనులో అడుగుపెట్టినట్టుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు. ఏమైన ప్రతియేడాది దేశ,రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక సందర్భంలో వేలాది మంది యువత ఈ అదుపు తప్పినవేగంకారణంగా తమవిలువైన ప్రాణాలనుమృత్యు కూపంలోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనాయువత తామువివేకంతో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని నిదానమే ప్రదానం అనేపెద్దల నానుడికి కట్టుబడి యువతవ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం.కాబట్టి నేటియువత రేపటి మనదేశబంగారు భవిష్యత్‌కు ఆశాకిరణాలు అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటియువత ఎల్లవేళలా గుర్తుపెట్టుకొని మసలుకుంటూ మితిమీరినవేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు.అలాచేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు, ఇటు ఈ దేశానికి ఎంతో మేలు చేసిన వారవుతారు. ●

# పచ్చనాకుల నెత్తుటి గాయానికి 43యేళ్లు!

ఏబూసి ఆగయ్య

అది వసంత రుతువు ముగిసి వేసవి మరింత ముదురుతున్న కాలం.అక్కడరాలిపడ్డవి ఎండుటాకులు, రాలకులు కాదు అడవి నుంచి వరుసబెట్టి వచ్చిన పచ్చనాకులు తమహక్కుల కోసం జీవనం కోసం అడవి ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం పోడు వ్యవసాయం కోసం నినదించిన పాపానికి గుండ్ల వర్షంకురిపించగా అడవి అంత నెత్తురుమయమై ఎందరో ఆదివాసులు నేలకొరిగారు. మూగజీవులైన ఆదివాసులపై తూటాల వర్షం కురిసి ఎంతో మంది గిరిజనులు తమ ప్రాణాలుకోల్పోయినారు. ఈ గిరిజన పోరాటం ఖండాంతర ఖ్యాతిని పొంది ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పోరాటంగా చరిత్రకెక్కింది. అనేక దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులు కూడు లేక కనీస సౌకర్యాలు లేక జల్ జంగిల్ జమీన్ అనే అటువంటి నినాదం మీద సమీకృతం అవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 52 శాతం భూభాగం అడవులతోటి నిండి ఉంటుంది. ఆదివాసీలపై ఒకవైపు ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యాలు అణచివేత ఉండగా మరొకవైపు షావుకార్ల దోపిడీ విపరీతంగా కొనసాగేది. తిండిలేక వారు విషపు గడ్డలు, కందలు తిని బతికే పరిస్థితులు. స్వాతంత్ర్యం రాకపూర్వం పరిస్థితులు ఎలా ఉండెనో 1981 నాటికి కూడా ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల దుస్థితి అలాగే ఉంది. అభివృద్ధి లేక దారులు లేక గూడాలలో వాగులు వంకలు దాటుకొని ఇప్పపువ్వు, బంక, తేనె లాంటి అటవి ఉత్పత్తులపై ఆధారపడి బతికేవారు. అడవిలో గోండు కొలాం, కొయితూర్, కోయ తదితర ఏడుజాతుల ఆదివాసులు జీవిస్తుంటారు. గిరిజనులలో ఒక హక్కుల కోసం అలజడి మొదలైంది. గిరిజనుల గూడాలలోకి పోరకల దొరలు రంగ ప్రవేశం చేశారు. శ్రీకాకుళం పోరాటానంతరం 1978లో జగిత్యాల, సిరిసిల్ల, రైతాంగ పోరాటాల నిప్పురవ్వ క్రమంగా ఆదిలాబాద్ జిల్లా గిరిజన గూడాలలోకి పాకింది. జిల్లాలోని తూర్పు ప్రాంతానికి చెందిన విప్లవ నాయకులు గిరిజన గ్రామాల్లోకి వెళ్లి గోండు భాషను, వారి సంస్కృతిని నేర్చుకొని వారి సమస్యలపై వారిని చైతన్యపరచడం మొదలుపెట్టారు. గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటే ఫారెస్ట్ అధికారుల, చౌకీదారుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయబడింది. ఈ క్రమంలో ఉట్నూరు సమీపంలోని పలు గోండు గ్రామాలైన పిప్పల్‌దరి, కేస్లీగూడ, దస్నాపూర్, తిప్పిరి, పిట్టబొంగారం తదితర గ్రామాలలో గిరిజనులు చేసుకుంటున్న పోడు వ్యవసాయాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని కేసులు బనాయించారు. అయినా ఆది వాసులు తమ పోడు వ్యవసాయం కోసం గుట్టలపైన, కొండలపైన కొనసాగిస్తూ ఉండేవారు. జొన్నలు, మక్క, కందులు, పత్తి, సోయ తదితర పంటలను పండించేవారు. ఈ క్రమంలో ఫారెస్ట్ వారు గిరిజనుల పోడు వ్యవసాయాన్ని అడ్డుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేసివారిని గోండు గ్రామాలపై ఉసికొల్పారు. ఇలాంటి సమయంలో ఉట్నూరు సమీప గ్రామాలలో పోడు చేసుకుంటున్న గిరిజనులను



అడ్డుకోవడానికి వచ్చిన పోలీసులను ఎదురించి ఏడుగురు పోలీసులను అడ్డుకొని తరిమికొట్టారు. దీనితో ఈ ప్రాంతంలో గ్రామాలపై గిరిజనులపై పోలీసుల వేధింపుల నిఘా పెరిగింది. గిరిజనులలో అన్నల సంబంధాలు, కార్యకలాపాలు మరోవైపు విస్తృతమైనవి. ఆకుల రేట్లు,కూలి రేట్లు ఇతర వారి హక్కుల కోసం వారుపోరాట కార్యక్రమాలు మొదలు పెట్టినారు. పీపుల్స్‌వారుకు చెందిన జిల్లాలోని అగ్రనాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడేందుకు గిరిజన రైతు కూలీసంఘాన్ని 1981 ఆరంభంలోనే ఏర్పాటు చేసి మొట్టమొదటి సభను ఉట్నూరు తాలుకలోని ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టినారు. అయితే ఈ సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో వార్ నాయకులు నెల రోజుల ముందునుండే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. అప్పటికే జిల్లాలో నలుదిశల వారి కార్యక్రమాలు వ్యాపింపచేస్తున్న నాయకులలోఇరువురు ప్రధానఅగ్రనాయకులైన గజ్జెల గంగారాం, ఆనంద్ లు ఈకార్యక్రమం విజయవంతానికి పూర్తిగా పూనుకున్నారు.వీరిని అనుసరిస్తూ సాగర్‌బందెల రాములు, పులి మధునయ్య అజ్ఞాతంగా గిరిజనుల్లో పట్టు సాధిస్తూ గిరిజనుల్లో సంఘాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇంద్రవెల్లి సభ కొరకు దాన్ని అన్ని విధాలుగా సక్సెస్ చేసేందుకు 20 మంది వరకు యువకులను 20 రోజుల ముందే ఆదిలాబాద్‌కు పంపించి అక్కడ ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, జయనూర్ ఏరియాలలో పలు కార్యక్రమాలను చేపట్టారు. అయితే సభకు పోలీసులు అనుమతిని నిరాకరించారు. నాలుగు రోజుల ముందునుండే ఆదిలాబాద్,ఉట్నూరు చుట్టుపక్కల ప్రాంతాలలో నిర్బంధం, నిఘాను పెంచారు. ఆదిలాబాద్ గిరిజన నేత కటియాతోపాటు కొందరిని ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో వాల్‌పోస్టర్లు వేస్తున్నవారిని సభకు రెండు రోజుల ముందే అరెస్టుచేశారు. గదిపైన దాడి చేసి 15మంది పైగా యువకులను తీసుకువెళ్లినారు. మొత్తం సభ జరగకుండా 144 సెక్షన్‌ను విధించి నిషేధాజ్ఞలను ప్రకటించారు.అయినా ఈవిషయం తెలియని గిరిజనులు 1981 ఏప్రిల్ 20 ఇంద్రవెల్లి సభకు భారీ ఎత్తున తరలింద్రు. దీంతో ఇంద్రవెల్లి పట్టణం కోలాహాలంగా మారింది. పోలీసులు ఒకవైపు హెచ్చరిస్తున్నారు.సభాస్థలి నిండుకుండడంతో చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినా గిరిజనులు వెనుదిరగకపోవడంతో అక్కడే ఉన్న ఆర్.డి.ఓ గిరిజనులపైకి ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చినారు. దీనితో ఆదివాసులపైన పోలీసులు తూటాల వర్షం కురిపించారు. గిరిజనులు ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పరుగెత్తినారు.అనేక మంది తూటాలకు నేలకొరిగినారు. 63మంది గిరిజనులు అక్కడ నెలకొరిగినారు. ఇది దేశంలో మరో జలియన్‌వాలా బాగ్ ఘటనగా మారినది. హక్కుల కోసం ఐక్యతను ప్రకటించిన మూగజీవాలపై తుపాకులతో ప్రభుత్వం సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా దేశంలోని ప్రజాస్వామిక శక్తులు నివ్వెరపోయాయి. కేవలం13మందే చనిపోయినట్లుగా ప్రభుత్వంప్రకటించింది. గిరిజన సంఘాలు20మంది పేర్లను సేకరించి ప్రకటించింది. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈమహత్తర తిరుగుబాటు పాలకవర్గాలను కుదిపివేసినది.గిరిజనుల సమస్యలను ఏనాడూ గుర్తించని ప్రభుత్వాలు ఒక్కసారిగా వారు వారిహక్కులకోసం నినదించడంతో వారిని కాల్చిచంపినఘటన భారతదేశంలో ప్రజాస్వామిక శక్తులను ఆలోచింపచేసింది.42 సంవత్సరాలు గడిచినప్పటికి ఇంద్రవెల్లిపోరాట నెత్తుటి గాయం అక్కడి ప్రజలు, గిరిజనులు ఇంకా మరిచిపోలేదు. ●

# మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం 10 రైళ్లు రద్దు



**భోపాల్, ఏప్రిల్ 19:** ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టి మరో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రం షాడోల్ వద్ద జరిగింది. సరుకు రవాణా రైలు పట్టాలు తప్పడంతో ఇద్దరు లోకోమోటివ్ పైలెట్‌తో సహా ఆరుగురు రైల్వే సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన కారణంగా బిలాస్‌పూర్, కట్నీ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలోని సింగ్‌పూర్ స్టేషన్ సమీపంలో సిగ్నల్ ఓవర్ షూట్ అయింది. ఈ కారణంగా రైలు ప్రమాదం జరిగిందని సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే అధికారి ఒకరు చెప్పారు. దీంతో ఈ మార్గంలో నడిచే 10 రైళ్లను రద్దు చేసినట్లు ఆయన వివరించారు. ఇసుక ఖనిజంతో వెళుతున్న గూడ్స్ రైలుకు చెందిన ఎనిమిది వ్యాగన్లు, ఒక ఇంజిన్ పట్టాలు తప్పాయని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రైళ్ల రాకపోకలను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

# అజిత్‌పవార్ వస్తే మంచిదే
## అయితే మేం ప్రభుత్వంలో ఉండబోం
### -శివసేన షిండే వర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్



**ముంబయి, ఏప్రిల్ 19:** ఎన్‌సిపి నేత మాజీ డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ బిజెపితో చేతులుకలిపితే ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండబోదని శివసేన ప్రతినిధి సంజయ్ శిర్సాత్ వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ బిజెపితో మహారాష్ట్రలో ఏపార్టీ అధికారం పంచుకుంటున్నదన్న ప్రశ్నలపై ఆయన స్పందించారు. ఎన్‌సిపి బిజెపితో నేరుగా సంబంధాలకు రాబోదని ఆయన అంచనావేసారు. మావరకూ మా విధానం ఎంతో స్పష్టంగా ఉంది, ఎన్‌సిపి విద్రోహక పార్టీ అని మేం ఎంతమాత్రం అధికారంలో ఎన్‌సిపితో కలిసి ఉండబోమని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఈ తరహా రాజకీయాలు ఎంతమాత్రం సరిపడవని ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కలిసి వెళ్లడం నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయామని ఆయన స్పష్టంచేసారు. మహారాష్ట్ర ప్రజలు ఎవిఎ కూటమి విధానాలు నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయి బిజెపితో చేరినట్లు తెలిపారు. అజిత్‌పవార్ ఇప్పటివరకూ విషయం స్పష్టంగా చెప్పలేదని, అందువల్ల ఆయన ఎన్సీపీని వీడి వచ్చేందుకు సుముఖంగా లేరని తెలుస్తోందన్నారు. ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కొనసాగడం ఇష్టంలేకనే తాము ఎవిఎ కూటమినుంచి వేరుపడి వచ్చామని, అజిత్‌పవార్ ఎన్‌సిపిని వీడి వస్తే మేం స్వాగతిస్తామని, అయితే మేం మాత్రం ప్రభుత్వంలో ఉండబోమని సిర్సాత్ స్పష్టంచేసారు. అజిత్‌పవార్ కుమారుడు పార్థపవార్ ఎన్నికల్లో గతంలో ఓడిపోయారని, ఆ అసంతృప్తి ఆయనకు ఉందని, అయితే 16 మంది శివసేన ఎమ్మెల్యేలు అనర్హత కేసు పరంగా అజిత్‌కు ఎలాంటి సంబంధం ఉందని ఆకేసు సుప్రీంలో నడుస్తోందని చెప్పారు. 2019 ఎన్నికల్లో పార్థ పవార్ మావల్ నియోజకవర్గంనుంచి పోటీచేసి ఓడిపోయారు. అజిత్‌పవార్ ఒక సీనియర్ నాయకుడని, ఆయన ఆలోచనలు ఎలా ఉన్నాయో ఎవ్వరికీ అంతుబట్టదని అన్నారు. ఎవిఎ కూడా రాష్ట్రంలోని 15 మంది ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించడాన్ని తప్పుబట్టారు. ఇది కేవలం వారి బలం చూపించడానికి ప్రహసనమేనని చెప్పారు. ఎవిఎ ర్యాలీలతో అజిత్‌పవార్ బలం స్పష్టం అవుతుందని, అయితే ఆయన నాగ్‌పూర్ ర్యాలీలో ఎలాగూ మాట్లాడలేరన్నారు. ఉద్ధవ్ థాకరే ఈ ర్యాలీల్లో కీలక స్పీకర్‌గా ఉండటంవల్ల తమకు వచ్చినష్టం ఏమీ ఉండదని చెప్పుకొచ్చారు.

# 68.58 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 68.43 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 19:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో చిన్నదేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 68.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమంది చనిపోయారు. మరో 39,572 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలపరంగాచూస్తే 65.86 కోట్ల మంది వరకూ కోలుకోగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకు నమోదుకాగా మరో 21.33 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6761 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,619 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.85 కోట్ల మందికిపైగా నమోదుకాగా వారిలో 13.53 లక్షల మందిచనిపోయారు. మరో 10,165 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.14లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికిపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 2,58,693 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లు.

# మణిపూర్‌సిఎంపై పెరుగుతున్న అసమ్మతి
## మరో ఇద్దరు ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా



**ఇంఫాల్, ఏప్రిల్ 19:** మణిపూర్ ముఖ్యమంత్రి ఇఎన్ బీరేన్‌సింగ్‌పై అసమ్మతి పెరుగుతోంది. ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు తోక్‌చామ్ రాధేశ్యామ్‌సింగ్; కరమ్‌శ్యామ్‌లు పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సంబిత్‌పాత్రాను న్యూఢిల్లీలో కలిసి తమ అసమ్మతిని తెలియజేసారు. రాధేశ్యామ్; శ్యామ్‌లు చర్చల వివరాలను వెల్లడించకపోయినా సుదీర్ఘభేటీలో ఎక్కువశాతం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వైఖరిపైనే ఏకరువు పెట్టినట్లు తెలుస్తోంది. కొందరు బిజెపి ఎమ్మెల్యేలు ఇప్పటికే కొన్నిరోజులుగా ఢిల్లీలో మకాం వేసి పార్టీ కేంద్ర నాయకులను కలిసి తమ సమస్యలను చెప్పుకోవాలని నిర్ణయించారు. బీరేన్‌సింగ్ వైఖరిని వారు ఎంతమాత్రం అంగీకరించడంలేదు. గత వారంలోనే రాధేశ్యామ్ సిఎం సలహాదారు పదవికి రాజీనామాచేసారు. తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించని పదవి తనకు వద్దని ఆయన చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఆ తర్వాత బిజెపికి మరో షాక్ తగిలింది. ఎమ్మెల్యే శ్యామ్ టూరిజం కార్పొరేషన్‌ఛైర్మన్‌పదవికి రాజీనామాచేసారు. తనకుసైతం పదవి ఇచ్చినా బాధ్యతలు ఎలాంటివి లేవని, అధికారాలు బాధ్యతలు లేని పదవులు నాకొద్దు అని చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఇదే విషయం తాను ముఖ్యమంత్రికిసైతం స్పష్టంచేసినట్లు చెప్పారు. బిజెపి మణిపూర్ అధ్యక్షురాలు శార్దాదేవి మాట్లాడుతూ ఈరాజీనామాలు పార్టీకి ఎలాంటి విఘాతం కలిగించవని అయితే బీరేన్‌తో చర్చలుజరుపుతున్నట్లు తెలిపారు. బిజెపి హైకమాండ్ మణిపూర్ నేతల అసమ్మతిపై చర్చలు జరుపుతుందని ఆమె అన్నారు.

# సూడాన్ ఘర్షణల్లో 30 మంది మృతి
## 250 మందికిపైగా తీవ్ర గాయాలు



**ఖర్తూమ్(సూడాన్), ఏప్రిల్ 19:** దేశంలో జరుగుతున్న సాయుధ తిరుగుబాటు అణిచివేత కారణంగా జరుగుతున్న అల్లర్లలో ఇప్పటి వరకూ 30 మందికిపైగా చనిపోగా సుమారు 245 మందివరకూ తీవ్ర గాయాలపాలయ్యారు. సాయుధ దళాలు, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య జరుగుతున్న పోరులో అమాయక పౌరులు కూడా మరణిస్తున్నారు. సూడాన్ రెగ్యులర్ ఆర్మీ, ఆర్‌ఎస్‌ఎఫ్ మధ్య జరుగుతున్న సాయుధ పోరు రానురాను సూడాన్‌లో విధ్వంసాలు పెంచుతున్నాయి. సూడాన్ రాజధాని ఖర్తూమ్‌లో కూడా ఈ కాల్పులమోత పెరిగింది. అంతేకాకుండా సాయుధ తిరుగుబాటు అణిచివేతకు వైమానిక దాడులు కూడా నిర్వహిస్తున్నారు. మొత్తంగా ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 30 మందివరకూ మరణించగా 245 మందికిపైగా గాయపడినట్లు ఆర్మీకమిటీ సోషల్‌మీడియా వేదికగా ప్రచురించింది.

# దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం
## మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడి



**ఐజ్వాల్, ఏప్రిల్ 19:** మన దేశంలో సంతోషంగా ఉండే ప్రాంతం ఒకటి ఉందా? ఖచ్చితంగా ఇది ఆసక్తికరమైన విషయమే. గురుగ్రామ్‌కు చెందిన మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ రాజేశ్‌కే పిలానియా ఇదే విషయమై ఓ అధ్యయనం నిర్వహించారు. దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరాం అని ఈ అధ్యయనంలో వెల్లడైనట్లు ఆయన ప్రకటించారు. దేశంలో మిజోరం నూరు శాతం అక్షరాస్యత సాధించిన రెండో రాష్ట్రం. విద్యార్థులకు అవకాశాలకు కొదవ ఉండదు. ఆరు అంశాల ఆధారంగా మిజోరం రాష్ట్రానికి సంతోషకరమైన ట్యాగ్ లైన్ ఇచ్చినట్లు రాజేష్ కే పిలానియాతెలిపారు. కుటుంబ సంబంధాలు, పని ప్రదేశంలో పరిస్థితులు, సామాజిక అంశాలు, దాతృత్వం, మతం, సంతోషం, భౌతిక, మానసిక ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఐజ్వాల్‌లోని ప్రభుత్వ మిజో హైస్కూల్ విద్యార్థి తన చిన్నప్పుడే తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్లినప్పటికీ చార్టర్డ్ అకౌంటెంట్ అయ్యాడు. సివిల్‌సర్వీస్ పరీక్షలకు హాజరవ్వాలని అనుకుంటున్నాడు. అదే స్కూల్‌కు చెందిన మరో పదో తరగతి విద్యార్థి నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరాలని కలలు కంటున్నాడు. అక్కడి టీచర్లు తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తారు.

మిజోరంలో ఉన్న సామాజిక నమూనా అక్కడ సంతోషానికి కారణమన్నదివాదన. తమది కులరహిత సమాజమని, పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల వైపు ఒత్తిడి ఉండదని ఓ టీచర్ చెప్పారు. బాలికలు, బాలుర పట్ల అక్కడ వివక్ష ఉండదు. అందరినీ సమానంగా చూస్తారు.



# కర్ణాటకకు 40 మందితో బిజెపి స్టార్ క్యాంపెయినర్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కర్ణాటక అసెంబ్లీఎన్నికలకోసం స్టార్ క్యాంపెనర్లు అంటే విశేష ప్రచారకులుగా ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జగత్‌ప్రకాష్ నడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్ వంటి వారితోపాటు పలువురు కేంద్ర మంత్రులు కూడా వస్తున్నట్లు బిజెపి హైకమాండ్‌ప్రకటించింది. మొత్తం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకోసం 40 మంద ఇస్టార్ క్యాంపెనర్లజాబితాను సిద్ధంచేసింది. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నితిన్‌గడ్కరీ, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరాని, ధర్మేంద్రప్రధాన; మన్సుక్ మాండవీయ, ప్రహ్లాద్‌జోషిలు కూడా ఎన్నికల్లో వివిధ నియోజకవర్గాల్లో ప్రచారంనిర్వహిస్తారు. వీరితోపాటే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్, అస్సాం ముఖ్యమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మ వంటివారు కూడా ప్రచారానికి వస్తారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కూడా సరిహద్దునియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, కర్ణాటక బిజెపి స్ట్రాంగ్ మ్యాన్ బిఎస్ యెడియూరప్ప, మాజీ సిఎం డివి సదానంద గౌడ, కర్ణాటక మంత్రులు రాష్ట్రపార్టీ నాయకులు కూడా ఈ ప్రచారజాబితాలోనే ఉన్నారు. కర్ణాటకలో ఈసారి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రభుత్వం సొంతంగా ఏర్పాటుచేసేదిశగా బిజెపి వ్యూహాలు సిద్ధంచేస్తోంది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, జెడిఎస్‌లు కూడా బిజెపికి ధీటుగా పావులు కదుపుతున్నాయి. ఎన్నికల పోలింగ్‌మే 10వ తేదీ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు 13వ తేదీ జరుగుతుందని వెల్లడి అయింది.

# బెంగాల్‌లో ముకుల్‌రాయ్ చుట్టూ రాజకీయం
## బిజెపిపై మండిపడ్డ ముకుల్ కుమారుడు

**కోల్‌కతా, ఏప్రిల్ 19:** పశ్చిమబెంగాల్ రాజకీయాలు ఇప్పుడు టిఎంసి సీనియర్ నేత ముకుల్‌రాయ్ చుట్టూ తిరుగుతున్నాయి. బిజెపిలో చేరబోతున్నట్లు ఆయన ప్రకటిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనతో ఈ నీచ రాజకీయాలు ఏంటంటూ ఆయన కుటుంబం బిజెపిపై విరుచుకుపడుతోంది. ముకుల్‌రాయ్ గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారన్న రాజకీయ నిపుణుల ఊహాగానాలను నిజం చేస్తూ గత రాత్రి ఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. తానింకా బిజెపి శాసనసభ్యుడిగానే ఉన్నానని, పార్టీలోకి తిరిగి వెళ్లిపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్‌షాను కలుస్తానని చెప్పుకొచ్చారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ముకుల్‌రాయ్ ఢిల్లీ వెళ్లారు. అయితే అంతకుముందు ఆయన కుటుంబ సభ్యులు మాత్రం ఆయన కనిపించకుండా పోయారని, ఎక్కడున్నారో కూడా తెలియడంలేదని ఆవేదన వ్యకనతం చేశారు. ముకుల్ ఆరోగ్యం బాగా లేదని, ఆలోచనలు సరిగా లేని వ్యక్తితో బిజెపి నీచ



రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించించారు. అయితే, ముకుల్‌రాయ్ మాత్రం తానింకా బిజెపి శాసనసభ్యుడినేనని, తాను బిజెపితోనే ఉండాలని అనుకుంటున్నానని తేల్చి చెప్పారు. తానిక్కడ ఉండేందుకు పార్టీ అని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అమిత్ షాను కలవాలనుకుంటున్నానని, పార్టీ చీఫ్ జెపి నడ్డాతో మాట్లాడాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నట్లు బెంగాల్ న్యూస్‌ఛానల్‌పేర్కొంది. టిఎంసి వ్యవస్థాపకసభ్యుల్లో ఒకరైన ముకుల్‌రాయ్ 2017లో బిజెపిలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున విజయం సాధించారు. అయితే ఆ తర్వాత ఆయన బిజెపికి రాజీనామా చేయకుండానే తిరిగి టిఎంసి గూటికి చేరుకున్నారు. తనకు కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేదని, కాబట్టే రాజకీయాలకు దూరంగా ఉన్నానని ముకుల్‌రాయ్ చెప్పారు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని, రాజకీయాల్లో తిరిగియాక్టివ్ అయ్యానని చెప్పుకొచ్చారు. తాను టిఎంసితో సంబంధం పెట్టుకోనని వందశాతం నమ్మకంతో ఉన్నానని అన్నారు. అంతేకాదు, తన కుమారుడు సుభరంగ్‌సును కూడా బిజెపిలో చేరాలని కోరారు. ఆ పార్టీ ఆయనకు సరిగ్గా సరిపోతుందన్నారు.

సుభరంగ్‌సు మాత్రం తన తండ్రి ఆరోగ్యం బాగాలేదని, అలాంటి వ్యక్తిని పట్టుకుని రాజకీయాలు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి అదృశ్యమైన తర్వాత పోలీసులకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. గత నెలలో తన తండ్రి మెదడుకు సర్జరీ అయిందని, ఆ తర్వాతి నుంచి ఆయన కుటుంబ సభ్యులను, సన్నిహితులను కూడా గుర్తించలేకపోతున్నారని అన్నారు. ఇదే విషయమై బెంగాల్ మంత్రి, టిఎంసి నేత సోవాన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌మాట్లాడుతూ ముకుల్‌రాయ్ తనకు కొన్ని దశాబ్దాలుగా తెలుసన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎవరినీ గుర్తు పట్టలేకపోతున్నారని అలాంటి వ్యక్తితో నీచ రాజకీయాలకు పాల్పడడం బిజెపికి తగదని హితవు పలికారు.

# అతిక్ అహ్మద్ హత్య వెనుక పెద్ద స్టోరీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** అతిక్ అహ్మద్ ఒకప్పుడు డాన్. చాలా మంది కీలక నేతలతో సంబంధాలు ఉన్న ప్రజాప్రతినిధి. ఎన్నికల సమయంలో అతిక్‌అహ్మద్ చాలా మందికి అవసరం. అలాంటి వ్యక్తిని పోలీసులు మీడియా చూస్తుండగా ముగ్గురు వ్యక్తులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకులు పెట్టి కాల్చి చంపారు. ఆ తర్వాత జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసి లొంగిపోయారు. ఆ తర్వాత ఆ ముగ్గురు నిందితులు చెప్పిన మాటలు అనేక అనుమానాలకు దారితీశాయి. అండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలని కోరికతో అతిక్ అహ్మద్‌ను



చంపేశామని నిందితులు లవలేష్ తివారి, సన్నీ, అరుణ్‌మౌర్య ప్రాథమికంగా అంగీకరించారు. ఇక్కడే అనుమానాలు మొదలయ్యాయి. నిజంగాఅండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలనే కోరిక వారికి ఉంటే ఇప్పుడు చేసినట్లు వేరే ఎవరినైనా హత్య చేయవచ్చు. ఇంకా ఏమైనా చేయవచ్చు. కానీ అతిక్‌నే ఎందుకు టార్గెట్ చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ కిల్లర్స్ వెనుక చాలా పెద్ద వ్యక్తులు ఉన్నారనే ప్రచారం జోరందుకుంది. పైగా నిందితులు వాడిన గన్స్‌పై భారత్‌లో నిషేధం ఉంది. అవి కావాలంటే ఇల్లీగల్ స్మగ్లింగ్ ఒక్కటే మార్గం. అయినా ఒక్కోదానికి తక్కువలో తక్కువ రూ.10 లక్షలు కావాలి. అలాంటి గన్స్ వారికి ఎలా వచ్చాయి. ఎవరు ఇచ్చారు అనేది ఇప్పుడు కీలకంగా మారింది. మరోవైపు తనను చంపేస్తారని అతిక్‌కు ముందే తెలుసని అతని సన్నిహితులు చెబు తున్నారు. పలుమార్లు అతిక్ ఈ విషయాన్ని చెప్పారని, అందుకే గుజరాత్ జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరపాలని ఆయన కోరినట్లు చెబుతున్నారు. అంతేకాదు అతిక్ పలు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతిక్ కుమారుడు అసద్ ను ఎన్‌కౌంటర్‌లో లేపే శాక అతను మనోవేదన చెందినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాను అన్ని విషయాలు పోలీసులకు చెప్పడానికి రెడీ అయ్యానని సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఒకవేళ అతిక్ నోరు విప్పితే చాలా మంది కీలక నేతల పేర్లు బయటకు వస్తాయని ఆ తర్వాత వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందననే భయంతో అతిక్‌ను హత్య చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఏ ఎన్నికలు జరిగిని అవసరం ఉన్నప్పుడు అతిక్‌డబ్బులు అరేంజ్ చేసేవాడని, చాలా మందికీలక నేతలు ఇతని ద్వారా పాకిస్తాన్‌లో ఆస్తులు కొన్నారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎన్నికల కోసం డబ్బులు అవసరం ఉన్నప్పుడు ఆ ఆస్తులను అమ్మి డబ్బును హవాలా ద్వారా దుబాయ్ తరలించి అక్కడినుంచి భారత్‌కు తీసుకొచ్చేవారని ఈ మొత్తం వ్యవహారంలో అతిక్ చాలా కీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. అంతేకాదు కొన్ని సందర్భాల్లో వేరే నేతల కోసం అతిక్ నేరాలు చేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో అతను నోరు విప్పితే ఇబ్బందులు తప్పవని గ్రహించిన కొందరు నేతలు అతక్ మర్డర్‌కు ప్లాన్ వేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ నేతలు కూడా ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల్లో ఉన్నారని వారే అతిక్ మర్డర్‌కు స్కెచ్‌వేసి ఆయుధాలు సమకూర్చి ముగ్గురు కిల్లర్స్‌ను రంగంలోకి దింపారనే టాక్ ఉంది.

అంతేకాదు మర్డర్‌కు కిల్లర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చినట్లు ప్రచారంజరుగుతోంది. అందుకే ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా ఉంది. విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో అతిక్ హత్య కేసులో కీలక నేతల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 100% స్థానికులకే ఉద్యోగాలు
## జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలు

**రాంచి, ఏప్రిల్ 19:** ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరుశాతం స్థానికులకే ఉపాధి కల్పించాలనికోరుతూ జార్ఖండ్‌లోనివివిధ విద్యార్థిసంఘాలు రోడ్డెక్కాయి. రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహించాయి. రాంచి పాట్నా హైవేను స్తంభింపచేసాయి. అలాగే జెంషెడ్‌పూర్‌లోని ఆదిత్యపూర్‌టోల్‌ప్లాజా రోడ్డును కూడా స్తంభింపచేసి వాహన రాకపోకలను నిలిపివేసారు.



అంతకుముందు విద్యార్థులు వర్తకులను షాపులు మూసివేయాలని పట్టు బట్టారు. మోర్హాబండి వెజ్‌మార్కెట్‌ను మొత్తం మూసివేయాలని పట్టుబట్టారు. కొన్నిచోట్ల ధ్వంసంచేసారు. మరికొన్ని చోట్ల అన్నింటినీ పీకిపారేసారు. సిటి డిఎస్‌పి దీపక్‌కుమార్ అప్పటికే ఆప్రాంతానికిచేరుకుని పోలీస్ బలగాలను అల్లరిమూకలను చెదరగొట్టాలని ఆదేశాలు జారీచేయడంతో లాఠిఛార్జిచేసి అందరినీ చెదరగొట్టారు. ఇతర జిల్లాల్లో కూడా విద్యార్థులు బంద్‌కు పిలుపునిచ్చినా సాధారణ జనజీవనం మాత్రం యధావిధిగా కొనసాగింది. భూరికార్డుల ఆధారంగా ఉపాధికల్పన జరగాలని పట్టుబడుతోంది. 60:40నిష్పత్తిని రద్దుచేయాలని, ఉద్యోగాల్లో నూరుశాతం ఉపాధిని స్థానికులకే కేటాయించాలనికోరింది. వివిధ కేటగిరీల్లో 60శాతం ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో సీట్లు స్థానికులకు కేటాయించారు. 40శాతం ఇతర రాష్ట్రాలవారికి కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడురోజులపాటు కొనసాగుతున్ననిరసనల్లో జార్ఖండ్ విద్యార్థి సంఘాల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఘెరావ్ తర్వాత జెఎస్‌ఎస్‌యు టార్చిలైట్లతో ర్యాలీని నిర్వహించింది. జార్ఖండ్ బంద్‌కు సహకరించాలని ముందు రోజు నుంచే ర్యాలీలు నిర్వహించి ప్రజలకు విజ్ఞప్తులుచేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,531, మృతులు 27
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,45,401

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,531 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,45,401కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,50,649మంది కోలుకోగా 63,562మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,190కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,57,293కి చేరగా,80,02,690మంది వరకు కోలుకున్నారు.1,48,485మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,72,539కి చేరింది.

అందులో 67,81,153మంది కోలుకున్నారు.71,705మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,804కి చేరింది.అందులో 40,40,409 మంది కోలుకున్నారు.40,339మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,03,263కి చేరింది.అందులో 35,61,751 మంది కోలుకున్నారు. 38,057 మంది మరణించారు.

# పోలవరంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ ఇతర పనుల నిర్మాణానికి రూ.2.020కోట్లు!

**- పాలనామోదం తెలిపిన జలవనరులశాఖ**

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టులో దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు,ఇతర పనుల కోసం రూ.2.020 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసారు.ఇందుకు ఏపీ జలవనరుల శాఖ పాలనామోదం తెలిపింది.ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ పాలనామోదం ఇచ్చారు.ఇందుకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు అనుమతినిచ్చారు. ఈ మేరకు ఉత్త ర్వులు జారీ అయ్యా యి. ఇదే సంద ర్భంలో పోలవరం కుడి కాల్వపై ఎత్తి పోతల పనులకు రూ.68. 85 కోట్లు కేటా యించారు. భారీ వరదలకు పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రదేశంలో పెద్ద,పెద్ద గుంటలు ఏర్పడ్డాయి.దాంతో ప్రాజెక్టు నిర్మాణం పనులు కొన్ని సాగుతున్నా, ప్రధాన పనులకు ఆటంకం ఏర్పడింది.ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి సాంకేతిక నిపుణుల కమిటీ అక్కడ అధ్యయనం చేసింది.ఈ కమిటీ నివేదికను ఇచ్చింది.ఈ నివేదికను డ్యాం రివ్యూ ప్యానల్ నిర్ణయాలు తీసుకుంది. ఇక్కడ పూర్తిగా డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన అవసరం లేదనే సిఫార్సును పరిగణనలోకి తీసుకుంది.



డయాఫ్రం వాల్ కొత్తగా నిర్మించాల్సిన అవసరం లేదని స్పష్టతకు వచ్చింది.దెబ్బతిన్న డయాఫ్రంవాల్ మేర సమాంతర డయాఫ్రం నిర్మించి ప్రస్తుత డయాఫ్రంతో అనుసంధానం చేయాలనే నిర్ణయానికి వచ్చింది.దీంతో పాటుగా దెబ్బతిన్న మేరకు అవసరమైన మరమ్మతుల కోసం రూ.331.31 కోట్లు అంచనా అవుతుందని అంచనా వేసారు.ఇందుకు సంబంధించిన పనులపై డాక్యుమెంట్లును జ్యూడిషియల్ ప్రివ్యూకు పంపారు.ఇక పోలవరం ప్రాజెక్టు దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు, ఇతర పనుల కోసం ప్రధాన డ్యాం నిర్మించే మొదటి గ్యాప్‌లో కోత పడ్డ చోట ఇసుకను నింపేందుకు రూ.46.66 కోట్లు అంచనా వేసారు.ఆ ప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్ ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.97.87 కోట్లు, ప్రధాన డ్యాం రెండో గ్యాప్‌లో కోతపడ్డ చోట ఇసుక నింపేందుకు రూ.156,85 కోట్లు,ఇసుక సాంద్రత పెంచే పనులకు రూ.392.21కోట్లు, ఇతర చోట్ల ఇసుక నింపేందుకు రూ.56.96 కోట్లు,ఇతర చోట్ల ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.213.30 కోట్లు,డయాఫ్రం వాల్ పనులకు రూ.331.37 కోట్లు, ప్రధాన గ్యాప్2లో నీటిని ఎత్తిపోసేందుకు రూ.127.91 కోట్లు, గ్యాప్2లో పంపింగ్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.149కోట్లు, ఇతర చిన్న పనులకు రూ.55.67 కోట్లు అంచనా వేసారు. పోలవరం కుడి కాలువపై పెదవేగి మండలం జగన్నాధపురం వద్ద ఎత్తిపోతల పనులకు రూ.68.85కోట్లుతో పనులు చేపట్టేందుకు పాలనామోదం లభించింది.

# పైరసీ కట్టడి చట్టం సవరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** సినిమా పైరసీని అరికట్టేదిశగా కేంద్రం కీలక అడుగులువేసింది. ఇంటర్నెట్‌లో పైరేటెడ్ కంటెంట్‌ను అడ్డుకునేందుకు కొత్తగా సినిమాటోగ్రఫీ సవరణ బిల్లు 2023ను తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర కేబినెట్ బుధవారం తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని నేతృత్వంలోజరిగిన కేంద్ర కేబినెట్‌సమావేశం ఆమోదించినట్లు కేంద్ర సమాచార ప్రసారశాఖలమంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. తదుపరి సమావేశాల్లో ఈ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యు, ఎ, యుఎ పేరిట వయసుల వారీ సినిమా వర్గీకరణ విధానాన్ని మార్చనున్నట్లు ఠాకూర్ తెలిపారు. సవరణ బిల్లును తీసుకువచ్చే ముందు భాగస్వామ్య పక్షాలతో విస్తృత స్థాయిలో సంప్రదింపులునిర్వహించినట్లు ఠాకూర్ వెల్లడించారు. పరిశ్రమ కోరుకుంటున్నవన్నీ ఈ బిల్లులో ఉన్నాయి. వారి అంచనాలకు అనుగుణంగా ఈ బిల్లు ఉంటుంది. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ ఈ బిల్లు సంతృప్తిపరుస్తుందని ఠాకూర్‌చెప్పారు. పైరసీ పరంగా వచ్చిన డిమాండ్లకు అనుగుణంగా బిల్లులో కొన్ని నిబంధనలు పొందుపరిచినట్లు మంత్రి వివరించారు. వయసులవారీ వర్గీకరణ విధానంతోపాటుప్రస్తుత చట్టంలోని అవసరమైన మార్పులుచేసామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ విధానాలకు అను గుణంగా ఈ బిల్లు ఉంటుందన్నారు. బిల్లుకు సంబంధించి అంతకుమించిన విషయాలేవీ ఠాకూర్ వెల్లడించలేదు.

# దేశంలోనే తెలంగాణ పోలీసులు నం.1

● ఫ్రెండ్లీపోలీస్ శాంతి భద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీసులు ● రాష్ట్ర ప్రజలకు పోలీస్ శాఖ మెరుగైన సేవలందించాలి ● షీ టీం భరోసా సెంటర్లతో మహిళలకు భద్రత ● రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వెల్లడి



చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతనభవనాన్ని ప్రారంభించిన హోంమంత్రి అలీ, ఎంపి రంజిత్‌రెడ్డి తదితరులు

**చేవెళ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే నంబర్ 1గా ఉన్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అత్యాధునికపోలీస్ భవనంను చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, వాణీదేవి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పోలీస్ హౌసింగ్ చైర్మన్ దామోదర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జడ్పీ చైర్మన్ తీగల అనితారెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి అలీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. సిఎం కెసిఆర్ కృషితో శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు శాఖ నడుంబిగించిందన్నారు. రాష్ట్రంలో ఐటీ, సైబర్ నేరాలను అరికట్టుతున్నారన్నారు. ఎప్పుడు లేని విధంగా 33 శాతం మహిళ సిబ్బంది పోస్టులను భర్తీ చేశామన్నారు. నియోజకవర్గంలోని కొన్ని మండలంలో పోలీస్ స్టేషన్లకు సంబంధించిన సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ కమిట్మెంట్‌తో పనిచేస్తుందని, నగరంలోని నలుమూలల ఎం జరుగుతుందో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిలబడి మానిటరింగ్ చేసే స్థాయికి తెలంగాణ పోలీస్ ఎదిగిందన్నారు. గత 8 సంవత్సరాలుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ మంచిగా పనిచేస్తుందన్నారు. నగరంలో 7 లక్షల సీసీ కెమెరాలతో నిఘాతో కమాండ్ కంట్రోల్‌లో నిలబడి గల్లీలో ఎం జరుగుతుందో తెలుసుకుంటున్నామన్నారు. దేశంలో ఉన్న అన్ని సీసి కెమెరాలల్లో కేవలం నగరంలో మాత్రమే 65 శాతం సిసి కెమెరాలు న్నాయన్నారు. తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీస్ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ లా అర్డర్‌కు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. పోలీసులకు అత్యధిక నిధులు కేటాయించారు. ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడ పెట్టుబడులు ఎక్కువగా వస్తాయన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 ఫోన్ చేసిన వెంటనే తక్షణమే పోలీసులు స్పందిస్తామన్నారు. చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌ను అత్యాధునిక హంగులతో నిర్మించామన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ళలో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని, పోలీసులు మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. సైబరాబాద్ పరిధిలోని మొయినాబాద్, శంకర్‌పల్లిలల్లో పునరుద్ధరణతో పాటు పోలీస్ క్వార్టర్‌లు నూతనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, వాణీదేవి, జడ్పీ చైర్మన్ అనితారెడ్డి, తెలంగాణ పోలీస్ హౌసింగ్ చైర్మన్ దామోదర్, ఎంపిపి విజయలక్ష్మి, జడ్పీటీసి మాలతి, ఎంపిటీసిలు వసంతం,రాములు, సర్పంచ్ శైలజ, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జాయింట్ కమిషనర్ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సిపి నారాయణ నాయక్, రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఏడిసిపి సాధనరష్మి పెరుమాళ్, నార్సింగ్ ఎసిపి రమణ, రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ నాయుడు , చేవెళ్ల ఎసిపి ప్రభాకర్, సిఐ వెంకటేశ్వర్లు, నార్సింగ్ సిఐ శివకుమార్, షాబాద్ సిఐ గురవయ్య, మొయినాబాద్ సిఐ లక్ష్మిరెడ్డి, శంకర్‌పల్లి సిఐ ప్రసన్నకుమార్, ఎస్ఐలు ఖయ్యుం, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయురాలు మృతి



పద్మలత(ఫైల్)

**చౌటకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పద్మలత బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. బుధవారం యధావిధిగా విధులకు హాజరైన ఉపాధ్యాయురాలు పద్మలత పాఠశాలలో పనిచేస్తున్న తరుణంలో గుండెనొప్పి రావడంతో ఆమెను జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అస్పత్రిలో చికిత్స పొందుతూ పద్మలత తిరిగిరాని లోకాలకు వెళ్లినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గత 5 సంవత్సరాలుగా చౌటకూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పద్మలత గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుసుకున్న గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశంలో 11 అంశాలకు ఆమోదం

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 11 అంశాలకు 11 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్ ప్రియాంక ఆలా, ఈఎన్‌సి జియాఉద్దీన్, ప్రాజెక్ట సిఈ దేవానంద్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్, అదనపు కమిషనర్‌లు జయరాజ్‌కెనడీ, సరోజ, విజయలక్ష్మి, కృష్ణ,అదనపు సిసిపి శ్రీనివాస్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి,జోనల్ కమిషనర్లు రవికిరణ్, మమత, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, సెక్రటరీ లక్ష్మి, సిఈ కిషన్‌లు పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతిసాయిజెన్ శేఖర్, సయ్యద్ మిర్జా, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తదర్, రషీద్ ఫరాజుద్దిన్, వనం సగీత, సతీష్‌బాబు, జితేంద్రనాథ్, మహేశ్వరిలు పాల్గొన్నారు. -ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఫిబ్రవరి మాసం రశీదులు, ఖర్చుల వివరాల సమర్పించిన నివేదిక ఆమోదం - మన్సురాబాద్ సహారా కాంపౌండ్ వాల్ కల్వర్టు నుంచి జిఎస్ఐ రోడ్డు కల్వర్టు డబుల్ బెడ్ రూం అపార్టు మెంట్ దగ్గర రూ.600లక్షలతో చేపట్టిన వదర నీటి బాక్స్ డ్రైనేజీకి టెండర్లకు పరిపాలనపరమైన అనుమతి

- శేరలింగంపల్లి నల్లగండ్లలో సర్వేనెంబరు 442,443,444లలో హుడా లేఅవుట్‌లో 40 ఫీట్ల రోడ్డు వేసేందుకు శాలిన, ఇతర విజ్ఞాపనలకు ఆమోదం
- ఖైతరాబాద్ జోన్‌లో బహిరంగ ప్రదేశాలలో రూ.41 కోట్లతో 14 థీమ్ పార్కులను అభివృద్ధికి ఆమోదం - ఫలకునుమా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రూ.595లక్షలో పెవిలియన్, ఇండోర్ స్పోర్ట్ భవనాలకు పరిపాలన పరమైన అనుమతి - సిహెచ్ కల్పన, ఇతరుల విన్నపం మేరకు కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల పేట్ బషీర్‌బాగ్ ఏరనఖపటుచేసిన దండిముడి ఎన్‌క్లేవ్‌లో అంతర్గత రోడ్డు విస్తరణకు ఆమోదం - గాజుల రామారం గ్రామంలో చింతల్ చెరువు డ్రైనేజీ మళ్లింపు రూ.223 లక్షల అంచనా వ్యవయంతో చేపట్టేపనులకు షార్ట్ టెండర్లకు పరిపాలన పరమైన అనుమతులు - కుత్బుల్లాపూర్ మండలంలోని గాజుల రామారం గ్రామం మద్దెల కుంట చెరువు రూ.215లక్షల అంచనా వ్యయంతో డ్రైనేజీ మళ్లింపుకు షార్ట్‌టెండర్లకు అనుమతి - కుత్బుల్లాపూర్ మండలం లాల్‌సాబ్‌గూడ రామన్న చెరువు డ్రైనేజీ మళ్లింపు కోసం రూ.277 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు షార్ట్ టెండర్‌కు పరిపాలన పరమైన అనుమతి - గాజులరామారం గ్రామంలోని బండ చెరువు నడ్రైనేజీ మళ్లింపు కోసం రూ.236.00లక్షల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు షార్ట్ టెండర్‌లకు పరిపాలన పరమైన అనుమతులు - శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి గ్రామంలో పికాక్ లేక్ మురుగు మళ్లింపు లైన్ నిర్మాణం కోసం రూ.296 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు పరిపాలన పరమైన అనుమతులకు కమిటీ ఆమోదం.

# ములుగు జిల్లాలో వెలుగు చూసిన మరో కుంభకోణం



### ములుగు, మంగపేట మండలాల్లో సిఎంఆర్ అక్రమాలు

### రెండు మిల్లులు కలిపి రూ.18 కోట్ల కుంభకోణం

### వడ్లు అమ్ముకున్న ఇద్దరు రైస్ మిల్ యజమానులు

### క్రిమినల్ చర్యలకు, రెవెన్యూ యాక్టుకు సిద్ధమైన ములుగు జిల్లా సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు

**ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో కొంత మంది రైస్ మిల్లుల యజమానులు పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏకంగా కోట్లాది రూపాయల విలువ చేసే వడ్లను ఆడించి బియ్యం అక్రమంగా అమ్ముకొని ప్రభుత్వ సొమ్మును కాజేసి సొమ్ముచేసుకుంటున్నారు. ములుగు జిల్లా కేంద్రంతో పాటు మంగపేట మండలంలోని బోరు నర్సాపూర్ గ్రామానికి చెందిన రైస్ మిల్లు యజమానులు 2019-20 రబీ సీజన్‌కు చెందిన వడ్లు డ్యామేజ్ అయ్యాయనే కుంటి సాకుతో వడ్లను వక్ర మార్గంలో అమ్ముకున్నారు. రెండుమిల్లులు కలిపి మొత్తం సుమారు రూ. 18కోట్ల స్కాం జరిగినట్లు అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది. ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లు సుమారు రూ. 10 కోట్లు కాగా, మంగపేట మండలంలోని బోరు నర్సాపూర్ గ్రామానికి చెందిన శ్రీ దుర్గా రైస్ మిల్లులో రూ. 5 కోట్ల 90 లక్షల విలువచేసే ధాన్యం అమ్ముకున్నారు. 2019-20 రబీ సీజన్‌కు గాను శ్రీదుర్గా రైస్ మిల్లుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి 3 వేల 66 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. ఈ ధాన్యం ఆడించి 2 వేల 83 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా కేవలం 699 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ప్రభుత్వానికి ఇచ్చారు. ఇంకా 1384 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. ఈ బియ్యం విలువ రూ. 5కోట్ల 90 లక్షల 76 వేలు ఉంటుంది. ప్రస్తుతం అప్పటి నుండి మిత్తితో కలిపి రూ. 7 కోట్ల 26 లక్షలు బకాయి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఆలస్యంగా విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు మిల్లులను తనిఖీ చేసి వడ్లు అమ్ముకున్నది వాస్తవమేనని చర్యలకు పూనుకున్నారు. సదరు మిల్లు యజమానికి సివిల్ సప్లై అధికారులు గతంలో నోటీసులు ఇవ్వడంతో కొన్ని బియ్యం ఇచ్చారు. మిగతావి ఇవ్వకుండా జాప్యం చేయడం, ప్రభుత్వం ఇచ్చిన నిర్దేశిత సమయం పూర్తి కావడంతో మళ్లీ నోటీసులు ఇచ్చి క్రిమినల్ చర్యలకు తీసుకునేందుకు సంబంధిత అధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. బియ్యం ఇవ్వాలని, లేనట్లయితే ధాన్యం నిల్వలలను చూపించాలని సివిల్ సప్లై అధికారులు గతంలో కూడా నోటీసులు ఇచ్చారు. ఇలాంటి రైస్ మిలర్లు ధాన్యం ఆడించి సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి మార్చి 31 లోగా ఇవ్వాల్సి ఉండగా వారు చేతులెత్తివేయడం జరిగింది. గత రెండు నెలలుగా శ్రీ దుర్గా రైస్ మిల్లు మూసి ఉండటం, మిల్లు యజమాని అబ్‌స్కాండ్ కావడంతో అధికారులు నోటీసులు ఇవ్వడంలో ఇబ్బంది పడుతున్నారు. సిఎంఆర్ ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అప్పటి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే సదరు మిల్లు యజమానులు వడ్లను అమ్ముకొని అక్రమాలకు పాల్పడ్డారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉంటే ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లులో కూడా సుమారు 10 కోట్ల విలువచేసే ధాన్యం అమ్ముకున్నట్లు అధికారులు ధృవీకరించారు. ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై అధికారుల విన్నపం మేరకు సాయి సహస్ర రైస్ మిల్లు పై రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకునేందుకు ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి సిద్ధమయ్యారు. గతంలో నిబంధనల మేరకు మిల్లు యజమానికి నోటీసులు అందజేశారు. ప్రస్తుతం ఆర్.ఆర్ యాక్ట్ ఫైనల్ స్టేజ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. వారం రోజుల్లో ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిని చెల్లించకపోతే మిల్లును సీజ్ చేస్తామని ములుగు తహసీల్దార్ తెలిపారు.

## గార్డెన్ ఫెస్టివల్‌లో జిహెచ్ఎంసికి 19 అవార్డులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నగరంలో నిర్వహించిన 7వ గార్డెన్ ఫెస్టివల్, మొదటి అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్-2023లో జిహెచ్ఎంసికి 19 అవార్డులు వరించినట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ జిహెచ్ఎంసికి 19 అవార్డులు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ అవార్డులు వచ్చేందుకు ప్రజలు, అధికారులు సహకరించినందుకు అభినందనలు తెలిపారు. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ గార్డెన్ ఫెస్టివల్‌ను ఏప్రిల్ 15న నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించారన్నారు. ఈఫెస్టివల్‌లో జిహెచ్ఎంసి అర్బన్ బయోడైవర్సిటీ గార్డెన్ నిర్వహణలో ఎల్‌బినగర్ జోన్‌కు 14 అవార్డులు, కుకట్‌పల్లి జోన్‌కు3అవార్డులు, ఖైరతాబాద్ జోన్‌కి రెండు అవార్డులు లభించాయన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ సంబందిత మేనేజర్లకు మొదటి బహుమతి గోల్డెన్‌గార్డెన్ అవార్డు, ద్వితీయ బహుమతి సిల్వర్ గార్డెన్ అవార్డులు అందజేశారు. ఈ సంద్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటు వంటి ఫెస్టివల్ లలో జిహెచ్ఎంసి పూర్తిస్తాయిలో పాల్గొంటుందన్నారు. గార్డెన్‌ల అభివృద్ధి ద్వారా నగరంలో సేదతీరడానికి ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యుబిడిఅదనపు కమిషనర్ కృష్ణ, ఖైరతాబాద్ జోన్ డైరక్టర్ శ్రీనివాసరావు, ఎల్‌బినగర్‌జోన్ డిప్యూటీ డైరక్టర్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## 25 నుంచి సమ్మర్ కోచింగ్ క్యాంపులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరిధిలో ఈనెల 25వ తేది నుంచి మే 31వ తేది వరకు 37 రోజుల పాటు సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులలో 44 రకాల క్రీడలలో శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఆరు సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలకు జిహెచ్ఎంసి పరిధిలో వివిధ ప్లే గ్రౌండ్‌లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు జిహెచ్ఎంసి వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. స్పెషల్ సమ్మర్ కోచింగ్‌లలో భాగంగా వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు అందులో స్పోర్ట్ క్విజ్, ఇంటర్ సెంటర్ టోర్నమెంట్, జాతీయ, అంతర్జాతీయ ప్లేయర్స్‌తో ముఖాముః, క్రీడలపై స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆటల నియమ, నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 25న ఉదయం 8గంటలకు విక్టరీ ప్లే గ్రౌండ్, 26న కులికుతుబ్ షా, 27న మారెడ్‌పల్లి ప్లేగ్రౌండ్, 28న కుకట్‌పల్లి, పిజెఆర్ చందానగర్ స్పోర్ట్ కాంప్లెక్స్, 29న ఉప్పల్ స్టేడియంలలో సమ్మర్ కోచింగ్‌లు ప్రారంభం అవుతాయని మేయర్ తెలిపారు.



## వైటిడిఏ పరిధిని మరింత విస్తరించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రస్తుతం యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ ఏరియా పరిధిని మరింత విస్తరించి, స్వీయ ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. బుధవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో యాదాద్రి ఆలయన అభివృద్ధి అథారిటీ, శిల్పారామాల అభివృద్ధిలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వైటిడిఏ పరిధిలో కేవలం ఏడు గ్రామాలే ఉన్నందున, ఈపరిధిని మరింత విస్తరించాలని, ఇందుకు గానూ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. దేవస్థాన పరిసర ప్రాంతాలను, గ్రామాలను అభివృద్ధి పరిచి స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు. యాదాద్రి దేవస్థానం నిర్మాణం అద్భుతంగా ఉందని, ముందు ముందు తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా రూపొందుంతుందని సిఎస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సమావేశంలో దేవస్థానం సంబంధించిన ఆడిట్ నివేదికలను, శిల్పారామాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, వైటిడిఏ విసి, సిఈఓ కిషన్‌రావు, యాదాద్రి దేవస్థానం ఈఓ గీత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# త్వరలో ఐఏఎస్‌ల బదిలీలు!

### ఐఎఎస్ హోదా వచ్చినా పాత స్థానాలకే పరిమితం

### పలువురికి మూడు నాలుగు అదనపు బాధ్యతలు

### కేంద్ర సర్వీసుల్లోకి మరికొందరు

### మరోసారి తెరముందుకు బదలీల కసరత్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో ఐఏఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. రాష్ట్రంలో పలుమార్లు ఐఏఎస్‌ల బదిలీలు జరుగుతాయని లీకులు ఇచ్చినా, అని వార్య కారణాలతో అవి నిలిచిపోయాయి. అయిఏ ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు అనివార్యం కానున్నాయి. కొన్ని జిల్లాల కలెక్టర్లుతో సహా సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మరోసారి లీకులు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గతంలోనే పలుమార్లు ఐఏఎస్ అధికారుల బదిలీ అంశంపై ప్రతిపాదనలు జరిగాయి. ఇటీవల కాలంలో 10 మంది అధికారులకు ఐఏఎస్ హోదా వచ్చినప్పటికీ వారు పాత విధుల్లోనే కొనసాగుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్పు సమయంలో కొంత మంది అధికారులను బదిలీ చేసింది. ఇదే సమయంలో పలువురు జిల్లా కలెక్టర్లను కూడా బదిలీ చేయడం జరిగింది. అయితే కొన్ని జిల్లాలకు మాత్రం ఇంకా పూర్తి స్థాయి కలెక్టర్లు లేకపోవడంతో వాటికి ఇన్‌చార్జిలే దిక్కవుతున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో పలు రాష్ట్ర స్థాయి పోస్టుకు పూర్తి స్థాయి అధికారులు లేరు. రాష్ట్రంలో కీలకమైన అటవీ, గనులు తదితర శాఖలకు పూర్తి స్థాయిలో కార్యదర్శులు లేరు. కొందరు అధికారులకు అయితే మూడు, నాలుగు విభాగాలకు సంబంధించి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వివిధ కారణాలతో మరి కొందరు కేంద్ర సర్వీసులకు వెళుతున్నారు. వీటన్నింటి దృష్ట్యా ఐఏఎస్ అధికారుల బదిలీ అంశం మరోమారు చర్చనీయాంశమైంది. కాగా ఈ బదిలీలకు సంబంధించి ఇప్పటికే కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఒకే చోట మూడేళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి బదిలీలు తప్ప పరిస్థితి కన్పిస్తోంది. దాదాపు 30 మంది ఐఏఎస్‌ల వరకూ బదిలీలు ఉండనున్నాయి. ఈ బదిలీల్లో ప్రధానంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఐఏఎస్‌ల బదిలీలను చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యలను నిర్వర్తిస్తున్నారు. వీటన్నింటికి పూర్తిస్థాయిలో అధికారులను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఐఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది.

# హైదరాబాద్‌లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు

### నాగార్జునసాగర్ ప్రాజెక్టులో సరిపడా నీరు: స్పష్టం చేసిన జలమండలి అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర ప్రజలకు ఈ వేసవిలో తాగునీటి అవసరాలకు సరిపడానిల్వలు ఉన్నాయని, నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. ప్రధాన జలాశయాలైన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటి నిల్వలు లేవని చేస్తున్న ప్రచారం అసత్యం అన్నారు. నగర వాసులకు తాగునీటి అవసరాల కోసం జలమండలి నాగార్జునసాగర్ జలాశయం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి 1,2,3 దశలలో రోజుకు 270 ఎంజిడిల నీటిని తరలిస్తుందని, నెలకు 1.38 టిఎంసిల నీటిని సరఫరా చేస్తుందన్నారు. బుధవారం నాగార్జున సాగర్ నీటి నిల్వసామర్థ్యం 157.61 టిఎంసిలు, 524.50 అడుగులు, గతయేడాది 188.95 టిఎంసంలు, 540.30 అడుగులుఅన్నారు. సాధారణంగా రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీ 25.941 టిఎంసిలు, 510అడుగులు నీరు ఉన్నంత వరకు వాడుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. అదేవిధంగా నీటి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారని, 270 ఎంజిడిల నీటి సరఫరా చేయడానికి ఎలాంటి ఆటంకాలు ఉం దవన్నారు. ఆగస్టు చివరి నాటికి కావాల్సిన నీటిని అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, నీటి పారుదల శాఖ అధికారులు హామి ఇచ్చినట్లు, నగర ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావోద్దని జలమండలి అధికారులు పేర్కొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి బోర్డు రద్దుకు రాష్ట్రపతికి సిఫార్సు చేయండి

### గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను కోరిన వైఎస్ షర్మిల



**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌పి బోర్డు రద్దుకు ఆర్టికల్ 317 ప్రకారం రాష్ట్రపతి సిఫార్సు చేయాలని కొత్తబోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గవర్నర్‌ను తమిళి సై సౌందర్‌రాజన్‌ను కోరారు. ఈ మేరకు గవర్నర్‌కు బహిరంగ లేఖ రాశారు. దేశంలో ఒక కమిషన్‌లో జరిగిన అతిపెద్ద స్కాం అన్నారు. సంతలో సరుకులు అమ్మినట్లుగా కీలకమైన పరీక్ష పేపర్లు అమ్మి 30లక్షల మంది జీవితాలతో చెలగాటం ఆడారు. ఈ పేపర్ లీకుల వెనుక బోర్డు చైర్మన్, మెంబర్లు, ఉద్యోగులు నుంచి రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రుల వరకు హస్తం ఉందన్నారు. ప్రభుత్వం పెద్దల ప్రోద్బలం లేకుండా ఇలా జరగడం అసాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిఎస్‌పిఎస్‌సి పూర్తి విశ్వనీయతను కోల్పోయిందన్నారు. స్వయంగా ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ఆ ఇద్దరి వ్యక్తులే పేపర్ లీక్ చేశారని జడ్జిమెంట్ కూడా ఇచ్చేశారన్నారు. దర్యాప్తుకు ముందే దోషులను ఎవరనేది తేల్చేశారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 317 ప్రకారం రద్దు విషయమైన రాష్ట్రపతికి సిఫారసు చేయాలన్నారు.

**నేడు ఇంద్రవెల్లికి వైఎస్ షర్మిల:** వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం ఇంద్రవెల్లికి వెళ్లనున్నారు. ఇంద్రవెల్లికి అమర వీరుల స్థూపానికి మధ్యాహ్నం 12గంటలకు నివాళులు అర్పించనున్నారు.

**లోటస్‌పాండ్‌లో విజయమ్మ జన్మదిన వేడుకలు:** లోటస్‌పాండ్‌లో వైఎస్ విజయలక్ష్మి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఆగమ పరీక్షల ఫలితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** అర్చక(ఆగమ) పరీక్షల ఫలితాలను గురువారం వెల్లడించనున్నట్లు దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ యేడాది దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చక పరీక్షలను జనవరి 6,7 తేదీలలో పరీక్షలను నిర్వహించారు. ఈ ఫలితాలను ఈనెల 20వ తేదిన వెల్లడించనున్నట్లు తెలిపారు. ఫలితాలను తెలంగాణ అర్చక ఎగ్జామ్.ఓఆర్‌జి/ఎడోమెంట్.టిఎస్.ఎన్‌ఐసి.ఇన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు.


# బిసి కులగణన చేయాలి.. బిసి క్రిమిలేయర్ ఎత్తేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** బిసి కులగణన చేయాలని, బిసిలకు సంబంధించి క్రిమిలేయర్‌ను ఎత్తేయాలని తాము ఎన్నిసార్లు ప్రధాని మోడికి కోరినా స్పందించడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న బిసిలల ఇదే డిమాండ్ ఉన్నప్పటికి మోడి పట్టించుకోవడం లేదన్నారు. అధికారంలోకి రాగానే బిసి జనగణన జరుపు తామని, రిజర్వేషన్‌లు పెంచుతామని రాహుల్‌గాంధీ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. ఇది రాహుల్‌గాంధీ తీసుకున్న ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన ఈ హామిని గ్రామ గ్రామానికి తీసుకుని వెళ్లాలన్నారు. గాంధీ కుటుంబం ఇచ్చిన మాటలు కట్టుబడి ఉంటుందన్నారు. మాట ఇచ్చి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. మోడి ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామి అమలు చేయడంలేదన్నారు. ఈనెల 25న అందరూ బిసి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

రాహుల్‌గాంధీ ఇచ్చిన ఈ హామిపై అందరం దన్యవాదాలుచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వరంగల్ లో బిసిగర్జన పెట్టిన తరువాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బిసి లకు పార్టీలకు దగ్గర చేసుకునే ఎజెండా తీసుకోవాల న్నారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ మరోసారి బిసి గర్జన సభ ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వస్తేనే బిసిల అభ్యున్నతికి సాధ్యం అన్నారు.

## కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ కాంపెయినర్‌గా రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నిక లలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపి అజారుద్దీన్ పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీ 40 మందితో నియమించిన స్టార్ క్యాంపెయినర్ జాబితాను విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియగాంధీ, రాహుల్‌గాంధీతో పాటు తెలంగాణనుంచి టిపిసిసి అధ్య క్షులు రేవంత్‌రెడ్డి, అజారుద్దీన్ స్టార్ కాంపేయినర్‌గా ప్రచారం నిర్వహించనున్నారు. ఈమేరకు పార్టీ జనరల్ సెక్రటరీ ముఖుల్‌వాసిక్ ఆదేశాలు ఇచ్చారు.

## లక్ష ఎకరాల భూములు అన్యాక్రాంతం

### ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో లక్షఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఏఐసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదం డరెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అరాచకాలు జరుగుతున్నాయన్నారు. భూదాన్ భూములు అన్యాక్రమం అవుతున్నాయన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం హయాంలో భూదాన్ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడామని, అయితే కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత భూదాన్ బోర్డును రద్దుచేసి ఆ భూము లను అమ్ముకుంటుందన్నారు. మోడిఎలా అంబానీ, ఆదానీలకు ప్రభుత్వ సొమ్ములను అప్పజెప్పుతున్నారో సిఎం కెసిఆర్ సైతం అదే విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. బండి సంజయ్, బిజెపి నేతలు చెప్పే మాటలకు విలు వలేదన్నారు. కెసిఆర్ సర్కారు అవినీతిపై ఆరోపణలు చేస్తున్న బిజెపినేతలు, కేంద్రంలో అదికారంలో ఉండి కూడా చర్యలు తీసుకోవం లేదన్నారు .కేంద్రం ఐటిఐఆర్ ఇవ్వడం లేదని మంత్రి కెటిఆర్ ఇప్పుడు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పగటివేశగాళ్లు మాటాడినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందనే పగటి కలలుకంటున్నారన్నారు.

# చేవెళ్ల సభకు అమిత్‌షా

>> కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తరుణ్‌చుగ్, మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కార్యదర్శి ఉమారాణి, అధికార ప్రతినిధి ఎన్వీ సుభాక్‌లతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఒక అబద్దాన్ని పదేపదే ప్రచారం చేస్తే అదే నిజమని నమ్మేలే చేసినోడు కెసిఆర్ అన్నారు. గోబెల్స్‌ను మించి అబద్దాల కోరు అన్నారు. రాష్ట్రంలో ఎండాకాలమొస్తే మంచి నీళ్ల అలమటించే రోజులు పోయాయి, మిషన్ భగీరథ నీళ్లే సమాధానం ఇస్తాయన్నారు. కానీ ఏమైందని ప్రశ్నించారు. నీళ్ల అందక జనం అల్లాడుతుంటే నడి ఎండలో కిలోమీటర్ల కొద్ది నడిచి వ్యవసాయ బోర్ల వద్దకు పోయి నీళ్లు పట్టుకొచ్చుకుంటున్నారన్నారు.

మిషన్ భగీరథ పేరుతో రూ.40వేలు కోట్లు ఖర్చుపెట్టారని, సగటున ఒక్కో ఇంటికి రూ.60వేల రూపాయల ఖర్చుచేసినా నీళ్లు రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ జల్‌జీవన్ మిషన్ కింద ఒక్కో ఇంటికి రూ.16వేలు ఖర్చు చేస్తుందన్నారు. అంటే ఒక్కో ఇంటికి రూ.44వేలు రూపాయల కమిషన్ తీసుకున్నారన్నారు. మిషన్ భగీరథ పెద్ద స్కాం అన్నారు. పైపులు ఉన్న చోట్ల నీళ్లు రావు, నీళ్లున్న చోట పైపుల ఉండవన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిఎం కెసిఆర్ స్పందించం లేదన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల కంటే రాజకీయాలు ముఖ్యమా అంటూ ప్రశ్నించారు. ఓరుగల్లు పోరుగడ్డపై బిజెపి నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. అయినా సిఎంకు బుద్ది రాలేదన్నారు. అందుకే అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కెసిఆర్‌ను కొడుకును బర్తరఫ్ చేయాలని, నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న పాలమూరు కేంద్రంలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించబోతున్నామన్నారు. సిట్ మీద నమ్మకం లేదని, సిట్టింగ్ జడ్జిపైనే నమ్మకం ఉందని, అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

పార్లమెంటు ప్రవాసీ యోజనలో భాగంగా ఈనెల 23న కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేవెళ్లకు వస్తున్నారని, ఆ రోజు సాయంత్రం 5గంటలకు పార్లమెంటుకు సంబంధించిన బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాన్సువాడకు చెందిన నేతలు చేరడం సంతోషకరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ రోజ్‌గారీ మేళా పేరుతో యేడాదిలో 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామి ఇచ్చిందని ఇప్పటి వరకు 2.16లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేస్తామన్నారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగడం లేదన్నారు. టిఎస్‌పిఎస్‌సి స్కాంపై ఎందుకు కెసిఆర్ స్పందించడం లేదన్నారు.

కోర్ కమిటీ సమావేశంలో అనేక అంశాలను చర్చించామని, కేంద్ర పథకాలను ప్రజ్లోకి ఎలా తీసుకుని వెళ్లాలన్న అంశాలపై చర్చించినట్లు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ, బిజెపి సంస్థాగతంగా ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అందరి సూచనల మేరకు పార్టీని ముందుకు తీసుకుని వెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. బండి సంజయ్ బూతులు మాట్లాడారన్న మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. తాను ఎప్పుడైనా బూతులు మాట్లాడాని, నా గురువు కెసిఆర్ కదాఅన్నారు. నేను బూతుల మాట్లాడితే కెసిఆర్ మాట్లాడినట్లే, బూతుల సంగతి తరువాత అగ్గిపెట్టే సంగతేమైందో ఆ మంత్రి సమధానం చెప్పాలన్నారు. ఆయన నోరు తెరిస్తే అన్ని అబద్దాలేనని, ప్రజలను తప్పుదోవ పట్టించమే ఆయన పని అన్నారు.

రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదు, రాజ్యాంగం లేదు, నయా నిజాం పాలన కొనసాగుతుందన్నారు. కెసిఆర్ కుటుంబం రాజ్యాంగం కంటే తామే పెద్ద అని భావిస్తూ పాలన కొనసాగిస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనకు చరమగీత పాడాలన్నారు. టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీతో 30లక్షల మంది నిరుద్యోగ భవిష్యత్తు ఆందోళనలో ఉంటే కెసిఆర్ స్పందించడం లేదన్నారు. వారి పక్షాన బండి సంజయ్ ఆధ్వర్యంలో కెటిఆర్‌ను బర్తరఫ్ చేసే వరకు నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. దేశంలోమోడి నాయకత్వంలో నీతివంతమైన పాలన కొనసాగుతుంటే కెసిఆర్, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, మమతబెనర్జీ, నితీష్‌తో కలిసి లంగడి సర్కార్‌ను ఏర్పాటు ఏర్పాటు చేయాలని చూస్తున్నారన్నారు. కెసిఆర్ నవంబర్‌లో తెలంగాణ రిటైర్డ్ కాబోతున్నారన్నారు. తన భవిష్యత్తు కోసం ఢిల్లీలో కెసిఆర్ కాంగ్రెస్‌అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో చేతులు కలిసి పనిచేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి మాత్రం తెలంగాణలో చేసేదేముంది? అన్నారు. అతి త్వరలోనే రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్ష పదవులను వదిలేసుకోవడానికి సిద్దంగా ఉంక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ గత రెండు ఎన్నికల్లోనూ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్‌ఎస్‌లో చేరి ప్రజా తీర్పును వంచిచారు. ఆ పార్టీకి నీతి, రీతిలేదు, బిజెపి పార్టీకి నీతితో పాటు సమర్ధవంతమైన నేత ఉన్నారన్నారు. సిద్దాంతంతోపాటు విజన్ కలిగినపార్టీ, డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఏర్పాటుద్వారా తెలంగాణలోనూ నీతివంతమైన పాలన అందిస్తామన్నారు.

# ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు చురుకుగా ఏర్పాట్లు

## ఎపి విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) :** మే నెల 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, అందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం మంత్రి బొత్స పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్‌తో కలసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జట్టికు కూడా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. శంకుస్థాపన అనంతరం బహి రంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని, అందుకు అనువైన వేదికను రెండు రోజుల్లో గుర్తిం చాలని జిల్లా పరిషత్ చైర్మన్‌కు, శాసన సభ్యులకు సూచించారు. శంకు స్థాపనకు అవసరమగు శిలాఫ లకం ఏర్పాటుకు, వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లను గావించాలన్నారు. విఐపిల వాహనాలకు, అధికారులకు, సాధారణ ప్రజలకు బహిరంగ సమావేశానికి వేర్వేరు రూట్లు ఉండే స్థలాన్ని గుర్తించాలన్నారు. వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియం త్రణలో ఉండేలా చూడాలని, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీకు సూచించారు. శంకుస్థాపన జరిగే నాటికి ఆర్ అండ్ ఆర్‌లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని జెసి మయూర్ అశోక్‌కు సూచించారు.

అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా చూడాలని ఆర్‌డిఓ సూర్యకళకు ఆదేశించారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మంత్రి మీడి యాతో మాట్లాడుతూ జూన్ నెలలో సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమా వేశంలో జి.ఎం.ఆర్.ప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్‌ఈ విజయశ్రీ, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ గుప్తా, ఈఈలు, భోగాపురం తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నిజాలు ఎందుకు దాచారు?

>> అనుమానితులుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుంచడం తెలిసిందే. ఇదే సమయంలో ఎంపి అవినాష్ రెడ్డిని కూడా అరెస్టు చేసేందుకు సిబిఐ సిద్దమవుతున్న తరుణంలో ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు కాకుం డా మధ్యంతర ఉత్తర్వులు పొందడం విదితమే. అయితే ఈ క్రమంలో ఏప్రిల్ 25వ తేదీ వరకు సిబిఐ విచారణకు నిత్యం హాజరు కావాలని హైకో ర్టు ఆదేశించిన నేపథ్యంలో అవినాష్ రెడ్డి బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కోఠిలోని సిబిఐ కార్యాలయానికి న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి హాజరైన సమయంలోనే చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వైద్య పరీక్షల తరువాత కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించారు. అనంతరం మొదట ముగ్గురిని వేరు వేరుగా విచారించారు. ఈ క్రమంలో అ వినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్ర శ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూవర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలంపైనే అధికారు లు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాం ట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి...? ఈ నిధులు ఎవరు సమకూ ర్చారు...? ఇం దులో ఎవరి వాటా ఎంత వరకు వుంది...? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్ర శ్నించిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు...? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు...? దీని వెనుక గల కార ణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించి నట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ...? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన స మయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలి సిం ది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాం ట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి...? ఈ నిధులు ఎవరు సమకూర్చారు...? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది...? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్ర శ్నించిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు...? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పా టు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్వి చాఫ్ చేశారు...? దీని వెనుక గల కార ణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివ శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డి, ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ కేసులో కీలక నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించా రని సమాచారం. ఇదే విషయమై ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు ప్రశ్నించి సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. వివేకానంద రెడ్డి హత్య తరువాత ఆయన ఇంట్లో సాక్ష్యాలు తారుమారు ఎందుకు చేయాల్సి వచ్చింది...? ఆధారాలను ఎందుకు చెరిపారు...? వివేకా మృతదేహాన్ని బ్యాండేజిలతో ఎందుకు కట్టారు...? పూలమాలలు వేసి, ఫ్రీజర్‌లో ఎందుకు వుంచారు...? అనే అంశాలను భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. ఈ ప్రశ్నలకు వీరిద్దరి నుంచి సిబిఐ అధికారులు వివరాలు రాబట్టారని సమాచారం. వివేకానంద రెడ్డి గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేయడం వెనుక మతలబు ఏమిటీ...? అప్పట్లో ఆయన హత్యకు ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల గురించి మాట్లాడని మీరు ఇప్పుడు వీటి గురించి పదే పదే మాట్లాడం వెనుక గల కారణాలు ఏమిటీ...? అని సిబిఐ అధి కారులు భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. మీరు చెబితేనే వివేకానంద రెడ్డిని హత్య చేసిన ట్లు దస్తగిరి చె బుతున్నాడు...? ఇది నిజం కాదా...? సాంకేతిక అంశాలన్నీ మిమల్ని దోషులుగా చూపుతున్నాయి...? దీనికి మీ సమాధానాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం.వివేకానంద రెడ్డి హత్య తరువాత అరెస్టయిన వారంతా ఆతరువాత మీతో పలుమార్లు ఎందుకు భేటీ అయ్యారు...? ఇందుకు గలకారణాలు ఏమిటీ? అని భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్ర శ్నించారని సమాచారం. కాగా బుధవారం నాటి విచారణలో సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిలతో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిల నుంచి అనేక అంశాలపై సమాధానాలు రాబట్టారు. వీరి విచారణ అంతా వీడియో రికార్డింగ్ చేశారు. వీరి వాంగ్మూలాన్ని సంతకాలతో తీసుకున్నారు. అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో వెలుగుచూసిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను విచారించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒక్కడిని విచారించిన సమయంలో వెల్లడైన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డిని, అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా సిబిఐ విచారణ అనంతరం సాయంత్రం నాలుగు గంటల తరువాత సిబిఐ కార్యాలయం నుంచి బయటకు వచ్చి ఇంటికి వెళ్లిపోయారు. కాగా సాయంత్రం ఐదు గంటలకు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను విచారణ పూర్తి చేసిన తరువాత వైద్య పరీక్షల అనంతరం ఇద్దరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా భాస్కర్ రెడ్డికి ఆరోగ్య సమస్యలు వుండడంతో జైలులోనే అధికారులు వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా వీరి విచారణ గురువారం కూడా కొనసాగనుంది.

# రాజస్థాన్ రాయల్స్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ విక్టరీ

## 10 పరుగుల తేడాతో రాజస్థాన్ ఓటమి

**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా జైపూర్ వేదికగా సాగిన 26వ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. కెఎల్‌రాహుల్‌సేన అంతకుముందు ఏడు వికెట్ల నష్టంతో 154 పరుగులు సాధించింది. తదనంతరం లక్ష్యఛేదనలో భాగంగా రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల నష్టానికి కేవలం 144 పరుగులు మాత్రమే చేసింది. రాజస్థాన్ బ్యాటర్లలో యశస్విజైస్వాల్ 35 బంతుల్లో 44 పరుగులుచేసాడు. జోస్ బట్లర్ 41 బంతుల్లో 40 పరుగులుచేసి రాణించారు. చివరిలో దేవదత్ పడిక్కల్ 21 బంతుల్లో 26 పరుగులుచేసి రాణించినా ఫలితం లేకపోయింది. లక్నో బౌలర్లలో ఆవేష్‌ఖాన్‌మూడు వికెట్లుతీసి దుమ్మురేపాడు. స్టొయినిస్ రెండు వికెట్లు లాగేసాడు. 155 పరుగుల ఫైటింగ్ టోటల్‌తో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు. యంగ్ ఓపెనర్ యశస్విజైస్వాల్ దూకుడుగా ఆడి సత్తాచూపించాడు. డేంజరస్ బ్యాటర్ బట్లర్ నిదానంగా కనిపించాడు. ఈ ఇద్దరూ వీలుచిక్కనపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో 50 పరుగులకు పైగాభాగస్వామ్యం తెచ్చారు. అయితే ప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని స్టొయినస్ విడదీశాడు. 35 బంతుల్లో 44పరుగులుచేసిన యశస్విజైస్వాల్‌ను పెవిలియన్ బాటపట్టించాడు స్టొయినిస్. 87 పరుగులవద్ద రాజస్థాన్ తొలివికెట్ నష్టపోయింది అక్కడినుంచి రాజస్థాన్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తడబడింది. రెండుపరుగులుచేసిన సంజూశాంసన్ రనౌట్‌కాగా 41 బంతుల్లో 40 పరుగులుచేసిన బట్లర్ స్టొయినిస్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. కాసేపటికే డేంజరస్ షిమ్రాన్ హెట్మెయిర్ కూడా రెండుపరుగులుచేసి ఆవేశ్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 104 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. ఇక నాలుగు ఓవర్లలో విజయానికి 48 పరుగులు అవసరం కాగా దేవదత్‌పడిక్కల్ దూకుడు పెంచి ఆడాడు. రియాన్‌పరాగ్‌మాత్రం ఆటైమ్‌లో కూడా జిడ్డుబ్యాటింగ్‌చేసాడు. దీనితో చివరి రెండు ఓవర్లలో రాజస్థాన్ విజయానికి 29 పరుగులు అవసరం కాగా 19వ ఓవర్ నవీన్ ఉల్‌హక్ వేసాడు. ఆ ఓవర్‌లో మొగటి మూడు బంతులు మూడు సింగిల్స్ మాత్రమే వచ్చాయి. అయితే రియాన్‌పరాగ్ నాలుగో బంతికి సిక్స్‌కొట్టాడు. ఇక ఐదో బంతికి సింగిల్ మాత్రమే వచ్చింది. ఆరోబంతి నవీన్ ఉల్ హక్ డాట్‌వేయడంతో చివరి ఓవర్‌లో విజయానికి 19 పరుగులు అవసరం అయ్యాయి. చివరి ఓవర్‌ను ఆవేశ్‌ఖాన్‌వేసాడు. చివరి ఓవర్ తొలిబంతికి రియాన్‌పరాగ్ ఫోర్ కొట్టగా తర్వాత బంతికి సింగిల్ వచ్చింది. ఇక మూడో బంతికి దేవదత్‌పడిక్కల్ ఔట్ అయ్యాడు. దీనితో మూడు బంతుల్లో 14పరుగులు అవసరం అయ్యాయి. నాలుగో బంతికి ధృవ్‌జురెల్‌కూడా ఔట్ కావడంతో రాజస్థాన్ కథ ముగిసింది.చివరి బంతుల్లోకేవలంమూడు పరుగులు మాత్రమే వచ్చాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 154 పరుగులుచేసింది. లక్నో బ్యాటర్లలో కైల్ మేయర్స్ 42 బంతుల్లో 51పరుగులు చేసాడు. కెఎల్‌రాహుల్ 32 బంతుల్లో 39 పరుగులుచేసి రాణించారు. చివరిలో నికొలస్‌పూరన్ 20 బంతుల్లో 29 పరుగులు స్టొయినిస్ 16 బంతుల్లో 21పరుగులతో మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో అశ్విన్ నాలుగు ఓవర్లలో 23 పరుగులిచ్చి రెండు వికెట్లుతీసాడు. బౌల్ట్, హోల్డర్, సందీప్‌శర్మలకు చెరొకవికెట్‌దక్కింది.



# నాగబాబుతో బత్తుల మర్యాదపూర్వక భేటీ

కోరుకొండ, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పిఏసి సభ్యులు కొణిదల నాగబాబుని హైదరాబాద్‌లో ఆయన కార్యాలయంకు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ గౌరవ పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలిపారు. నాగబాబు ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ, అప్పుడప్పుడు ఎంతో గంభీరంగా ఉంటూ తమ్ముడికి సేనాని వలే రక్షణ కవచంలా ఉంటూ వర్తమాన రాజకీయాలు, సామాజిక అంశాలను, చారిత్రాత్మక కోణాలను వాస్తవిక దృక్పథంతో అవగాహన పర్చుకుంటూ ఉంటారని, జన శ్రేణులకు రాజకీయ విలువలను, లక్ష్యాలను, బోధిస్తూ సందర్భాన్ని బట్టి ప్రత్యర్థులకు ఛలోక్తులు, పంచ్‌లు విసురుతూ తనదైన శైలిలో సమాధానం ఇస్తారని తెలిపారు. అలాగే విభిన్నమైన వ్యక్తిత్వంతో రాజకీయాల్లో తనదైన ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న వ్యక్తి మెగా బ్రదర్ నాగబాబు అని కొనియాడారు. పార్టీకి వారు చేస్తున్న విశేషమైన సేవలకు గానూ చిరుసత్కారం అందజేస్తూ అభినందనలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీలో చేరి 300 రోజులు అయిన సందర్భంగా బత్తుల బలరామకృష్ణ జనహితమే తన అభిమతంగా నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ, వారి కష్ట నష్టాల్లో తోడుగా ఉంటూ, పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో అభివృద్ధిపర్చి, తద్వారా జనసేన పార్టీని నియోజకవర్గ ప్రజలకు చేరువ చేయాలనే సదుద్దేశ్యంతో తలపెట్టిన జనం కోసం జనసేన మహాపాదయాత్ర విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అలాగే నియోజకవర్గంలో పలు సందర్భాల్లో ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, కష్టాల్లో బాధల్లో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకున్న తీరు, పలు సందర్భంలో బాధిత, పీడిత, కుటుంబ సభ్యులకు అందించిన ఆర్థికసహాయ సహకారాలు, క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని అభివృద్ధి పర్చిన తీరు, ఇతర పార్టీలకు చెందిన నేతలను, కార్యకర్తలను, జనసేన వైపు ఆకర్షించేలా చేసిన స్పీడు, జనసేన పార్టీలో జాయిన్ చేసిన వివరాలు, అనేక పార్టీ అభివృద్ధి విషయాలతో కూడిన (ముద్రించిన) పుస్తకంను ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి బలరామకృష్ణ బహుకరించినట్లు తెలిపారు.

# మండలి అర్జీల కమిటీ, ప్రివిలేజ్ కమిటీల ఏర్పాటు

## చైర్మన్‌గా మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** శాసనమండలి అర్జీల కమిటీ,ప్రివిలేజ్ కమిటీలు బుధవారం ఏర్పాటయ్యాయి. ఈ రెండు కమిటీలకు చైర్మన్‌గా మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ నియమితులయ్యారు. అర్జీల కమిటీ సభ్యులుగా కసిరెడ్డి నారాయణరెడ్డి, మిర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్‌రెడ్డి, వెంటేరి యాదవ్‌రెడ్డి నియమాకం అయ్యారు. ప్రివిలేజ్ కమిటీ సభ్యులుగా పట్నం మహేందర్‌రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, ఫరూక్



హుస్సేన్, మిర్జా రియాజుల్ హసన్ నియమితులయ్యారు. అర్జీల కమిటీని, ప్రివిలేజ్ కమిటీలను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం మండలి ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన పరిషత్తు సభ్యుల గౌరవాన్ని,హక్కులను కాపాడే ఉద్దేశ్యంతోనే విశేషాధికారుల కమిటీ ఏర్పాటైందని తెలిపారు. సభ్యుల విశేషాధికారులకు ఏమైన భంగం వాటిల్లినట్లయితే వాటికి సంబంధించిన అంశాల్ని కమిటీ అధ్యక్షులు లేదా తన దృష్టికి తెచ్చినట్లుయితే వాటిని కమిటీకి రెఫర్ చేస్తామని పేర్కొన్నారు. కమిటీ ఆయా అంశాలపై క్షుణ్ణంగా చర్చించేందుకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. సభ్యులు జిల్లాల్లో పర్యటించే సందర్భంలో సభ్యులకు సంబంధించిన ప్రోటోకాల్ వ్యవహారాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉంటుందని, ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రోటోకాల్ నిబంధనలను వారు తుచా తప్పకుండా పాటించాల్సిందేనని ఆయన తెలిపారు. ఏదైనా సందర్భంలో ప్రోటోకాల్ వాయిలేషన్ జరిగినప్పుడు అధికారులు కావాలనే ఆ విధంగా చేస్తున్నారన్న భావన సభ్యుల్లో ఏర్పడుతున్న దృష్ట్యా అటువంటి వాటికి ఆస్కారం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, ఫరూక్ హుస్సేన్, మధుసూదనాచారి, శుభాష్‌రెడ్డి,యాదవరెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరిసింహాచార్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** మహారాష్ట్ర నుంచి బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికల పరంపర రోజు రోజుకూ పెరుగుతోంది. బుధవారంనాడు అధినేత సిఎం కెసిఆర్ సమక్షంలో ఔరంగాబాద్ ప్రాంతం నుంచి ప్రముఖ కీలక నేతలు పలువురు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి అధినేత పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఎన్‌సిపి పార్టీ నుంచి ఔరంగాబాద్ జెడ్పీ చైర్మన్ ఫిరోజ్ ఖాన్,ఔరంగాబాద్ ఎన్‌సిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ రణ్వాసింగ్,విదర్భ షెత్కారీ సంఘటన్ అధ్యక్షుడు జంగదీష్ పాండే,మహారాష్ట్ర అన్నదాత శేటకారి సంఘటన్ అధ్యక్షుడు జయజీరావు సూర్యవంశీ,పోలంబరి ఎన్‌సిపి ఉపాధ్యక్షుడు త్రయంబత్ మద్గేలు చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరితో పాటు పలువురు సీనియర్ రాజకీయ నేతలు,రైతు సంఘాల నాయకులు,సామాజిక సేవ తదితర రంగాలకు చెందిన పలువురు నేతలు సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో జగదీష్ బోండే, కాశీనాథ్ ఫుటానే,కుల్దీప్ బోండే,స్వప్నిల్ వాకోడే,నందకిషోర్ ఖేర్డే,రుషబ్ వాకోడే,విజయ్ విల్హేకర్,సంజయ్ తైడే,అజయ్ దేశ్‌ముఖ్,అరుణ్ సాకోరే,సునీల్ షేరేవార్,ప్రమోద్ వాంఖడే,సునీల పడోలె,ప్రవీణ్ కొల్హే,జ్ఞానేశ్వర్ గాడే, గజానన్ భగత్, అమోల్ జాదవ్, సంజయ్ భుర్కటే,భీమ్‌రావ్ కొరాడ్కర్, సతీష్ అగర్వాల్,జెడి పాటిల్,గజానన్ దేవకే,సంజయ్ భర్సక్లే,సునీల్ సాబల్,సుశీల్ కచ్వే,మహేంద్ర గవాండే,గులాబ్ చవాన్, ఎన్‌డి బ్రహ్మాంకర్, ప్రమోద్ వాంఖడే, పురుషోత్తం ధోటే, కుమార్ సోమవంశీ, విజయ్ లాజుర్కర్, అంకుష్ మాకోడే,సాగర్ గవాండే సుధాకర్ తేటే తదితరులు ఉన్నారు.

# నల్లగొండలో కాంగ్రెస్ తలపెట్టిన నిరుద్యోగ దీక్ష రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరుద్యోగ నిరసన... కాంగ్రెస్ నేతల మధ్య వివాదాన్ని రాజేసింది. ఈనెల 21న ఎంజీ యూనివర్సిటీలో నిరసన సభ తలపెడు తున్నట్టుగా టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ ప్రకటనపై సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకు సమాచారం ఇవ్వకుండానే సభ ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేకు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో టిపిసిసి నిరసన సభను రద్దు చేసింది. వివాదం ముదిరే అవకాశం ఉందనో లేక అధిష్ఠానం ఆదేశించిందో గానీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సభను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు

## రాజధాని ఎక్కడో తెలియదు

### బద్వేలు కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు

**కడప, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో:** అసమర్థడు అందలమెక్కడంతో రాష్ట్రంలో రౌడీ రాజకీయం రాజ్యమేలుతుందని ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. లిక్కర్, ఇసుక మాఫియా ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఇదే బాటలో మంత్రులు, ఎమ్మెల్యేలు పయనిస్తూ ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని విమర్శించారు. కడప జిల్లాలో రెండవ రోజు పర్యటనలో భాగంగా బుధవారం బద్వేలు పట్టణంలోని ఆర్.ఆర్.కన్వెషన్ హాల్ జరిగిన డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధిని తుంగలో తొక్కి స్వార్థ రాజకీయాలకు పెద్దపీట వేశారని దుయ్యబట్టారు. బటన్ నొక్కి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్న మాటున కోట్ల రూపాయలు నొక్కేస్తున్నారని సిఎం ఎక్కడ పాదం మోపితే అక్కడ నాశనం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బద్వేలు నియోజకవర్గంలో వేల ఎకరాల భూములు అన్యాక్రాంత మయ్యాయని తాము అధికారంలోకి వస్తే కమిటి వేసి భూకబ్జాల నిగ్గు తేలుస్తామని హెచ్చరించారు. నాశిరకం మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మద్యపానం నిషేదమని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి మరి అప్పులు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మన రాష్ట్రంలో ధరలు పెరిగినంతగా దేశంలో ఎక్కడా పెంచలేదని తెలిపారు. నిత్యావసరాలతో పాటు డీజల్, పెట్రోల్, వంట గ్యాస్, విద్యుత్ చార్జీలతో పాటు 10 సార్లు ఆర్టీసి చార్జీలు పెంచి ప్రజలను నిండా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తమీద పన్నువేసే చెత్త ప్రభుత్వం ఇదని విమర్శలు గుప్పించారు. దివంగత ఎన్టీ రామారావు హయాంలోనే సీమ ప్రాజెక్టులకు పెద్ద పీఠ వేశామన్నారు.

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో బివిఎస్ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. పాన్‌ఇండియాస్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా సాయిధరమ్ తేజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.

ఇపుడు కాస్త వయసు పెరిగింది. మెచ్యూరిటీ పెరిగింది.. అందరినీ నవ్విస్తూ. సంతోషంగా ఉండాలని అనుకుంటున్నాను.. సినిమా సక్సెస్ అయితే అందరం హ్యాపీగా ఉంటాం.. రికార్డులను బద్దలు కొట్టాలని అనుకోం.. ప్రతివారం ఓ రికార్డు బ్రేక్ అవుతుంటాయి.. రికార్డులుంటేనే బ్రేక్ అవుతుంటాయి.. 80,90ల్లో ఈ కథ ఉంటుంది.. వరుసగా జరిగే మిస్టరీ డెత్‌లు ఏంటి. ఊరి మీద చేతబడి చేయించారా.. చేస్తే ఎవరు చేసి ఉంటారు.. అనే దాని చుట్టూ జరిగే కథ విరూపాక్ష... విరూపాక్ష



## కొత్తసవాళ్లను స్వీకరించటానికి నేనెపుడూ రెడీనే

అంటే రూపంలేని కన్ను.. అంటే శివుడి మూడో కన్ను.. రూపంలేని దాంతో ఈసినిమాలో పోరాం చేస్తాం.. అందకే విరూపాక్ష అని టైటిల్ పెట్టాం.. మొదటిసారి ఇలాంటి కొత్త జానర్ చేశాను.. నేను ఇంతకు ముందు జీవించాను.. కానీ ఇపుడు మాత్రం నటించాను.. ప్రతి ఒక్క హీరోకి ప్రతి సినిమామొదటి సినిమాగానే ఉంటుంది.. అలాగే కష్టపడ తారు.. ఈసినిమాను కాంతారాతో పోల్చను... అది కల్ట్ క్లాసిక్ మూవీ.. ఆ సినిమాకు ఈ సినిమాకు ఎలాంటి సంబంధం ఉండదు. ఇండియానా జోనస్ సినిమాలు నాకు చాలా ఇష్టం.. హారర్ సినిమాలు చూడటం వేరు, చేయటం వేరు.. ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి . నేను చేతబడిని నమ్మను.. కానీ ఆంజనేయుడ్ని నమ్ముతాను.. ఆయన తోడుంటే మనకు ఏం కాదని నమ్ముతాను. ఈ సినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను. మన తెలుగుదనానిన పాన్‌ఇం డియాకు తీసుకెళ్తున్నాం.. ఇంట గెలిచి రచ్చ గెలవాలని అను కున్నాం.. అందుకే ముందు తెలుగులో రిలీజ్ చేస్తున్నాం.. తర్వాత అన్నిభాషల్లో విడుదల చేస్తాం.. సుకుమార్ రైటింగ్స్ అంటే ప్రేమ కథలుంటాయి.. ఈసినిమా లోనూ అండర్ లైన్‌గా లవ్‌స్టోరీ, ఎమోషన్స్ ఉంటాయి.. సినిమా చూశాకా ఆడియెన్స్‌కే అర్థమ వుతుంది.. నేను ఇపుడేం చెప్పలేను.. ఇది టిపికల్ జానర్.. సుకు మార్ ఇచ్చిన స్క్రీన్‌ప్లే సినిమాకు అద్భుతంగా సెట్ అయ్యింది..నా జీవితం అన్నీసవాళ్లతోనే నిండింది. ఎపుడూ కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగానే ఉంటాను. అయినా సవాళ్లనేవి లేకుంటే జీవింతం చప్పగా అన్పిస్తుంది.. నాకు మాస్ ఇమేజ్ వచ్చిందని, లార్జన్ దెన్ లైఫ్ క్యారెక్టర్ వచ్చిందని నేను ఎపుడూ అనుకోలేదు. ఓ మంచి సినిమా చేయాలని మంచి క్యారెక్టర్ చేయాలని అనుకునే చేశాను. ఏదో ఒక ఇమేజన వస్తుందని ఇంతవరకు ఏ సినిమా చేయలేదు.. విరూపాక్ష సినిమాకు సపరేట్ సెక్షన్ ఆఫ్ ఆడియెన్స్ ఉంటారు. కానీ అందరికీ కనక్ట్ అయ్యేలా ఉంటుంది. ఈ సినిమా నాలో నటుడ్ని పరీక్ష పెట్టినట్టు అన్పించింది.. ఛాలెంజింగ్‌గా అన్పించింది.. జీవితం అంటే కష్టాలు వస్తాయి.. వాటిని ఎదుర్కొని ముందుకు వెల్లడమే జీవితం.. కష్టాలను, బాధలను, చూసి బాధపకూడదు.. యాక్సిడెంట్ తర్వాత చిరంజీవిగారు ఓ కొటేషన్ పంపారు. 'ఎపుడూ ఒప్పుకోవద్దురా ఓటమి..' 'ఎపుడూ వదులుకోవద్దురా ఓరిమి'.. అంటూ సిరివెన్నెల గారు రాసిన పాటలోని లైన్స్‌ను చూపించారు.

> **ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి**



## తగ్గేదేలే.. అన్నట్టుగా నా పాత్ర ఉంటుంది

బింబిసార, బింసార్ చిత్రాలతో తెలుగు ప్రేక్ష కులకు బాగా దగ్గరైన హీరో యిన్ సంయుక్తా మీనన్.. తాజా గా ఆమె నటించిన మరో చిత్రం విరూ పాక్ష... సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తు న్నారు. నూతన దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది.. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ సంయుక్తా మీనన్ మీడియాతో మాట్లాడింది.. రుద్రవం అనే గ్రామంలో జరిగే కథ అన్నారు.. ఇందులో తాను నందిని అనే అమ్మాయి పాత్ర చేశాననని తెలిపారు. పాత్ర పరంగా నేను చాలా ముక్కుసూటిగా , చాలా యాగెంట్‌గా ఉంటానని తెలిపారు.. నా పాత్ర బిహేవ్ చేసే విధానం కచ్చితంగా అందరినీ నచ్చుతుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తగ్గేదేలే.. అన్నట్టుగా (నవ్వుతూ) హీరోతో పాత్ర ఉంటుందన్నారు. ఇది హారర్ థ్రిల్లరే కాదు పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. తేజ్‌కి ఈ సినిమా పెద్ద హిట్ కావాలని అన్నారు.



న్యూ ఫొటోషూట్: సిటాడెల్ ప్రీమియర్స్‌లో సమంత

## న్యూయార్క్‌లో ట్రిబెకా ఫెస్టివల్‌లో వరల్డ్ ప్రీమియర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన భారీ చిత్రం ఆదిపురుష్ కొన్ని నెలల్లో విడుదల కానుంది. జాతీయ అవార్డు విజేత దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. భూషణ్‌కుమార్ నిర్మించారు.. కాగా జూన్ 7 నుంచి 18 వరకు జరిగే ట్రిబెకా ఫెస్టివల్‌లో జూన్ 13న న్యూయార్క్‌లో ఈచిత్రం వరల్డ్ ప్రీమియర్ ప్రదర్శించబడుతుందని తెలిపారు.. ఈసినిమా జూన్ 16న ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ట్రిబెకా ఫెస్టివల్ కోసం లైనప్ ప్రకటించబడింది.. జ్యూరీ వరల్డ్ ప్రీమియర్ కోసం అదిపురుష్‌ను ఎంపిక చేసింది.. 2001లో రాబర్ట్ డి నీరో, జేన్ రోసెంతల్ , క్రెయిగ్ హాట్‌కాఫ్‌లచే స్థాపించబడిన ఏకెయక్స్ ద్వారా సమర్పించబడిన ట్రిబెకా ఫెస్టివల్, కళా కారులు, విభిన్న ప్రేక్షకులను ఒకచోట చేర్చి అన్ని రకాల కథలను పంచుకుంటారు.. ట్రిబెకా ఫిలిం ఫెస్టివల్ సృజనాత్మక, వినోదానికి పర్యాయ పదంగా ఉంది.. విజువల్ ఫీస్ట్‌గా రాబోతున్న ఆదిపురుష్ 3డి ఫార్మాట్‌లో మిడ్‌నైట్ అపరింగ్‌గా ఫెస్టివల్‌లో ప్రదర్శించ బడుతుంది. ఆదిపురుష్‌లో ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్,సన్నీసింగ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



## 'ప్రేమ విమానం' ఫస్ట్‌లుక్

అభిషేక్ పిక్చర్స్ ఓవెబ్ సినిమాను నిర్మించింది.. అభిషేక్ పిక్చర్స్, జీ5 సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రేమ వివాహం అనే వెబ్ ఫిల్మ్ ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు.. నిర్మాత అభిషేక్ నామా బర్త్‌డే సందర్భంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారక ప్రకటన చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అన్ని ప్రధాన పాత్రదారులను పరిచయం చేశారు.. ఇద్దరు ఆడపిల్లలు, హీరో హీరోయిన్లు, వెన్నెల కిశోర్, అనసూయ అందరూ కన్పిస్తుత్నారు. ఎలాగైనా సరే విమానం ఎక్కాలని



ప్రయత్నించే ఇద్దరు పిల్లలు, అర్జెంట్‌గా ఫ్లైట్ ఎక్కి తమ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ప్రేమ జంట, ఇలా అందరినీ ఒకే చోటకు చేర్చుతుంది కథ.. ఇక వీరి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధలు, నవ్వులు ఇలా అన్నీ కూడ ప్రేక్షకులను మెప్పించేలా ఉంటాయి. ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. సంతోషన కటా దర్శకత్వం వహిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

## 'ఏజెంట్' గొప్పధైర్యానిచ్చింది: అఖిల్

యాక్షన్ ఎంటర్‌టైనర్‌లకు చెక్కగా సరిపోయే అఖిల్ అక్కినేని స్టైలిష్ యాక్షన్‌థ్రిల్లర్‌లను రూపొందించటంలో పేరొందిన సురేందర్‌రెడ్డి ఏజెంట్‌తో మునుపెన్నడూ లేని అనుభూతిని అందించటానికి చేతులు కలిపారు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అనిల్‌సుంకర ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించారు.. తాజాగా కాకినాడలో ఏజెంట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎపి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఈచిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. ట్రైలర్ చూస్తుంటే మనలోని జోష్ పెరిగిపోతుందన్నారు. కాకినాడలో ట్రైలర్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అఖిల్ యాక్షన్ చూస్తుంటే హాలీవుడ్ సినిమాల్లో చూసిన స్ఫూర్తి వచ్చిందన్నారు. ఈచిత్రాన్ని అభిమానులందరూ సక్సెస్ చేయాలని అన్నారు. రికార్డుస్థాయిలో హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, అభిమానులు ఇచ్చిన





ప్రేమ, ఎనర్జీ ..వచ్చేపదిరోజులు రిలీజ్ వరకు నాకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరికీ థాంక్స్ అన్నారు. ఏజెంట్ రెండేళ్ల జర్నీ అని, ఈ జర్నీ గురించి మాటల్లో ఎలా చెప్పాలో అర్థం కావటం లేదన్నారు. ఈ జర్నీలో మానసికంగా చాలా మారాను అన్నారు.. నాకు సినిమా, అభిమానులు అంటే ఎంత పిచ్చో ఇంకా అర్థమైందన్నారు.. నేను ఇక్కడే ఉంటాను, మీ కోసం పనిచేస్తూనే ఉంటాను అని అన్నారు. మీ అభిమానాన్ని గుండెల్లో దాచిపెట్టుకుంటానన్నారు. సాక్షి వైద్య ఏజెంట్‌లో సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అన్నారు. సినిమా అంటే తనకు ఇష్టమని అన్నారు. ఈ చిత్రం క్రెడిట్ అంతా దర్శకుడు సురేందర్‌రెడ్డిగారికే ఇస్తానన్నారు.. ఏప్రిల్ 28న థియేటర్లలో పిచ్చెక్కిపోవాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్‌కుమార్ సుంకర మాట్లాడుతూ, ఏప్రిల్ 28న అభిమానులు, ప్రేక్షకులకు ఒక పండుగే అన్నారు. అఖిల్ ఈచిత్రానికి చాలా కృషిచేశారన్నారు. టీంఅంతా కష్టపడిందని అన్నారు.. మమ్ముట్టిగారి గొప్పదనం ఈచిత్రంలో మరోసారి చూస్తారన్నారు. సాక్షి వైద్య తదితరులు మాట్లాడారు. ఏప్రిల్ 28న ఈచిత్రం విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు

## పవన్ కల్యాణ్ సరసన

ఆస్కార్ విజేత ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాన్ని నిర్మించిన డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్‌తో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ జతకట్టారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 15న ముంబైలో ప్రారంభమైంది.. హీరో పవన్ ఇప్పటికే సెట్‌లోకి అడుగుపెట్టి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.. అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో



ఆసక్తికరమై అప్‌డేట్‌ను అందించారు.. ప్రియాంక మోహన్ ఈసినిమాలో హీరోయిన్‌గా ఎంపికైంది.. ఈ నటి సోషల్‌మీడియాలో విపరీతమైన అభిమానుల ఫాలోయింగ్ కలిగి ఉంది.. ఆమె తన రూపం, శైలితో ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది.. పవన్‌కల్యాణ్ ప్రియాంక మోహన్ జంటను తెరపై చూడాలని సినీ ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. మొదటి షెడ్యూల్ ముంబై, పరిసరప్రాంతాల్లో జరుగుతోంది.. ఈ నెలాఖరువరకు జరగనున్న ఈ షెడ్యూల్‌లోప్రదాన తారాగణంపై యాక్షన్ సన్నివేశాలతోపాటుపలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. దర్శకుడు సుజీత్ ఎక్కడా రాజీపడకుండా అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించటానికి కృషిచేస్తున్నారు. అత్యంత భారీస్థాయిలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి రవి కె.చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

## 'అభిలాష' మూవీ ట్రైలర్



మనిషి చైతన్యానికే కాదు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుంది.. అలాంటి విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ అభిలాష సినిమాను తెరకెక్కించారు. అమర్ దీప్ హీరోగా, అశ్విని రెడ్డి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రానికి శివప్రసాద్ చదలువాది దర్శకుడు.. శ్రీహరహరధీర మూవీ క్రియేసన్స్ పతాకంపై సిహెచ్ శిరీష నిర్మించిన ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు.. ప్రముఖ హాస్యనటుడు పృధ్వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న సినిమా అని పెద్ద సినిమా అనే తేడాలు లేవని, ఏది ఆడితే అదే పెద్ద సినిమా అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఓమంచి పాయింట్‌తో ఈసినిమాను తీయటం సంతోషకరమన్నారు. యూనిట్‌కు తగిన మంచి ఫలితం వస్తుందని , రావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివప్రసాద్ చలువాది, చిత్ర ఇర్మాత సిహెచ్ శిరీష, సీనియర్ నటుటు అశోక్‌కుమార్, సమ్మెట గాంధీ తదితరులు మాట్లాడారు. హీరో అమర్ దీప్, హీరోయిన్ అశ్వినిరెడ్డి మాట్లాడారు.

# పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే లక్షల ఆదాయం..



చదువు, ఆన్‌లైన్ క్లాసులంటూ ఈ కాలపు పిల్లలు గంటల కొద్దీ మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌పతో గడుపుతున్నారు. దీనివల్ల విజ్ఞానం మాటేమో గానీ.. చిన్నతనంలోనే వారు కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. తన చుట్టూ ఉన్న చాలామంది పిల్లల్లో ఈ సమస్యల్ని గుర్తించింది. హైదరాబాద్‌కు చెందిన రితికా అగర్వాల్. పిల్లల స్క్రీన్ టైమ్‌ను తగ్గించడంతో పాటు వారికి విజ్ఞానాన్ని అందించే బోర్డ్ గేమ్స్ తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఈ ఆలోచనతోనే చిన్నతనంలో తానెంతో ఇష్టంగా ఆడిన ఈ ఆటల్నే తన వ్యాపార సూత్రంగా మలచుకున్న ఆమె. ఓ వైపు పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే, మరోవైపు లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. ఇలా తనదైన సృజనాత్మకతతో దూసుకుపోతున్న రితిక.. తన వ్యాపారం గూర్చి తెలుసుకుందాం.

మాది హైదరాబాద్ అంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ విభాగాల్లో ఎంబిఎ పూర్తిచేశా. చిన్నప్పట్నుంచీ గణితం నాకిష్టమైన సబ్జెక్టు. అలాగే బోర్డ్‌గేమ్స్ బాగా ఆడేదాన్ని. ఒక్కోసారి మా కజిన్స్‌తో కలిసి ఏకదాటిగా నాలుగు రోజుల పాటు బోర్డ్ గేమ్స్ ఆడిన సందర్భాలూ ఉన్నాయి. ఈ ఆటలంటే నాకు అంత మక్కువ మరి! ఇక ఎంబిఎ చదువుతున్నప్పుడూ 'గేమ్ స్పేస్' పేరుతో బోర్డ్ గేమ్స్ అంశంపైనే లైవ్ ప్రాజెక్ట్ చేశా. దీనివల్ల ఇటు బోర్డ్ గేమ్స్, అటు బిజినెస్.. రెండింటిపైన పట్టు పెరిగింది.

**మా పిల్లల కోసం చేసిన ఆలోచన...** ఇక పెళ్లై, పిల్లలు పుట్టాక.. నా ఇద్దరు కొడుకుల కోసం బోర్డ్ గేమ్స్ తయారుచేయాలనుకున్నా. అయితే అవి కేవలం వాళ్ల తెలివితేటల్ని పెంచడమే కాదు.. ఆ జ్ఞానాన్ని తమ చుట్టూ జరిగే విషయమాలను ప్రయోగాత్మకంగా అన్వయించి అర్థం చేసుకునే సామర్థ్యాన్నీ ఈ ఆటలతో అందించాలనుకున్నా. ఈ క్రమలోనే మార్కెట్లో ఇప్పటివరకు ఉన్న బోర్డ్ గేమ్స్‌పనై ఓ చిన్నపాటి అధ్యయనం చేశా. చిన్నారుల తెలివితేటల్ని పెంచుతూనే, వారి వ్యక్తిత్వ వికాసానాకి దోహదం చేసే బోర్డ్ గేమ్స్ చాలా అరుదుగా ఉన్నాయన్న విషయం అర్థమైంది. దీనికి తోడు ఈ కాలపు పిల్లల్లో చాలామంది చదువు, ఆన్‌లైన్ తరగతులు పేరుతో గంటల తీరబడి మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌కే పరిమితమవుతున్నారు. దీంతో వారిలో కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు తలెత్తుతున్నాయి. కాబట్టి బోర్డ్ గేమ్స్‌తో ఇలాంటి గ్యాడ్జెట్స్ నుంచీ వారి మనసు మళ్లించ వచ్చని పించింది. ఈ ఆలోచనలే 2020లో యుకా ఛాంప్స్ అనే బోర్డ్ గేమ్స్ తయారీ సంస్థకు ఊపిరి పోశాయి. నా ఇద్దరు కొడుకులు యువాన్, కయాన్ పేర్ల మీదుగా ఈ సంస్థకు పేరు పెట్టా.

**'ఛాంపియన్‌'ని వెలికితీసేందుకు...** ప్రతి చిన్నారిలో తమకే తెలియని విజేత దాగుంటారు. ఆ ఛాంపియన్‌ని వెలికితీసి వారిలో ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంచడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో పిల్లల మెదడుకు పదనుపెట్టేలా. వారిలో నిగూఢమైన తెలివితేటల్ని వెలికితీసేలా వినూత్నమైన బోర్డ్ గేమ్స్ రూపొందిస్తున్నా. వీటితో వారిని మరింత ప్రతిభావంతుల్నిచేసి, వారి భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఇందులో భాగంగానే ఏళ్ల కొద్దీ పరిశోధన చేసి, వినూత్న పద్ధతుల్ని క్రోడీకరించి ఇప్పటివరకు సుమారు ఆరు బోర్డ్ గేమ్స్ రూపొందించా. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే 'గ్రీన్‌డే' మెదడుకు పదను పెడుతూ.. గణిత నైపుణ్యాల్ని పెంచే మారథాన్, గడియారం గురించి మరింత లోతుగా నేర్పే టిక్ టాక్ టిక్, సరదాగా ఆడే 'డూ యూ సీ మీ?' వంటి ఆటలు అందులో కిన్ని ఆరేళ్ల పైబడిన చిన్నారులు ఎవరైనా మా బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. ఒంటరిగానే కాదు. జంటలుగా నలుగురూ ఒకేసారి ఆడేలా ఈ గేమ్స్‌ని రూపొందించాం.

**సరదాగా.. సులభంగా...** ఆడే కొద్దీ ఆసక్తిని పెంచుతూ ఎంతో సరదాగా, సులభంగా ఆడేందుకు వీలుగా ఉండడంతో మా బోర్డ్ గేమ్స్ ఎక్కువ మంది పిల్లల్ని ఆకట్టుకుంటున్నాయి. అలాగే మా బోర్డ్ గేమ్స్‌లో ప్రతిదీ దేనికదే ప్రత్యేకం. ఈ ప్రత్యేకతల్ని అర్థం చేసుకోవడానికి వీలుగా. ప్రతి గేమ్‌ను వివరించే వీడియోకు ఓ క్యూ ఆర్ కోడ్‌ను జతచేశాం. అంతేకాదు.. మేము వివిధ బోర్డ్ గేమ్ ఈవెంట్‌లనూ నిర్వహిస్తుంటాం. ఇందులో భాగంగా పిల్లలతో పాటు పెద్దలూ ఈ బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. తద్వారా వాటిలోని ప్రత్యేకతల్ని ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు.

**మరో 50.. మా టార్గెట్...** తొలుత మా ఉత్పత్తుల్ని 30కి పైగా ప్రముఖ ఈ-కామర్స్ వేదికపై విక్రయించడం మొదలుపెట్టాం. ఇక ఐఎస్ఐ గుర్తింపు పొందాక ఆఫ్‌లైన్ మార్కెట్లోకీ అడుగుపెట్టాం. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు దేశవ్యాప్తంగా 300లకు పైగా రిటైల్ స్టోర్స్‌లోనూ మా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇటీవలే అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. పలు కార్పొరేట్ పాటశాలలూ మా బోర్డ్ గేమ్స్‌ను ఉపయోగించి వారి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతున్నాయి. ❑



# భయం వదిలితేనే..

భర్త, పిల్లలు వారి బాగోగులు ఇలా అన్నింటి కోసం ఎన్నో త్యాగాలు చేస్తాం. కష్టపడి చదివిన డిగ్రీలు, పిజిలు కూడా పక్కకు పెట్టి ఇంటికే పరిమితమయ్యే వారూ ఉన్నారు. వృత్తి జీవితంలో ముందుకు సాగాలని, తమకంటూ సొంత గుర్తింపు సంపాదించుకుందామనుకున్నా అక్కడే ఆగిపోతుంటారు. ఆ పరిస్థితిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలంటే..

**కచ్చితంగా ఉంటే..** పిల్లలు పుట్టిన తర్వాత ఉద్యోగ ప్రయత్నం చేయాలంటే కొందరు ఆలోచిస్తారు. ఇందుకు కారణం. మార్కెట్ డిమాండ్‌కి తగ్గ నైపుణ్యాలు లేవనే భయం కాస్త సమయం కేటాయించుకుని వాటిని నేర్చుకోగలిగితే అవకాశాలు ఎదురువస్తాయి.

పనులు పంచాలి.. ఇంట్లో అన్ని పనులూ మీరే చేయాలన్న తపన వద్దు. ఆ బాధ్యతల్ని ఇతర కుటుంబసభ్యులకూ పంచాలి. ఏ పని ఎవరు ఎప్పుడు చేయాలో వివరంగా చెప్పగలగాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా ఉండగలం. మనకంటూ కొంత సమయాన్నీ మిగుల్చుకోగలం.

**స్నేహితులతో బయటకువెళ్లి...** అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లండి. ఏ విషయం గురించైనా సలహా కావాలంటే సంకోచించొద్దు. మనలాంటి ఆలోచనలతో సరిపోలే వ్యక్తులతో తరచూ మాట్లాడుతూ ఉండండి. ఏవైనా మహిళలకు సంబంధించిన గ్రూపుల్లోనూ చేరండి. ఇవన్నీ మనకు కొత్త సమాచారం తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి. ❑

# కొవ్వొత్తులతో హాయిగా నిద్ర..



పరిమళాల కొవ్వొత్తుల చీకట్లని తొలగించడమే కాదు. మానసిక ఆరోగ్యాన్ని చేకూర్చి ప్రశాంతతనూ అందిస్తాయి. వీటిలో ఉండే కొన్ని రకాల పరిమళాలు మెదడులోని లింబిక్ వ్యవస్థను ప్రేరేపించి సెరటోనిన్, డోపమిన్ వంటి హ్యాపీ హార్మోనుల్ని విడుదల చేస్తాయి. ఇవి మనసు ఉల్లాసంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. ముఖ్యంగా లావెండర్, లెమన్, వెనిల్లా వంటి పరిమళాలు కుంగుబాటుని తగ్గిస్తాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

**ఒత్తిడి తగ్గిస్తాయి...** ఒత్తిడి, ఆందోళనల నుంచి మనసుకి ఉపశమనాన్నిస్తాయి. మల్లె పరిమళం నరాలకు సాంత్వన కలిగించి రక్తపోటు, గుండె వేగాన్ని తగ్గిస్తుంది. ఆశారీరక శ్రమతోనో, మానసిక ఆలోచనలతోనో ఒత్తిడిగా అనిపించినప్పుడు కాసేపు ఈ అరోమాను పీల్చుకుంటేసరి.. ఎంతో హాయిగా ఉంటుంది. యూకలిప్టస్, పెప్పర్‌మింట్, చందన పరిమళాలిచ్చే కొవ్వొత్తులు ఈ విషయంలో మంచి ఫలితాలను ఇస్తాయి.

**నిద్రలేమి దూరం...** మానసిక ఆరోగ్యం బాగుండాలంటే మంచి నిద్ర తప్పనిసరి. ఇప్పుడు చాలా మందికి ఇది ఒక కల. ఈ ఇబ్బంది ఉన్నప్పుడు నిద్రపోయే ముందు గదిలో పరిమళాల కొవ్వొత్తిని వెలిగించి చూడండి. హాయిగా నిద్రలోకి జారుకుంటారు. ❑

# అందమైన పూసల నెక్లెస్‌లు

ఇప్పుడెక్కడ చూసినా 'గుత్తుపూసల'దే హవా! నెక్లెస్‌లు, హారాల్లో మెరిపించిన ఈ ట్రెండ్ నల్లపూలసతోనూ జోడీ కట్టేసిందిలా..















**చెలి చిట్కా**

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్నప్పుడు పెరు గన్నంతో పాటు తినచ్చు.

# తామర కాడలతో పకోడీలు!



వాతావరణం కాస్త చల్లబడిందంటే చాలు. వెంటనే ఆలూనో, మిర్చీనో, సెనగపిండిలో ముంచి బజ్జీలో, పకోడీలో వేస్తాం, ఉత్తరాదిన మాత్రం ఇలాంటి సందర్భాల్లో వేయించిన కమల్‌కక్‌డీని ఇష్టంగా తింటారు. అదేంటి అనుకుంటున్నారా? తామరపూల కాడలు ఉంటాయిగా.. అవే ఈ కమల్‌కక్‌డీలు. వీటిని సన్నని స్లైసుల్లా తరిగి చిప్స్‌లా వేయించుకుంటారు. లేదంటే సెనగపిండిలో ముంచి బజ్జీల్లా వేస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండే వీటితో చాలా మంది పచ్చళ్లు పెట్టుకోవడం, కూరలు వండుకోవడం సాధారణం అక్కడ. కశ్మీర్, పంజాబ్ ప్రాంతాల ప్రత్యేకం ఈ వంట. ❑

# ఆందోళన తగ్గితే మార్గం స్ఫురిస్తుంది

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: ప్రేమ పవిత్రం అంటారు. ప్రేమికులు ఒకరి కోసం ఒకరు ప్రాణం ఇస్తారు అంటారు. స్నేహం, క్షమ, త్యాగం, సహకారం ప్రేమకు పునాది అంటారు. అలాంటి ప్రేమ విఫలమైతే హత్యలు, ఆత్మ హత్యలకు కొందరు పాల్పడుతుంటారు. అలాగే ప్రేమికుల మధ్య తలెత్తే మనస్పర్థలు, వివాదాలు, వాదనలు హింసకు దారితీస్తున్నాయి. ఈ మధ్య చిత్తూరులో ఒక యువకుడు తన ప్రియురాలిని గొంతుకోసి హత్యచేశాడు. తరువాత అతను తనగొంతు చేతులు కోసుకుని కొన ఊపిరితోపడి ఉంటే పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు. వారిద్దరికి రెండేళ్ల క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయ్యింది. అది ప్రేమగా బలపడింది. ఆఖరికి వివాదాలకు దారితీసింది. హత్య, ఆత్మహత్యకు ప్రేరణగా మారింది. ఇటీవల చిత్తూరు జిల్లాలోనే ఒక వివాయేతర బంధం హత్యకు దారితీసింది. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమించి వివాహం చేసుకున్నాడు. చేతినిండా సంపాదన ఉంది. అయితే ప్రేమించిన భార్య ఉండగానే మరొక ఇల్లాలితో సంబంధం పెట్టుకున్నాడు. ఆ విషయం బయటపడటంతో ఆమె భర్త, ఇతరులు కలిసి అతని మీద కోపంతో అతని అన్నను హత్య చేశారు. ఈ కేసు కూడ పోలీసుల దర్యాప్తులో ఉంది. ఇది కేవలం చిత్తూరు జిల్లాకే పరిమితంకాదు. రాష్ట్రంలోను, దేశంలోను ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు ఆడపిల్లలకు భయమేస్తోంది. నా పరిస్థితి అలాగే ఉంది. నేను బి.టెక్ పాసయ్యాను. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాను. ఏడాదిక్రితం ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. అతను నేను పనిచేస్తున్న కంపెనీలోనే ఉద్యోగం చేస్తున్నాడు. మా ఇద్దరికులాలు కుటుంబ ఆర్థిక పరిస్థితులు వేరు. అతనంటే నాకు ఇష్టమే అయితే మా తల్లిదండ్రులకు విషయం చెప్పాలంటే భయంగా ఉంది. మా అమ్మ, నాన్న ఏమాత్రం సమ్మతించరని తెలుసు. మా అన్నయ్య ఏమాత్రం సహించడు. విషయం చెపితే మా అన్న అతన్ని చంపడానికి కూడ వెనుకాడడని భయంగా ఉంది. ఇంట్లో వారికి భయపడి అతన్ని తిరస్కరిస్తే ఏమి చేస్తారో నన్న ఆందోళన ఉంది. అతను ఫోన్ చేసిన వెంటనే మాట్లాడక పోతేనే ఆవేశపడిపోతుంటాడు. ఒకసారి ఫోన్ కూడా పగులగొట్టారు. గత కొంతకాలంగా ఈ మానసిక సంఘర్షణతో సతమతమవుతున్నాను. క్రమంగా డిప్రెషన్‌కు గురవుతున్నాను. ఆత్మహత్యచేసుకుంటే ఏ బాధా ఉండదని అనిపిస్తోంది. అయితే ఈ విషయాన్ని పరిష్కరించుకోవడంమాని ఆత్మహత్య చేసుకోవడం పిరికి చర్య అనిపిస్తున్నది. అయితే పరిష్కార మార్గం తెలియడం లేదు. కాబట్టి నాకు మార్గం తెలుపగలరు. అలాగే ఇలాంటి మానసిక స్థితికి కారణాలు, పరిష్కార మార్గాలు తెలపండి. ప్రేమలో పడే ముందు లేని భయాలు తరువాత ఎందుకు కలుగుతున్నాయి? హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడే వారిలో ఏదైనా మానసిక సమస్యలు ఉంటాయా? అమ్మాయిలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అన్న అంశాలపైన అవగాహన కల్పించండి?


- ఒక సోదరి, చిత్తూరు.



జవాబు: అమ్మా, మీ బాధ, భయం ఆందోళన అర్థం చేసుకున్నాను. మీరు వ్యక్తం చేసిన సమస్యలు సమాజంలో అతికొద్ది శాతం మాత్రమే ఉన్నాయి. ఎప్పుడో ఎక్కడో ఒక సంఘటన జరిగినపుడు దానికి విశేష ప్రచారం జరుగుతుంది. దీంతో సమాజమంతా ఇంతేనా అన్న అనుమానం కలుగుతుంది. రైల్వే స్టేషన్లు, బస్టాండులు, గుడులు, యాత్రాస్థలాలలో దొంగలు ఉన్నారు జాగ్రత్త అన్న హెచ్చరిక బోర్డులు కనిపిస్తాయి. అక్కడికి వచ్చే వేలాది మందిలో నలుగురో, ఐదుగురో దొంగలు ఉంటారు. అంత మాత్రాన బోర్డును చూసి భయపడి అందరినీ దొంగలుగా భావించ కూడదుకదా? అలాగే ఎక్కడో ఒకటి రెండు సంఘటనలు చూసి మొత్తం సమాజానికి ఆపాదించడం మంచిది కాదు. ఇక ప్రేమ విషయానికి వస్తే అదొక ఉద్వేగ సమస్యగా భావించాలి. మనసు ఎరిగి, స్థాయి, స్థితికి తగిన వ్యక్తిని ప్రేమించిన వారికి సమస్యలు ఎదురయిన సందర్భాలు లేవు. అయితే ఉద్వేగంలో ఉన్నవారు. విపరీత ప్రవర్తన గలవారు మాత్రమే ఇలాంటి దారుణాలకు పాల్పడుతుంటారు. వ్యామోహం, లైంగిక వాంఛలు, తపన ప్రేరకాలుగా పనిచేసి ప్రేమలోపడే వారిలోనే సమస్యలు ఎదురవుతుంటాయి. ఆధునిక ప్రేమికుల్లో కొందరు మానసిక రుగ్మతలతో బాధపడే వారు ఉన్నారు. బైపోలార్ డిజార్డర్, సైకోసిస్, మానియా, రిప్రెషన్ సమస్యలతో ఉన్న వారు కూడ ప్రేమలో పడుతుంటారు. వారిలో ఉన్న లోపాలను గుర్తించకుండా తమలోని వ్యామోహాన్ని సంతృప్తి పరచేందుకు కొందరు ప్రేమలో పడుతుంటారు. ఇలాంటి వారు ప్రేమ విఫలం అయితే తట్టుకోలేక హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కాబట్టి అమ్మాయిలు కొంత జాగ్రత్త పడి వ్యక్తిత్వం, ప్రవర్తనను పరిశీలించి ప్రేమిస్తే మంచిది. అంతే తప్ప వెంటపడటం, ప్రేమకోసం చేతులు కోసుకోవడం లాంటి చేష్టలు ఉన్నవారికి ఆదిలోనే దూరంగా ఉంటే మంచిది. ఒక వేళ తెలియక ప్రేమలో పడిన వారు విషయం తెలిసిన వెంటనే నిపుణులను కలిసి కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. ఇక మీ విషయానికి వస్తే మీకు ముందు నుయ్యి, వెనకగొయ్యి అన్నట్టు ఉంది. మీ ప్రియుడు ఒకసారి సెల్‌ఫోన్ పగులుగొట్టారని చెప్పారు. కాబట్టి ఆయనలో ఉద్వేగ, ప్రవర్తనా లోపాలు ఉండే అవకాశం ఉంది. ముందు ఈ ప్రేమను కొనసాగించడం మంచిదా? లేదా అన్నది తేల్చుకోండి. తరువాత వివేకంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించండి. ఆందోళన తగ్గి మార్గం కనిపిస్తుంది. ❑

# సాయీ రమణీయం

ఆధ్యాత్మికం



**మానవులంతా ఒకటే.** అంతే కాదు సత్పురుషులంతా ఒకటే. సత్పురుషులు సజీవంగా ఉన్నా, మహాసమాధి చెందినా వారంతా ఒకటిగానే భాసిస్తారు. చూడటానికి ఒకటిగానే అనిపిస్తారు కాని గ్రహించగల్గిన వారికి ఒకటిగానే అనుభవాలనిస్తారు. మూలే శాస్త్రి ఒకసారి షిరిడీకి వచ్చాడు-సాయిని దర్శించుకోవటం కోసం కాదు, కోటీశ్వరుడైన బుట్టీ ఆ సమయంలో షిరిడీలో ఉన్నాడు కాబట్టి ఆయనను కలుసుకోవాలని వచ్చాడు. మూలే శాస్త్రి గురువు రామచంద్ర దూంఢీరాజ్ ఘోలప్, ఘోలప్‌స్వామి భౌతికకాయాన్ని విడిచి కొన్ని ఏండ్లయినది. షిరిడీకి వచ్చిన మూలే శాస్త్రి సాయిని దర్శించటానికి వెళ్లాడు. సాయి స్థానంలో తన గురువైన ఘోలప్ స్వామి కనిపించాడు. అప్పుడు మూలే శాస్త్రికి కనువిప్పు కలిగింది. తన గురువు ఘోలప్, సాయిబాబా ఒకటేనని. ఇది సాయిబాబా సజీవంగా ఉన్నప్పుడు ద్వారాకామాయిలో జరిగిన సంఘటన. సాయి మహాసమాధి చెందాడు 15 అక్టోబరు. 1918న. లోకంలో సాయితో బాటు ఇతర సద్గురువులు కూడా ఉన్నారు. వారిలో ఒకరు తిరువణ్ణామలూ లోని రమణ మహర్షులు. ఆయన భక్తురాలు శ్రీమతి సుశీలాదేవి. ఆమె తన కుటుంబంతో స్విట్జర్లాండులో ఉంటోంది. రమణ మహర్షి ఏప్రిల్ 24, 1950న మహాసమాధి చెందారు. ఆ సమయంలో ఆమె రమణుల భౌతిక కాయాన్ని చూడలేక పోయానని విచారించింది. కాని రమణులు ఆమెను వ్యాకుల పడనిచ్చు? సుశీలా దేవి కుటుంబం రమణులు మహాసమాధి చెందిన తరువాత 15 రోజులకు మద్రాసు చేరారు. మద్రాసులో వారికి శ్రీ సాయిబాబా మందిరం వారు కలిసి, తాము తలపెట్టనున్న మందిర నిర్మాణానికి ఆర్థిక సాయం అడిగారు. ఆమె తన సద్గురువు రమణులని చెప్పింది. ఆ మందిరం వారు సాయి బాబాకు రమణులకు కించెత్తు కూడా తేడా లేదని తెలిపారు. ఆమె వెంటనే నిర్ధారణ కొరకు షిరిడీకి వెళ్లింది. సాయి కూడా సమాధి చెందారు. ఆమె గురుస్థానంలోని నంది విగ్రహానికి ఎదురుగా ఉన్న సాయిబాబా పటం చూసింది. ఆ పటంలో ఆమె కనిపించింది సాయి కాదు, రమణ మహర్షి, సత్యమే. ఆమెకే కాదు, శ్రీమతి డోంగ్రే అనే మహిళ అటువంటి అనుభవాన్ని పొందిన మరో భక్తురాలు. సాయి-రమణులు ఒకటే అని ఆమెకు గురుస్థానంలో అనుభం కల్గిన దినం మార్చి 3, 1953. ఇది సాయినాథుని రమణీయత.

- యం.పి.సాయినాథ్

## రోడ్డుప్రమాదంలో బంగ్లా ఛీఫ్‌క్యూరేటర్‌కు తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ:** మాజీ రంజీక్రికెటర్ బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు చీఫ్‌క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్న ప్రవీణ్ హింగానికర్ బుధవారం రోడ్డుప్రమాదానికి లోనయ్యారు. మహారాష్ట్రలోని బుల్దానాజిల్లాలోని మెకర్‌తాలూకీ సమీపంలోని సంవృద్ధిహైవేపై ఆగి ఉన్న



ట్రక్‌ను కారు వెనుకనుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రవీణ్ హింగానికర్‌భార్య సువర్ణ హింగానికర్ స్పాట్‌లోనే చనిపోయారు. తీవ్ర గాయాలతో ఉన్న ప్రవీణ్‌ను మెకర్‌రూలర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది. కారుడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదర్భ తరఫున ప్రవీణ్ క్రికెట్ ఆడాడు. 52 మ్యాచ్‌ల్లో 1400 పరుగులతోపాటు 47 వికెట్లు తీసిన రికార్డు ఉంది. 2018లో బిసిబి ప్రవీణ్ హింగానికర్‌ను అసిస్టెంట్ పిచ్‌క్యూరేటర్‌గా నియమించుకుంది. ప్రస్తుతం ప్రవీణ్ హింగానికర్ బిసిబి ప్రధాన పిచ్‌క్యూరేటర్‌గా విధుల్లో ఉన్నాడు.



## ఓటమి అక్కసుతో రొనాల్డో విలనిజం

**దుబాయి:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ఆటతీరులో ఎంత ముందుంటాడో పిచ్చిప్రవర్తనలో కూడా ముందుకుపోతున్నాడు. అల్ నసర్ కెప్టెన్ మ్యాచ్ ఓడిపోయామన్న కోపంలోప్రత్యర్థి ఆటగాడి తలను నేలకేసి కొట్టడం సంచలనం కలిగించింది. సౌదీ ప్రొ లీగ్‌లోభాగంగా మంగళవారం అర్థరాత్రి అల్ హిలాల్ అల్‌నసర్ మధ్య మ్యాచ్‌జరిగింది. మ్యాచ్‌లో రొనాల్డో సేన 0:2తో అల్‌హిలాల్‌చేతిలో ఓటమి పాలయింది. ఈ విషయం పక్కనపెడితే ఆట 56వ నిమిషంలో ఆల్ హిలాల్ ఆటగాడు గుస్తావోపైకి దూసుకువచ్చిన రొనాల్డో ఆతని తలను తన చేత్తో అదిమిపట్టుకుని ఒక్కసారిగా కిందకు పడేసాడు. ఈ క్రమంలో గుస్తావో తల గ్రౌండ్‌కు బలంగా తాకింది. ఈ చర్యతో స్టాండ్స్‌లోని ప్రేక్షకులతోపాటు తోటి ఆటగాళ్లుకూడా షాక్ అయ్యారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆటగాడిని గాయపరిచినందుకుగాను రిఫరీ రొనాల్డోకు ఎల్లో కార్డును జారీచేసాడు.



# పంజాబ్‌కింగ్స్‌తో మ్యాచ్‌కు జట్టులో మార్పులు

### నేడు ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడింట ఓడిపోయిన ఆర్సీబీ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అయింది. పంజాబ్‌కింగ్స్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో చేజేతులా ఓటమిని తెచ్చుకున్న ఆర్సీబీ మళ్లీ విజయాలబాట పట్టడంపై ఫోకస్‌పెట్టింది. ఈ క్రమంలోనే టీమ్ బలహీనతలను అధిగమించేందుకు జట్టులో మార్పులకు సిద్ధం అవుతోంది. బ్యాటింగ్‌లో టాప్ మూడు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం అవుతుండటం బౌలింగ్‌లో సిరాజ్ ఒక్కడే రాణిస్తుండటంతో ఆర్సీబీ విజయాలకు చేరువకాలేకపోతోంది. ఈ క్రమంలోనే బ్యాటింగ్ బౌలింగ్ లైనప్‌ను పటిష్టంచేస్తోంది. ఐదు మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శనచూపిన ఆటగాళ్లపై వేటు వేస్తోంది. బౌలింగ్‌లోను విఫలం అవుతున్న హార్షల్‌పటేల్‌పై వేటువేసి సిదార్థ్‌కౌల్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భావిస్తోంది. అంతేకాకుండా వెటరన్ స్పిన్నర్ కర్ణ్‌శర్మను జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. అంచనాలను అందుకోలేకపోయిన వనిందు హసరంగాను కూడా పక్కనపెట్టేందుకు ఆర్సీబీ సిద్ధం అవుతోంది. ఆతని స్థానంలో మైకేల్‌బ్రేస్‌వెల్‌ను ఆడిస్తే టీమ్ బ్యాటింగ్ డెప్త్ పెరుగుతుందని భావిస్తోంది. ఓపెనర్లు విరాట్‌కోహ్లీ, ఫాప్‌డుప్లెసిస్‌లు రాణిస్తుండగా యువబ్యాటర్ మహిపాల్ లోమ్రోర్ విఫలం అవుతున్నాడు. ఆతనిస్థానంలో అనూజ్‌రావత్‌కు అవకాశాలివ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కూడా సూపర్‌ఫామ్‌లో ఉండగా దినేశ్‌కార్తీక్ షెహబాజ్ అహ్మద్ విఫలం అవుతుండటం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీస్తోంది. ఇద్దరూ రాణిస్తే ఆర్సీబీకి తిరుగే ఉండదు. బౌలింగ్‌లో సిరాజ్‌మినహా అందరూ వేస్ట్ అన్నట్లు తయారయ్యారు. హార్షల్‌పటేల్, విజయ్‌కుమార్ వైశాఃధారాళంగా పరుగులిచ్చారు. వ్యాన్‌పార్నెల్‌సైతం అటు బౌలింగ్ ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలం అవుతునానడు. ఆతనిస్థానంలో డేవిడ్ విల్లేను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా విరాట్‌కోహ్లీ, ఫాప్‌డుప్లెసిస్, అనూజ్‌రావత్/మహిపాల్ లోమ్రోర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైకేల్‌బ్రేస్‌వెల్, వ్యాన్‌పార్నెల్/డవిడ్‌విల్లే, కర్ణ్‌శర్మ/విజయ్‌కుమార్ వైశాః, సిద్ధార్థ్‌కౌల్/హార్షల్‌పటేల్ మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని అంచనా.

# క్రికెట్‌లో మేమిద్దరం స్కూల్‌మేట్స్

### కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌ల మనోగతం



**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో రెండో ఖరీదైన ఆటగాడు కామెరాన్‌గ్రీన్ బ్యాట్‌తోపాటు బంతితోనూ సత్తాచాటాడు. 40 బంతుల్లో 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గ్రీన్ నాలుగు ఓవర్లలో 29 పరుగులిచ్చి మార్‌క్రమ్ పడగొట్టాడు. మరో ఆసీస్‌క్రికెటర్ టిమ్‌డేవిడ్ ఫీల్డింగ్‌లో సత్తాచాటాడు. నాలుగు క్యాచ్‌లు అందుకున్న టిమ్ వాషింగ్టన్‌సుందర్‌నురనౌట్‌చేసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించాడు. సన్‌రైజర్స్‌పైముంబయిని గెలిపించిన ఈ ఇద్దరూ ఆస్ట్రేలియావాసులు బాల్యస్నేహితులు. కలిసే క్రికెట్ ఆడారు. మ్యాచ్ అనంతరం గ్రీన్, డేవిడ్ మాట్లాడిన విడియోను ఐపిఎల్ విడుదలచేసింద. ఇగ్రీన్, తాను ఒకే స్కూలుకు చెందినవాళ్లమన్న టిమ్‌డేవిడ్ వయసులో తనకంటే చిన్నవాడైన గ్రీన్ తన బౌలింగ్‌లో గ్రీన్‌సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టేవాడని గుర్తుచేసాడు. గ్రీన్ ఇప్పటి అంత పొడుగ్గా ఉండేవాడు కాదన్నాడు. ఇపుడుగ్రీన్‌నుచూస్తే ఎంతో గర్వంగా ఉందన్నాడు. వాషింగ్టన్‌సుందర్‌ఋ రనౌట్‌చేయడం తనకు ఫేవరేట్ అనిటిమ్ డేవిడ్ తెలిపాడు. మిడాన్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న టిమ్ బుల్లెట్‌లా విసిరిన బంతి స్టంప్స్‌కు తాకింది. అప్పటికే వాషింగ్టన్ సుందర్‌క్రీజ్‌కు కొద్దిదూరంలో ఉండిపోయాడు. ఆ రనౌట్‌ను తాను ఊహించలేదన్నాడు.

# మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలంటూ సిరాజ్‌కు మెసేజ్‌లు

### దర్యాప్తు చేపట్టిన బిసిసిఐ యాంటికరెప్షన్ వింగ్



**ముంబయి:** క్రికెట్‌రంగంలోమరోసారి మ్యాచ్‌ఫిక్సింగ్‌కలకలం చెలరేగింది. మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలని ఒక వ్యక్తి పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను సంప్రదించాడు. బెట్టింగ్‌లవల్ల చాలా సొమ్ము నష్టపోయానని, జట్టులోని అంతర్గత విషయాలు చెబితే భారీ మొత్తం చెల్లిస్తామంటూ ఒక వ్యక్తి సిరాజ్ వాట్సాప్‌కు సందేశాలుపంపించాడు. దీనితో సిరాజ్ వెంటనే అప్రమత్తం అయి బిసిసిఐ అవినీతి నిరోధకవిభాగానికి ఫిర్యాదుచేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా జట్టు భారత్‌లోపర్యటించింది. అంతకుముందే జనవరి, ఫిబ్రవరిలో శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు వచ్చి వన్డే, టి20 సిరీస్‌లు ఆడాయి. ఈ సిరీస్‌ల్లో భారత జట్టుకు సంబంధించిన అంతర్గత విషయాలు చెప్పాలని సదరు వ్యక్తి సిరాజ్‌కు మెసేజ్‌లుచేసినట్లుసమాచారం. అయితే సిరాజ్‌ను సంప్రదించిన వ్యక్తి బుకీ కాదు. ఆతడు హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్. మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు వేయడం ఇతనికి అలవాటు, బెట్టింగ్‌లో చాలా సొమ్మునష్టపోయాడు. దీనితో జట్టు అంతర్గత విషయాలు చెప్పాలంటూ సిరాజ్‌ను సంప్రదించాడు. ఈ విషయాన్నిసిరాజ్ వెంటనే మాకు తెలియజేసాడని, సిరాజ్ సమాచారం ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని విచారణలోమరిన్ని వివరాలు వస్తాయని బిసిసిఐ అధికారి ఒకరుతెలిపారు. ఆర్సీబీకి చెందిన కీలక సమాచారం ఇవ్వాలంటూ ఈ వ్యక్తి సిరాజ్‌ను సంప్రదించాడని బిసిసిఐ వెల్లడించింది. మహ్మద్‌సిరాజ్ స్వస్థలం కూడా హైదరాబాదే కావడంతో ఈ అంశంప్రాధాన్యతను సంతరించుకుంది. గతంనుంచే సిరాజ్‌తో ఆతనికి సంబంధాలున్నాయా? అన్న అంశంలో కూడా దర్యాప్తుచేస్తున్నట్లు బిసిసిఐ యాంటి కరెప్షన్ యూనిట్ తెలిపింది.

# ఢిల్లీ కేపిటల్స్ టీమ్ కిట్స్ చోరీ!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్ ఢిల్లీకేపిటల్స్ కలిసిరావడం లేదు. ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయిన జట్టు పాయింట్లపట్టికలో అట్టడుగున ఉంది. తర్వాత మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను ఢీకొడుతోంది. గురువారం సాయంత్రం ఏడున్నరగంటలకు ఈమ్యాచ్ షెడ్యూలు అయింది. ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియందీనికి వేదిక అవుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న ఈమ్యాచ్‌లో అయినా ఢిల్లీ కేపిటల్స్ బోణీచేయాలని ధీమాతో ఉంది. ఈక్రమంలో ఢిల్లీ కేపిటల్స్ కిట్స్ ఎవరో ఎత్తుకుపోయాయి. బ్యాటర్లు, ఆర్మ్‌ప్యాడ్స్, థైప్యాడ్స్, షూస్ గ్లోవ్స్ ఇతర విలువైన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులుచోరీ చేసారు. మొత్తంగా 16 బ్యాట్లు చోరీ అయ్యాయి. ఆర్సీబీతో బెంగళూరులో జరిగిన మ్యాచ్ ముగించుకుని ఢిల్లీకి వచ్చిన తర్వాత చోరీని టీమ్ గుర్తించింది. బసచేసిన హోటల్ గదుల్లో ఉంచిన కిట్‌బ్యాగుల్లోనుంచి వస్తువులన్నీ కనిపించలేదు.
టీమ్‌కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, ఫిల్‌సాల్ట్, యాష్‌ధుల్, కిట్ బ్యాగుల్లోనుంచి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. టీమ్‌మేనేజర్ ఢిల్లీ కేపిటల్‌ఫ్రాంఛైజీకి తెలిపారు. దీనిపై ఫ్రాంఛైజీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసినట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్టు డిప్యూటి పోలీస్‌కమిషనర్ దేవేష్‌కుమార్ మహ్లాతెలిపారు. ఓవర్సీస్ ప్లేయర్లకు చెందిన ఒక్కోబ్యాట్‌మన కరెన్సీలో లక్షరూపాయలకుపైబడి ఉంటుందని వివరించారు. సమగ్ర దర్యాప్తుచేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

## వాణిజ్యం

# మార్కెట్ నుంచి 53 లక్షల మంది ఇన్వెస్టర్ల ఔట్

**ముంబై, ఏప్రిల్ 19:** కరోనా మహమ్మారి అడుగుపెట్టిన కాలాన్ని గుర్తు చేసుకోండి. 2020 మార్చిలో స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. ఆ తర్వాత నుంచి ర్యాలీ బాటపట్టాయి. లాక్‌డౌన్‌లతో ప్రజలు చాలా మంది తమ ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అది స్టాక్ మార్కెట్లకు ఒక విధంగా మద్దతుగా నిలిచింది. షార్ట్ టర్మ్ ట్రేడింగ్ కోసం లక్షలాది మంది ఈక్విటీ మార్కెట్లోకి వచ్చారు. డీమ్యాట్ ఖాతాలు తెరిచేందుకు పెద్ద రద్దీయే నెలకొంది. కానీ ఆ తర్వాత క్రమంగా పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. ఫలితంగా గత 9 నెలల కాలంలో యాక్టివ్ క్లయింట్లు 53 లక్షలు తగ్గిపోయినట్లు ఎన్ఎస్ఇ గణాంకాలు తెలియచేస్తున్నాయి. గడచిన తొమ్మిది నెలలుగా యాక్టివ్ క్లయింట్ల సంఖ్య నెలనెలా తగ్గుతూ వస్తోంది. మార్చి చివరికి 3.27 కోట్లకు పరిమితమైంది. కానీ 2022 జూన్ నాటికి ఇది 3.8 కోట్లుగా ఉండడం విశేషం. కరోనా కొంత తగ్గిన తర్వాత కూడా చాలా మంది వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఇంటి నుంచే పని చేశారు.



దాంతో ట్రేడింగ్‌కు, ఈక్విటీ ఇన్వెస్టింగ్‌కు వెసులుబాటు లభించింది. 2022-23 సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులు గడచిన మూడు సంవత్సరాల్లో తక్కువగా నమోదయ్యాయి. 2020-21లో రూ.68,400 కోట్లను రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులుగా పెట్టఆ, 2021-22లో రూ.1.65 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. కానీ 2022-23లో కేవలం రూ.49,200 కోట్లనే పెట్టుబడి పెట్టారు. అంతేకాకుండా రిటైల్ ఇన్వెస్టర్ల సగటు రోజువారీ టర్నోవర్ ఎన్ఎస్ఇలో మార్చి నెలకు సంబంధించి 29శాతం తగ్గి రూ.23,700 కోట్లుగానే ఉంది. కరోనా తర్వాత ఈక్విటీ మార్కెట్లు బుల్ ర్యాలీ చేశాయి. గత యేడాదిన్నర కాలంలో ఈక్విటీ ఎన్నో ప్రతికూల అంశాల ప్రభావంతో డౌన్ సైడ్ ప్రయాణం చేస్తున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఎక్కువగా నష్టపోయాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిల్లినట్లు తెలుస్తోంది.

# రూ.33 లక్షల కోట్ల సేవల ఎగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత సేవల ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందుతాయని సేవల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎస్ఇపిసి) అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం ఎగుమతులు భారీగా పెరగడంతో, ఈ యేడాది కూడా అదే ధోరణి ఉంటుందని తద్వారా 2023-24లో సేవల ఎగుమతులు 400 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఎస్ఇపిసి అభిప్రాయపడింది. 2022-23లో దేశ సేవల ఎగుమతులు అంతకుముందు యేడాది కంటే 42 శాతం పెరిగి 254 బిలియన్ డాలర్ల నుంచి 322.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రాథమిక డేటా చెబుతోంది. ఈ యేడాది మార్చితో ముగిసి 2022-23లో సేవల ఎగుమతులు రూ.25 లక్షల మార్కును చేరుకోవాలని లక్ష్యం నిర్దేశించాం. అయితే




అనుకున్న దానికంటే ఎక్కువగా రూ.26.50 లక్షల కోట్లను దాటాయి. ఇదే ధోరణి కొనసాగి, నిరంతర వృద్ధి సాధించగలిగితే సేవల ఎగుమతులు 375 బిలియన్ డాలర్ల నుంచి 400 బిలియన్ డాలర్లను చేరుకుంటుందని ఎస్ఇపిసి చైర్మన్ సునీల్ హెచ్ తలాటీ చెప్పారు.

## ఇండిగోకే ప్రయాణికుల మొగ్గు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశీయ విమాన యాన రంగం పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటోంది. కొవిడ్ సమయంలో అతలాకుతలం అయిన ఈ రంగం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయంగా ఏకంగా 3.75 కోట్ల మంది ప్రయాణాలు చేశారు. గతేడాది ఇదే సమయంలో 2.47 కోట్ల మంది ప్రయాణించారు. గతేడాదితో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య 51.7 శాతం మేర పెరగడం విశేషం. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (సిడిసిఎ) డేటాను విడుదల చేసింది. ఒక్క మార్చిలోనే 128.93 లక్షల ప్రయాణాలు చేసినట్లు పేర్కొంది. గతేడాది మార్చిలో ఈ సంఖ్య 106.19 లక్షలుగా ఉంది. ఫిబ్రవరి




నెలతో పోలిస్తే మార్చిలో ప్రయాణికుల సంఖ్య 21.41 శాతం మేర పెరగడం విశేషం. మార్కెట్ వాటాపరంగా దేశీయ అతిపెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో మార్చి అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ప్రయాణికుల్లో 56.8శాతం వాటా ఇండిగోదే. మార్చి నెలలో మొత్తం 73.17 లక్షల మంది ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఈ విషయంలో 8.9శాతం మార్కెట్ వాటాతో విస్తారా రెండో స్థానంలో నిలిచింది. ఎయిరిండియా 8.8శాతం వాటాతో మూడో స్థానంలో నిలిచింది. కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించి ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా మునుపటి నెలతో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు పెరిగిందని డిజిసిఎ తెలిపింది. అదే సమయంలో స్పైస్‌జెట్ మార్కెట్ వాటా 70 పాయింట్లు, గో ఫస్ట్ విమానాల మార్కెట్ వాటా 100 బేసిస్ పాయింట్లు తగ్గడం విశేషం. ఇక ప్యాసింజర్ లోడ్ ఫ్యాక్టర్ విషయాన్ని పరిశీలిస్తే, స్పైస్‌జెట్ ఈ విషయంలో 92.3 శాతంతో ముందు వరుసలో ఉంది. 91.6శాతంతో విస్తారా, 90.2శాతంతో గోఫస్ట్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# నష్టాల టెక్ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడుల పెంపు

**ముంబై, ఏప్రిల్ 19:** ప్రభుత్వ రంగం లోని దిగ్గజ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి. ప్రజల నుంచి సేకరించిన పాలసీ సొమ్మును అనేక మార్గాల్లో పెట్టుబడులు పెట్టి పాలసీదారులకు మంచి రాబడులను అందించడంలో ఈ సంస్థ మంచి పేరుగాంచింది. ఇటీవల అనేక ఆరోపణలతో కుప్పకూలిన అదానీ గ్రూప్ కంపెనీల్లో తన పెట్టుబడులను పెంచి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది ఎల్ఐసి. దీనిపై అనేక ఆరోపణలు, రాజకీయ వివాదాలు కూడా వచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఇటీవల నాలుగో త్రైమాసికాలు విడుదలతో కుప్పకూలిన టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీలో కూడా ఇన్సూరెన్స్ దిగ్గజానికి పెట్టుబడులున్నాయి. మార్చి 31, 2023తో ముగిసే త్రైమాసికానికి ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన షేర్ హోల్డింగ్ వివరాలను విడుదల చేసింది. ఇందులోని సమాచారం ప్రకారం ఎల్ఐసి కొత్త పెట్టుబడుల ద్వారా ఇన్ఫోసిస్ కంపెనీలో వాటాను పెంచుకున్నట్లు వెల్లడైంది. ఇన్ఫోసిస్‌లో 29,82,44,977 ఈక్విటీ షేర్లను అంటే 8.19 శాతం వాటాను ఎల్ఐసి కలిగి ఉంది. అంతకుముందు త్రైమాసికంలో



ఎల్ఐసికి కేవలం 7.71శాతం వాటాలు మాత్రమే ఉన్నాయి. అలాగే ఇన్ఫోసిస్ కంపెనీలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 68.95శాతం వాటాలను కలిగి ఉండగా, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి 31.33శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 1.30శాతం, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 1.19 శాతం టెక్ కంపెనీలో పెట్టుబడులను కలిగి ఉన్నాయి. వీటికి తోడు హెచ్‌డిఎఫ్‌సి, యుటిఐ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ట్రస్టీ పెట్టుబడులు పెట్టిన టాప్ మ్యూచువల్ ఫండ్ కంపెనీలుగా నిలిచాయి. దేశీయ స్టాక్‌మార్కెట్లలో ఇన్ఫోసిస్ షేర్లపతనం కల్లోలం సృష్టించిన విషయం విదితమే.

# మళ్లీ 10 వేల మందికి మెటా గుడ్‌బై !


**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికాలోని చాలా టెక్ ఆధారిత కంపెనీలు తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఉద్యోగుల కోతలను ప్రకటిస్తున్నాయి. ఖర్చుల మదింపుతో వ్యాపార పునర్నిర్మాణం చేపట్టి సంక్షోభ సమయంలో నిలదొక్కుకోవాలని యాజమాన్యాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా దిగ్గజం మెటా మరో రౌండ్ లేఆఫ్స్ వైపుగా అడుగులు వేస్తోంది. కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో బుధవారం నుంచి తొలగింపులు ప్రారంభించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలుస్తోంది. బృందాల పునర్నిర్మాణంలో భాగంగా సమర్థత లక్ష్యం దిశగా పనిచేసేందుకు మార్క్ జుకర్‌బర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీ ఉద్యోగులకు పంపిన మెమో ప్రకారం తొలగింపులు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్ విభాగాల్లో ఉండనున్నాయని తెలుస్తోంది. దీనికి ముందు మార్చిలో జుకర్‌బర్గ్




ప్రకటించిన విధంగా ఏప్రిల్ చివర్లో 10వేల మంది ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. మే లో మరో రౌండ్ కోతలు అమల్లోకి రానున్నాయి. మెటా ఇప్పటికే నవంబరులో 13శాతం ఉద్యోగులను అంటే దాదాపు 11వేల మంది ఉద్యోగులను తగ్గించింది. సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల నిష్పత్తిని వ్యాపార-పరిపాలనా సిబ్బందికి రీబ్యాలెన్స్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం భారీ తొలగింపులకు కారణంగా తెలుస్తోంది.

# స్టాక్ సూచీలకు మళ్లీ నష్టాలే

**ముంబై, ఏప్రిల్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. చివరికి సెన్సెక్స్ 159.21 పాయింట్లు క్షీణించి 59,567.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.40 పాయింట్లు క్షీణించి 17,618.75 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు



నష్టాల్లో ముగిసాయి. జపాన్ బ్యాంకుతో ఇండస్ ఇండ్ బ్యాంకు రూ.821.11 కోట్లు విలువ చేసే రుణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బ్యాంకు షేరు బుధవారం 2.45 శాతం క్షీణించి రూ.1,118.80 వద్ద ముగిసింది.

# 90% తగ్గిన అమెజాన్ సిఇఒ వేతనం!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న సిఇఒల జాబితా ఉన్న అమెజాన్ సిఇఒ ఆండీ జెస్సీ స్థానం మరింత దిగజారింది. స్వచ్ఛంద సంస్థ యేడాదికి అత్యధిక జీతం తీసుకుంటున్న 100 మంది సిఇఒల జాబితా 2022ను విడుదల చేసింది. అందులో ఆండీ జెస్సీ స్థానం కిందకు పడిపోయింది. 2021లో 212 మిలియన్ డాలర్లతో 9వ స్థానంలో ఉన్నారు. ఈ మొత్తం అమెజాన్ ఉద్యోగులకు ఇచ్చే యావరేజీ శాలరీ కంటే 6,474 రెట్లు ఎక్కువ. అయితే 2022లో 99 శాతం వేతనం కోతను ఎదుర్కొన్నారు. కాబట్టే మోస్ట్ ఓవర్ పెయిడ్ సిఇఒలా జాబితాలో తన స్థానాన్ని కోల్పోయారు.



2021లో ఆండీ జెస్సీ శాలరీ 212 మిలియన్ల నుంచి 2022 నాటికి 1.3 మిలియన్లకు అంటే దాదాపు రూ.10కోట్లు తగ్గిందని అమెజాన్ ఇటీవల దాఖలు చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. అయినప్పటికీ, జెస్సీ బేస్‌పే 1,75,000 డాలర్ల నుంచి 3,17,500తో 80శాతం పెరిగింది. ఆండీ వేతనం తగ్గడానికి 2022లో స్టాక్ గ్రాంట్ అందకపోవడమే కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా, 2021లో అందించిన అతని షేర్లలో కొంత భాగం ఈ సంవత్సరం అమెజాన్ అందించనుంది. మిగిలిన షేర్లను 2026 నుంచి 2031 చివరి నాటికి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇతర టెక్ దిగ్గజాల సిఇఒల వేతనాలను పరిశీలిస్తే, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల గత యేడాది 55 మిలియన్లు పొందగా, ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ సుమారు 99.4 మిలియన్లు, 2020లో గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ వార్షికవేతనం రెండు మిలియన్‌డాలర్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.